


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
ఆదివారం | 3 ఫిబ్రవరి 2019 | హైదరాబాద్
సంపుటి 12 | సంచిక 95
| పేజీలు 12+8+16 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, హేమంత రుతువు, పుష్యమాసం, బహుళ పక్ష తిథి : చతుర్దశి రా.11.18, నక్షత్రం. ఉత్తరాషాఢ రా.2.38, వర్జ్యం ఉ.9.12 నుంచి 10.56 వరకు
రాహుకాలం: సా.4.30 నుంచి 6.00 వరకు, దుర్ముహూర్తం: ఉ.4.25 నుంచి 5.13 వరకు, సూర్యోదయం : ఉ.6.36 గం; సూర్యాస్తమయం: సా.5.58

ఎన్నికలే...ఎన్నికలు!

ఈ నెలలోనే ఎమ్మెల్సీ, మార్చి, ఏప్రిల్‌లో లోక్‌సభకు

- మేలో మండల, జడ్పీ ఎన్నికలు
- జూన్, జులైలో పురపాలక సంఘ ఎన్నికలు
- వరుస ఎన్నికల కోడ్
- గ్రామాలు, పట్టణాల్లో ఓటర్లకు పండుగే పండుగ





హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో గత ఏడాది డిసెంబర్‌లో ప్రారంభమైన ఎన్నికలు ఈ ఏడాది జులై వరకు కొనసాగనున్నాయి. ముందస్తు అసెంబ్లీ ఎన్నికలతో రాష్ట్రంలో ప్రారంభమైన ఎన్నికల వేడి జూన్, జులైలో మున్సిపల్ ఎన్నికల వరకు ఉండనుంది. డిసెంబర్‌లో ముందస్తు అసెంబ్లీ ఎన్నికలు పూర్తి అయిన వెంటనే జనవరిలో పంచాయితీ ఎన్నికలు జరిగాయి. అవి పూర్తి అయిన తర్వాత రాష్ట్రంలో ఖాళీ అవుతున్న 9 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఇందుకుగాను త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ సైతం జారీ చేసే అవకాశం లేకపోలేదు. ఈ ఎన్నికలు పూర్తి అయిన వెంటనే పార్లమెంట్ ఎన్నికల వేడి కొనసాగనుంది. మార్చి, ఏప్రిల్‌లో పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించిన విషయం తెలిసిందే!. ఈ ఎన్నికల వేడి చల్లారక ముందే రాష్ట్రంలో మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించేందుకు ఇప్పటి నుంచే రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించిన విషయం తెలిసిందే!. మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు మేలో నిర్వహించనున్నారు. మేలో మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు ముగిసిన వెంటనే జుల్లైలో పదవీ పూర్తికానున్న మున్సిపాలిటీలకు ఒక నెల ముందే ఎన్నికలు నిర్వహించనున్నారు. దీంతో తెలంగాణాలో 2018 డిసెంబర్‌లో ప్రారంభమైన ఎన్నికలు 2019 జులై వరకు కొనసాగనున్నాయి.

వరుస ఎన్నికల కోడ్ : తెలంగాణ రాష్ట్రంలో వరుసగా ఎన్నికల నిబంధనలు అమల్లోకి రానుండడంతో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నత్తనడక నడిచే ప్రమాదం ఏర్పడింది. కొత్త పథకాలు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సైతం ఎన్నికల నిబంధనలు అడ్డుతగులనున్నాయి.

ఓటర్లకు పండుగే..పండుగ : వరుస ఎన్నికలు జరగనుండడంతో గ్రామాలు, పట్టణాల్లో ఓటర్లకు పండుగే..పండుగ. గతంలో మాదిరిగా కాకుండా ఈసారి రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ, పంచాయితీ ఎన్నికల్లో డబ్బు, మద్యం విచ్చలవిడిగా నృత్యం చేసింది. పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారికి

మిగతా 6లో

మమతకు అందుకే భయం

- బెంగాల్‌లో బిజెపికి పెరుగుతున్న ఆదరణ
- ఆ కారణంగానే బిజెపి కార్యకర్తలపై దాడి
- ప్రతిపక్షాలపైనా విమర్శలు
- రైతులను పక్కదారి పట్టిస్తున్నారన్న ప్రధాని మోడి
- సభలో తొక్కిసలాట, పలువురికి గాయాలు
- బెంగాల్‌లో బిజెపి ప్రచారానికి శ్రీకారం



కోలకతా : పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై ప్రధాని నరేంద్ర మోదీ శనివారం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భారతీయ జనతా పార్టీ (బిజెపి)కి రోజురోజుకు పెరుగుతున్న జనాదరణ చూసి మమతకు వణుకు పుడుతోందనీ, అందుకే ఆమె తమ పార్టీ కార్యకర్తలపై వేధింపులకు దిగుతున్నారని ఆయన ఆరోపించారు. మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్ కంచుకోట పశ్చిమ బెంగాల్ నుంచి ప్రధాని మోడీ శనివారం లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కష్టాల్లో ఉన్న రైతులను రుణ మాఫీతో పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రతిపక్షాలపై

మిగతా 6లో


సీబీఐ కొత్త డైరెక్టర్‌గా రిషి కుమార్ శుక్లా



- శుక్లాను ఎంపిక చేసిన సెలక్షన్ కమిటీ
- ఆమోదించిన కేబినెట్ నియామకాల కమిటీ
- ఈ పదవిలో రెండేళ్లు కొనసాగనున్న శుక్లా

వివరాలు 11లో

రామాలయంపై మీ వైఖరి ఏమిటి?



- రాహుల్‌ను ప్రశ్నించిన అమిత్ షా
- వివాదరహిత భూమిపై అనవసర రాద్ధాంతం
- కాంగ్రెస్‌పై నిశిత విమర్శ
- లోక్‌సభలో రాహుల్ ముఖకవళికలపై కూడా వ్యాఖ్య

వివరాలు 11లో

పార్లమెంట్‌లో బి.సి. బిల్లు పెట్టాలి

చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- విద్య, ఉద్యోగ రంగాలలో 27 శాతం నుంచి 50 శాతానికి పెంచాలి
- ఓట్లు బిసిలవి... సీట్లు అగ్రకులాలకా
- బిసిలు గత 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్నా పట్టించుకోరా
- అడగకుండానే అగ్రకుల పేదలకు 10శాతం రిజర్వేషన్లా
- రాజ్యాంగ రచన సమయంలోనే బిసిలకు అన్యాయం జరిగింది
- విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాలలో రిజర్వేషన్లు పెడితే ఎంతో ప్రగతి జరిగేది
- రాజ్యాధికారంలో బిసిలకు వాటా ఇవ్వాల్సిందే
- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జాతీయ బిసి సంక్షేమ సంఘం ధర్నాలో ఆర్. కృష్ణయ్య




హైదరాబాద్, మేజర్‌న్యూస్: పార్లమెంట్ లో బి.సి బిల్లు పెట్టి చట్టసభలలో బి.సిలకు 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని బడుగులు డిమాండ్ చేస్తున్నారు. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యర్యంలో ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద శనివారం భారీ ప్రదర్శన జరిపారు. ఓట్లు బి.సి లవి సీట్లు అగ్రకులాలకా ! రాజ్యాదికారంలో వాటా కావలి అంటూ నినాదాలు చేశారు. ఈ ప్రదర్శనకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాజస్తాన్, ఢిల్లీ కి చెందిన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన

మిగతా 6లో

పార్లమెంట్ ఎన్నికలకు ఈసీ కసరత్తు

- ఈవీఎంలను పరిశీలించనున్న అధికార యంత్రాంగం
- అసెంబ్లీ ఎన్నికల్లో వాడిన ఈవీఎంలనే వినియోగించనున్న ఈసీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో అసెంబ్లీ, పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. త్వరలోనే పార్లమెంట్ ఎన్నికల పోరుకు తెరలేవనుంది. పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణకు, అధికార యంత్రాంగం ఇప్పటి నుంచే సన్నద్ధమవుతోంది. 2014లో ఏప్రిల్ నెలాఖరున లోక్‌సభ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలింగ్ డేకు 90 రోజుల ముందే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఈవీఎం)లను అదికార యంత్రాంగం పరిశీలించనుంది. పార్లమెంట్ ఎన్నికలకు రెడీగా ఉండాలంటూ ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం(సీఈసీ), రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఇదివరకే సూచించింది. ముఖ్యంగా ఎన్నికల విధులకు అవసరమైన సిబ్బంది, సామగ్రిని సమకూర్చుకోవాలని నిర్దేశించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రక్షాళనకు తొలి ప్రాధాన్యతనివ్వాలని ఈసీ దిశానిర్దేశం చేసింది. ఎన్నికల నిర్వహణకు వినియోగించే ఈవీఎంల సమర్థతను పరీక్షించాలని ఆదేశించింది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలకు వినియోగించిన ఈవీఎంలనే పార్లమెంటు ఎన్నికలకు కూడా ఉపయోగించనున్నారు. ఈ నేపథ్యంలో ఈవీఎంలలో నిక్షిప్తమైన శాసనసభ ఎన్నికల సమాచారాన్ని తొలగించనున్నారు. డేటాను చెరిపివేయడమేగాకుండా.. ఈవీఎంల మీద అంటించిన స్టిక్కర్లు ఇతర్రతా వివరాలను కూడా తొలగించే ప్రక్రియను నేటి నుంచి చేపట్టనున్నారు. అయితే, న్యాయపరమైన ఇబ్బందులున్న అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఈవీఎంలను మాత్రం అలాగే భద్రపరచనున్నారు. ఇబ్రహీంపట్నం శాసనసభ నియోజకవర్గం ఫలితంపై బీఎస్పీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్లలో నమోదైన ఓట్లలో తేడా ఉండడంపై అనుమానం వ్యక్తం

మిగతా 6లో

హామీలు అమలయ్యేలా బడ్జెట్

- నీటి ప్రాజెక్టులకు అవసరమైన నిధులు
- రూపకల్పనపై సూచనలు
- మధ్యంతర బడ్జెట్‌పై అధికారులతో సిఎం కేసీఆర్ సమీక్ష



హైదరాబాద్: ఎన్నికలలో ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ అమలు చేసే దిశగా రాష్ట్ర బడ్జెట్ రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అధికారులను ఆదేశించారు. నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన నిధుల కేటాయింపు జరగాలని చెప్పారు. మధ్యంతర బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి కేసీఆర్ శనివారం ప్రగతి భవన్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్జెట్ రూపకల్పనపై పలు సూచనలు చేశారు. ఎన్నికల సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ తరుఫున ప్రజలకు పలు హామీలు ఇచ్చామని, వాటన్నింటినీ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని సిఎం చెప్పారు. హామీల అమల జరిగే విధంగా బడ్జెట్ రూపకల్పన జరగాలన్నారు. నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నదని, వాటికి నిధుల కొరత లేని విధంగా బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఇతర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు తయారు

మిగతా 6లో

ఏపి హైకోర్టు నేడు ప్రారంభం

ప్రారంభించనున్న సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గొగొయ్

- బౌద్ధ దేవాలయం శైలి ఉట్టిపడేలా అద్భుతంగా డిజైన్
- న్యాయమూర్తుల కోర్టు హాలు 1240 చదరపు అడుగులు
- 23 కోర్టు హాళ్లు, అనుబంధ కార్యాలయాలు
- మహిళలకు ప్రత్యేకంగా అసోషియేషన్ హాలు ఏర్పాటు
- 3,307 ఎకరాల్లో ఈ జస్టిస్ సిటీ



వెలగపూడి, సూర్య బ్యూరో : రాష్ట్ర విభజన అనంతరం రాజధాని అమరా వతిలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన జుడీషియల్ కాంప్లెక్స్ భవనం ప్రారంభానికి సిద్ధమైంది. 4.2 ఎకరాల్లో, రూ.173 కోట్ల వ్యయంతో, 2.52 లక్షల చదరవు అడుగుల విస్తీర్ణంలో జి+టూలో జుడీషియల్ కాంప్లెక్స్ సిద్ధం చేశారు. బౌద్ధ దేవాలయం శైలి ఉట్టిపడేలా టీమ్ వన్ సంస్థ జుడీషియల్ కాంప్లెక్స్‌ను అద్భుతంగా డిజైన్ చేసింది. ఎల్ అండ్‌టీ నిర్మాణ సంస్థ ఈ భవనాన్ని నిర్మించింది. ఈ భవనంలో న్యాయమూర్తుల కోర్టు హాలు 1240 చదరవు అడుగులు, ప్రధాన న్యాయమూర్తి కోర్టు హాలు

మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

అంతే ఇంతే!



దేశమంతా మన గురించే మాట్లాడుకుంటున్నారు.

మోడీ దూరదృష్టి వల్ల యువతకు ఉపాధి కల్పన జరుగుతుంది : దత్తన్న

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ప్రస్తుత బడ్జెట్ ద్వారా రెండు కోట్లకు పైగా ఉపాధి కల్పన జరుగుతుందని, మొట్టమొదటిసారిగా మూడు లక్షల కోట్ల భారీ కేటాయింపులు రక్షణ రంగంలో జరిగాయి అని కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. శనివారం అమీర్‌పేటలోని సెంటర్ ఆఫ్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ లో సెంటర్ ఫర్ లీడర్షిప్ అండ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో 2018 కేంద్ర బడ్జెట్ పై జరిగిన రౌండ్టేబుల్ సమావేశంలో దత్తాత్రేయతో పాటు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్, మాజీ శాసనసభ నాయకులు కిషన్ రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రావు, ఏపీ గవర్నమెంట్ ఫార్మర్ సెక్రటరీ ఐవైఆర్ కృష్ణారావు, అజయ్ కళ్లెం, సూర్యనారాయణ, రామ కోటేశ్వర రావు, ఏనుగుల రాకేష్ రెడ్డితో పాటు ఆర్థిక నిపుణులు బ్యాంకింగ్ రంగ నిపుణులు రక్షణ రంగం విశ్లేషకులు వివిధ రంగాల్లోని నిష్ణాతులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ రామచంద్రరావు మాట్లాడుతూ ప్రస్తుత బడ్జెట్ ని పీపుల్స్ బడ్జెట్ గా విశ్లేషించారు సుమారుగా 33 కోట్ల కుటుంబాలకు అంటే వంద కోట్ల జనాభాకి ఈ బడ్జెట్ లాభదాయకమని వరించారు. ఐవైఆర్ కృష్ణారావు మాట్లాడుతూ జనాకర్షణ మరియు శాస్త్రీయత రెండూ సమపాళ్ళలో ఉన్నాయని ఇదొక ప్రాక్టికల్ బడ్జెట్ అని ప్రశంసించారు. డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ బడ్జెట్ అనే మూడు సూత్రాలకు ఈ ప్రభుత్వం ముందుకెళ్తుందని విశ్లేషించారు.



తడిసి మోపెడైన పంచాయతీ ఎన్నికల ఖర్చు

- భారీగా ఖర్చు చేసిన సర్పంచ్ అభ్యర్థులు
- సంబురాల్లో మునిగిపోయిన విజేత అభ్యర్థులు
- ఎన్నికల ఖర్చు లెక్కలు వేసుకుంటున్న పరాజితులు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఎన్నడూ లేని విధంగా ఈసారి పంచాయతీ ఎన్నికలు చాలా హాట్‌హాట్‌గా మారాయి. రాజకీయాలకు తొలిమెట్టు అయిన పంచాయతీల్లో గెలుపొందేందుకు సర్పంచ్ అభ్యర్థులు ఏ అవకాశాన్ని వదులుకోలేదు. రిజర్వేషన్‌లు ప్రకటించినప్పటి నుంచి ఎన్నికల రోజు వరకు కులసంఘాలు, మహిళాసంఘాలను, యువకులను మచ్చిక చేసుకునేందుకు పడరాని పాట్లు పడ్డారు. ఎన్నికల మధ్యలోనే వచ్చిన సంక్రాంతి పండుగను కూడా వదలలేదు. సర్పంచ్, వార్డుమెంబర్‌గా బరిలో ఉన్న వారు నేరుగా ఇళ్లకే మద్యం, మాంసం ఇస్తూ తమను గుర్తుంచుకునేలా చేశారు. ఎన్నికలు ముగిశాయి. గెలిచిన వారు సంబరాలు చేసుకుంటుండగా, ఓడిన వారు ఎన్నికల్లో తాము చేసిన ఖర్చును తల్చుకుని దిగాలుగా ఉన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా సాగగా, స్థానిక ఎమ్మెల్యేలు మాత్రం పట్టించుకోలేదు. ఒకటి, రెండుసార్లు నియోజకవర్గం లోని ముఖ్య గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల ప్రచారం చేసి, చేతులు దులుపుకున్నారు.

జోరుగా ప్రలోభాల పర్వం : గ్రామ పంచాయతీల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రలోభాలపర్వం జోరుగా సాగింది. అన్ని జిల్లాలోను ఇదే తంతు కనిపించింది. సర్పంచ్ అభ్యర్థులుగా పోటీచేసిన వారంతా పోటాపోటీగా ఖర్చుపెట్టారు. సగటున చిన్న గ్రామాల్లో రూ.3లక్షలు వెచ్చించగా, పెద్ద పంచాయతీలు, పోటీ ఎక్కువగా నెలకొన్న గ్రామాల్లో రూ.15 నుంచి రూ.25 లక్షల వరకు వెచ్చించారు. ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు చీరలు పంచుతూ, సెల్‌ఫోన్లు కొనిస్తూ, నేరుగా డబ్బులిస్తూ ఓటర్లను మచ్చిక చేసుకునే పనిలోపడ్డారు. ఎన్నికల సమయంలోనే సంక్రాంతి పండుగ రావడంతో సందర్భాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకున్నారు. సంక్రాంతి పండుగకు నూనెప్యాకెట్లు, చికెన్, మద్యం బాటిళ్లను నేరుగా ఇళ్లకే పంపుతూ ఓటర్లకు అభ్యర్థులు గుర్తుండిపోయేలా ప్రలోభాలకు గురిచేశారు. మరోవైపు యువకులకు క్రికెట్‌కిట్లు, టీషర్ట్లు, కులసంఘాలకు, ఆలయాలకు మైక్‌సెట్లు ఇస్తూ ప్రచారం సాగించారు.

సమీక్షల్లో అభ్యర్థులు : ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ఎన్ని లక్షలు వెచ్చించాం, ఎన్ని ఓట్లు వచ్చాయని లెక్కలేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు దశల్లో ఎన్నికలు పూర్తవగా విజయం సాధించిన అభ్యర్థులు ఎన్నికలకు చేసిన ఖర్చులను లెక్కలేస్తుండగా, ఓడిన అభ్యర్థులు ఎన్నికల సందర్భంగా చేసిన ఖర్చు, వచ్చిన ఓట్లను లెక్కిస్తూ నారాజవుతున్నారు. ఓటర్లను ప్రభావితం చేయడంలో ప్రత్యర్థులు అనుసరించిన వ్యూహాలను సమీక్షించుకుంటున్నారు.



డబ్బులతోపాటు లోపాయికారీగా జరిగిన ఒప్పందాలు, జరిగిన పొరపాట్లను సమీక్షించుకుంటూ పరాజితులు ఆలోచనలో పడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన వార్డుమెంబర్ సభ్యులు సైతం ఎన్నికల్లో చేసిన ఖర్చులను లెక్కలేస్తూ అయోమయానికి గురవుతున్నారు. వార్డుసభ్యులు సైతం గతంలో ఎన్నడూ లేనివిధంగా పంచాయతీ ఎన్నికల్లో పోటీని ఎదుర్కోవడం ఆందోళన కలిగిస్తుంది.

ఈ నెల 4 నుంచి హెూదా భరోసాయాత్ర



విజయవాడ, మేజర్‌న్యూస్: ఎన్నికల సన్నద్ధతకోసం మూడు రోజుల పాటు పీసీసీ కార్యవర్గ సమావేశాలు నిర్వహించామని ఏపీ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సమావేశాల్లో తీసుకున్న కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఈనెల 7నుంచి 10వరకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. దరఖాస్తులను కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీకి పంపిస్తామని, ఈ నెలాఖరులోగా అభ్యర్థుల ఎంపిక పూర్తవుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమం బాధ్యతలు అప్పగిస్తామని, అభ్యర్థులు నేరుగా రాహుల్‌గాంధీతో అనుసంధానమయ్యేలా చేస్తామని రఘువీరారెడ్డి వెల్లడించారు. ఈనెల 4నుంచి ప్రత్యేక హోదా భరోసా యాత్రం చేపట్టనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు ప్రత్యేక హోదా భరోసా యాత్ర బాధ్యతలు కూడా అప్పగిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో సభలు, సమావేశాలు నిర్వహించాలని సూచించారు. 84 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో అనంతపురం నుంచి శ్రీకాకుళం వరకూ భరోసాయాత్ర ఉంటుందని చెప్పారు. యాత్రలో ప్రతి రోజూ దిల్లీ నుంచి కాంగ్రెస్ నాయకులు పాల్గొంటారని రఘువీరారెడ్డి వివరించారు.


ఎలాంటి సాయం కావాలన్న అండగా ఉంటా : హరీష్‌రావు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని మాజీమంత్రి హరీష్‌రావు సూచించారు. ప్రత్యేక తరగదులు నిర్వహించే సమయంలో విద్యార్థులకు స్నాక్స్ అందించాలంటూ ఆదేశించారు. ఎలాంటి సాయం కావాలన్నా తాను అండగా ఉంటానని చెప్పారు. పాఠశాలల్లో ఖాళీ స్థలం ఉంటే తప్పనిసరిగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో విధిగా విద్యార్థులను భాగస్వాములను చేయాలని సూచించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని టీటీసీ భవన్‌లో ఎంఈవోలు, ప్రభుత్వ మోడల్, కస్తూర్బా పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ఎమ్మెల్యే హరీష్‌రావు సమావేశమయ్యారు. పదో తరగతి ఫలితాల్లో తెలంగాణ వ్యాప్తంగా సిద్దిపేట జిల్లా మొదటిస్థానంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలో 95శాతం ఉత్తీర్ణత దాటితేనే సిద్ధిపేట జిల్లాకు ప్రథమస్థానం దక్కుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10 పాయింట్లు సాధించిన విద్యార్థులకు తన వంతుగా రూ.25వేల నజరానా అందిస్తానని ప్రకటించారు. ఉత్తమ ఫలితాల కోసం కష్టపడిన ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానిస్తామన్నారు. ప్లాస్టిక్ నిర్మూలనపై కూడా విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. చిన్నతనం నుంచే విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తే, ఒక మంచి సమాజ నిర్మాణానికి పునాది వేసినట్లవుతుందని పేర్కొన్నారు.

ఫిబ్రవరి 1 శాసనసభ చరిత్రలో నిలిచిపోయే రోజు

(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : టీడీపీ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిన్న శాసనసభ చర్త్రిలో నిలిచిపోయే రోజు, వందలాది ఎమ్మెల్యేలు బ్లాక్ షర్ట్స్ ఎప్పుడూ జరగలేదన్నారు. ఢిల్లీలో టిడిపి ఎంపిలు నల్లచొక్కాలతో ధర్నా చేశారన్నారు. రాష్ట్రంలో జెఏసి బంద్ విజయవంతమైందన్నారు. అన్యాయాన్ని నిగ్గదీసేందుకే ఈ తీవ్ర నిరసనలు ఒక్క క్షణం కూడా ఏమరపాటుగా ఉండరాదన్నారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయం విస్మరించరా దన్నారు. నిరసనల్లో పాల్గొన్నవారందరికీ ధన్యవాదాలు అని అన్నారు. చివరి బడ్జెట్ లో కూడా బిజెపి ఏపికి ద్రోహమే చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్ మాటే ఈ బడ్జెట్‌లో ప్రస్తావన లేదన్నారు. రోజుకు రూ.16 ఇస్తే రైతులకు ఒరిగేదేమీ లేదన్నారు. 5ఎకరాల భూమి ఉంటే రూ.500 భిక్ష వేస్తారా? కేంద్రబడ్జెట్ పేదలపై ఏమ్రాం ప్రభావం చూపలేదన్నారు. సామాన్యులకు ఒరిగిందేమీ లేదన్నారు. ఈబీసీ రిజర్వేషన్ల ఆదాయ పరిమితి రూ.8లక్షలు. ఆదాయపన్నుకు మ్రాం రూ.5లక్షలు పెట్టారన్నారు. ఇటువంటి విరుద్ధతలు అనేకం ఉన్నాయి. నరేగాలో రాష్ట్రాన్నే



అప్పు తెచ్చుకోమన్నారన్నారు. కేంద్రం ఇప్పటికే నరేగా బకాయిలు భారీగా చెల్లించాలన్నారు. బడ్జెట్‌లో నిరుద్యోగ సమస్యను అడ్రస్ చేయలేదన్నారు. దేశంలో నిరుద్యోగంపై చైనా కూడా హెచ్చరించి ందన్నారు. మన రాష్ట్రంలోనే 14లక్షల మందికి ఉపాధి కల్పించామన్నారు. ఒక్క 'కియా' లోనే వేలాదిమందికి ఉద్యోగాలు. ఆటోమొబైల్, ఐటి,ఎలక్ట్రానిక్స్ కంపెనీలు తెచ్చామన్నారు. ఎంఎస్ ఎంఈ పార్కులలో పెద్దఎత్తున ఉపాధి, బిజెపి వైఫల్యం వల్లే దేశంలో నిరుద్యోగం, ఆఖరి బడ్జెట్ లో కూడా నిరాశ పరిచారన్నారు. ఈ 5ఏళ్ల మోది పాలన ఘోర వైఫల్యమన్నారు. దేశాన్ని పెద్ద సంక్షోభంలోకి బిజెపి నెట్టిందన్నారు. పేదల జీవితాల్లో "మరో సంక్రాంతి" పించన్ల పండుగ. ఈ 3రోజులు పెన్షన్ల పంపిణీలో అందరూ పాల్గొనాలి. పించన్ల పండుగలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి. 54లక్షల మంది పించన్లకు రూ.14వేల కోట్లు, 94లక్షల మహిళలకు రూ.10వేల కోట్ల పసుపు కుంకుమ, కోటి 48లక్షల మందితో మమేకం అయ్యే పండుగ ఇది. పించన్లు అనగానే తెలుగుదేశం పార్టీ గుర్తురావాలన్నారు. 'పసుపు కుంకుమ' అనగానే తెలుగుదేశం గుర్తురావా లన్నారు. నాయకత్వలోపాలను అధిగమించాలన్నారు.

ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు డైట్ బకాయిలు చెల్లించేలా చర్యలు : పి.కరుణాకర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలంగాణలోని ఎస్సీ సంక్షేమ హాస్టళ్లకు వీలైనంత త్వరగా డైట్, కాస్మోటిక్ బిల్లులను ఇహెచ్ ఎమ్మెస్ ద్వారా ప్రతి నెలా సమర్పించేలా చర్యలు తీసుకోవాలని ఎస్.సి. అభివృద్ధి శాఖ సంచాలకులు పి. కరుణాకర్ జిల్లాల అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయం నుండి హాస్టల్ విద్యార్థుల ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ పేమెంట్స్, ఎస్.ఎస్.సి. విద్యార్థులకు స్పెషల్ డైట్, ద్వారా సబ్జెక్టు ల వారీగా కోచింగ్ ఇప్పించడం, మిషన్ భగీరథ నీటిని ఉపయోగించుకొనుట తదితర విషయాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్.ఎస్.సి. విద్యార్థులకు మార్చి మాసంలో పరిక్షలు జరుగుతున్నందున విద్యార్థుల ఆరోగ్య రీత్యా స్పెషల్ డైట్ ఏర్పాటుచేయాలని, సబ్జెక్టు ల వారీగా విద్యార్థులకు మంచి కోచింగ్ ఇప్పించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రతీ హాస్టల్లో ఒక సంప్ (ట్యాంక్) నిర్మించుకొని మిషన్ భగీరథ నీటిని ఉపయోగించుకొనాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని, ప్రతీ జిల్లాలో ఎస్.సి. కుటుంబాలకు ఉచిత విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించేలా అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు సంచాలకులు డి. హన్మంత్ నాయక్, సంయుక్త సంచాలకులు అచ్యుతానంద గుప్త, శ్రీనివాస్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌కు అండగా నిలబడాలి



కర్నూలు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో చంద్రబాబు అవినీతి ప్రభుత్వాన్ని పారదోలి ఏపీ ప్రతిపక్ష నేత, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి యువత, విద్యార్థులంతా అండగా నిలబడాలని నందికొట్కూరు వైసీపీ నియోజకవర్గం కో ఆర్డినేటర్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అవినీతిలో కూరుకుపోయి ప్రత్యేక హోదాను విస్మరించారని విమర్శించారు. ఇప్పుడేమో ప్రత్యేక హోదా కోసం పోరాడు తున్నట్లు నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. వైఎస్ జగన్ వల్లే ప్రత్యేక హోదా సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలదే హవా అని అందులో వైసీపీదే బలమని పేర్కొన్నారు. వైసీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు సలాంబాబు మాట్లాడుతూ వైఎస్ హయాంలో ఫీరియింబర్స్‌మెంట్ పథకం ఎంతో మంది విద్యార్థులకు ఉపయోగకరమైందనీ, నిరుద్యోగ సమస్య ఉండేది కాదన్నారు. చంద్రబాబు విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తున్నాడని, విద్యార్థి లోకం జగన్ వెంటే ఉందన్నారు.

మహిళలను నిలువునా ముంచారు

వైసీపీ మహిళా విభాగం విమర్శ



విజయవాడ, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డ్వాక్రా మహిళలను నిలువునా ముంచాడని వైసీపీ మహిళా నేత కొల్లి నిర్మలా కుమారి విమర్శించారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ సబ్‌ప్లాన్ నిధులను మళ్లించటం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ప్రజలకిచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా బాబు అంటూ మండిపడ్డారు. ప్రపంచంలో ఇలాంటి సీఎం ఎక్కడా లేరన్నారు. చంద్రబాబు మాటలు ఏ మహిళా నమ్మడం లేదన్నారు. చంద్రబాబుకు కాపీ కొట్టడం మాత్రమే తెలుసని పేర్కొన్నారు. చంద్రబాబు ఖబర్ధార్, జాగ్రత్త, నీకు గుణపాఠం చెప్పే రోజు త్వరలోనే ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కేంద్ర బడ్జెట్ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ కాదని, ఓట్ల కోసం ప్రవేశపెట్టిన బడ్జెటంటూ ఎమ్మెల్సీ ఎం .శ్రీనివాస్ రెడ్డి , కార్యదర్శులు గుట్టు రాంచందర్ రావు ,చాడ కిషన్ రెడ్డి , విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌లు విమర్శించారు. శనివారం తెలంగాణ భవన్ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రైతు బందు పథకాన్ని సరిగ్గా కాపీ కూడా కొట్టలేక పోయారంటూ విమర్శించారు. రైతులకు బిచ్చమేసినట్టు ఆరు వేల రూపాయలు ఇస్తామంటున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ కు ఇది ఏ మాత్రం ఉపయోగ పడని బడ్జెట్ అని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల తర్వాత ఎవరు అధికారం లోకి వచ్చేది తెలియదని, అయినా ప్రభుత్వం నిబంధనలకు తిలోదకాలిచ్చి పూర్తి స్థాయి బడ్జెట్ లా ప్రవేశ పెట్టిందన్నారు.

ఉచితంగానే ఉపకరణాల పంపిణీ

- కంటివెలుగు ద్వారా కళ్లద్దాలు అందజేసిన ప్రభుత్వం
- ఈఎన్‌టీ, దంత పరీక్షలకు అదేవిధంగా ఉపకరణాలందజేత

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః . కంటి వెలుగు పథకం కింద ప్రజలకు రీడింగ్ గ్లాసులు, చత్వారీ కళ్లద్దాలను ఉచితంగా ఇస్తున్నట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం, ఈఎన్‌టీ, దంత వైద్య పరీక్షలు చేయించుకున్న వారిలో ఎవరికైనా ఉపకరణాలు ఇవ్వాల్సి వస్తే వాటిని కూడా ఉచితంగానే ఇవ్వాలని యోచిస్తోంది. వినికిడి లోపంతో బాధపడే వారికి వినికిడి యంత్రం ఉచితంగానే ఇవ్వాలని భావిస్తున్నట్లు ఒక ఉన్నతాధికారి తెలిపారు. ప్రస్తుతం ఆ పరికరం ధర బహిరంగ మార్కెట్లో రూ.2,500 నుంచి రూ. 3 వేల వరకు ఉంది. అలాగే సాధారణ వినికిడి పరికరాలు పెట్టుకోవడాన్ని ఇష్టపడని వారికి కొత్తరకం పరికరాలను కూడా సరఫరా చేసే విషయాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. కొత్త రకం వినికిడి పరికరాలు చెవికి బ్లూటూత్ పెట్టినట్లుగానే ఉంటాయి. వాటి ధర రూ.3,500పైగానే ఉండొచ్చంటున్నారు. సాధారణంగా చెవి పరీక్షలు చేస్తే ఒక శాతం నుంచి రెండు శాతం మందికి వినికిడి లోపం ఉండే అవకాశం ఉంటుందని అంటున్నారు. ఆ ప్రకారం రాష్ట్రంలో లక్షన్నర మంది వినికిడి లోపంతో బాధపడుతుండవచ్చని అంచనా. వారందరికీ వినికిడి యంత్రాలు ఇవ్వాల్సి ఉంది. రాష్ట్రంలో అందరికీ ఈఎన్‌టీ, దంత వైద్య పరీక్షలు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నా అందుకు సంబంధించిన కసరత్తు ఇంకా కొలిక్కి రాలేదు. చెవికి సంబంధించిన కాక్లియర్ ఆపరేషన్ అత్యంత ఖరీదైన వ్యవహారం. ప్రైవేటు ఆస్పత్రుల్లో ఇందుకు రూ.6 లక్షల వరకు ఖర్చు అవుతుంది. అటువంటి సమస్య ఉన్న వారిని ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చి ఉచితంగానే ఆపరేషన్లు చేయాలని సర్కారు భావిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం కంటి వెలుగు కింద చేసే క్యాటరాక్ట్ ఆపరేషన్లను కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని అంధత్వ నివారణ పథకం నిధుల ద్వారా చేస్తున్నారు. దీంతో కాక్లియర్ ఆపరేషన్లనూ అదే తరహాలో ఏదో ఒక పథకం పరిధిలోకి తీసుకొచ్చి చేయాలనేది సర్కారు ఉద్దేశంగా కనిపిస్తోంది. అలాగే గొంతు కేన్సర్ల చికిత్సలను కూడా ఆరోగ్యశ్రీ ద్వారా లేదా ఇతర్రతా పద్ధతుల ద్వారా చేయాలని భావిస్తోంది. ఇక దంత సమస్యలకు సంబంధించి పుచ్చిపోయిన పళ్లను తీయడం, కొత్త వాటిని



అమర్చడం వంటి చికిత్సలను గ్రామాల్లో చేసే పరిస్థితి ఉండదు. దీంతో వాటన్నింటినీ నిర్దేశించిన ఆసుపత్రులకు రిఫర్ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం ఆయా ఆసుపత్రులతో ఒప్పందం కుదుర్చుకోనుంది. ఇటీవల రెండు దశల్లో ఈఎన్‌టీ, దంత పరీక్షల పైలట్ ప్రాజెక్టును కొన్ని జిల్లాల్లో నిర్వహించారు. అయితే కొన్నిచోట్ల కేవలం రిఫర్ చేయడంపైనే దృష్టి పెట్టగా మరికొన్నిచోట్ల గ్రామాల్లోనే సమగ్రంగా చికిత్సలు చేసినట్లు తెలిసింది.

ఖరారు కాని పేరు

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల నుంచి ఉచితంగా ప్రారంభించాలని భావిస్తున్న చెవి, ముక్కు, గొంతు (ఈఎన్‌టీ) పరీక్షల నిర్వాహణ పథకానికి ఏమి పేరు పెట్టాలన్న దానిపై తర్జన, భర్జనలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

కార్మిక సంఘాల గౌరవాధ్యక్ష పదవికి కవిత రాజీనామా

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రాష్ట్ర బొగ్గుగని కార్మిక సంఘం, విద్యుత్ కార్మిక సంఘం, అంగన్‌వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ అసోసియేషన్, గుర్తింపు పొందిన పాఠశాల యాజమాన్య సంఘాల గౌరవ అధ్యక్ష పదవులకు నిజామాబాద్ ఎంపీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత నేడు రాజీనామా చేశారు. ఆయా సంఘాల ప్రధాన కార్యదర్శులకు ఈ మేరకు ఆమె రాజీనామా లేఖలను అందజేశారు. కార్మికుల సేవలో సంతృప్తి ఉన్నప్పటికీ పనిభారం దృష్ట్యా, పూర్తిస్థాయిలో తన సేవలను అందించలేక పోతున్నానని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా నియోజకవర్గానికి మరింత సమయం కేటాయించవలని ఉన్నందున, పలు సంఘాల గౌరవ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ కార్మికలోక సంక్షేమానికి అందుబాటులో ఉంటానని తెలిపారు. ఇటీవల మాజీమంత్రి హరీష్‌రావు సైతం ఆర్టీసి గుర్తింపు కార్మికసంఘం టీఎంయూ గౌరవాధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే.

అవార్డుతో బాధ్యత మరింత పెరిగింది : ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు రావడం సంతోషంగా ఉందని ఎంపీ కవిత అన్నారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. రైతు బంధు పథకాన్ని కేంద్ర బడ్జెట్‌లో కాపీ కొట్టారన్న ఆమె, పథకం అమలుతీరుపై పూర్తి స్పష్టత లేకుండాపోయిందన్నారు. గత ఐదేళ్లుగా తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తూ వస్తోందని ఆరోపించారు. సోమాజీగూడలోని విల్లామేరీ మహిళా డిగ్రీ కళాశాలలో కామోర్సియో ఎస్పీఎన్ఏ ట్రేడ్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీ కవిత, ఐటీ సెక్రటరీ జయేష్ రంజన్ పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో 40



స్టాల్స్ ఏర్పాటు చేశారు.

నెటిజన్ వ్యాఖ్యలపై ధీటుగా స్పందించిన కవిత

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టనున్న నూతన సచివాలయ నిర్మాణంపై ఓ నెటిజన్ ప్రశ్నకు టీఆర్ఎస్ ఎంపీ కల్వకుంట్ల కవిత ధీటుగా సమాధానమిచ్చారు. డియర్ ఫేక్ అకౌంట్.. పేరు చెప్పుకోవడానికి కూడా భయపడుతున్నారు. రియల్ కేసీఆర్ పేరు వెనుక దాక్కుంటున్నారు. పాత సచివాలయాన్ని మీరు ఎప్పుడైనా సందర్శించారా? అని ఎంపీ ప్రశ్నించారు.

మోడీ పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం : సురవరం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: దేశంలో గత ఐదు దశాబ్దాల్లో ఎప్పుడూ లేనంతగా దేశంలో నిరుద్యోగం పెరిగినందుకు ప్రధాని నరేంద్రమోదీ క్షమాపణలు చెప్పాలని సీపీఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్ఎస్ఎస్ నివేదికను పార్లమెంట్ ముందు ఉంచాలన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్డీయే ఆర్థిక విధానాల వల్ల నిరుద్యోగం దారుణంగా పెరిగిందని, ప్రభుత్వరంగాన్ని పెంచాల్సింది పోయి, ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. పార్లమెంట్‌లో బీజేపీకి వ్యతి రేకంగా వ్యవహరిస్తామంటూ టీఆర్ఎస్ చేసిన ప్రకటన హాస్యాస్పదంగా ఉందన్నారు. నాలుగేళ్లలో బీజేపీ ప్రవేశపెట్టిన ప్రతి అంశానికి టీఆర్ఎస్ మద్దతు తెలిపిందని, ఇప్పుడు బీజేపీతోపాటు ప్రతిపక్ష కాంగ్రెస్‌పట్ల కూడా వ్యతి రేక వైఖరినే టీఆర్ఎస్ అవలంబిస్తుందంటే ఆ పార్టీకి బీజేపీతో ఉన్న లాలూచీ బయటపడుతోందన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్ప డి యాభై రోజులు గడిచినా మంత్రులు లేకుం డానే ప్రభుత్వాన్ని నిర్వహించడం కేసీఆర్ ఒంటెత్తు పోకడకు నిదర్శనమని చాడ ధ్వజమెత్తారు.

రైతుబంధు ద్వారా చేస్తున్న సాయమే అధికం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన పథకాలను మిగతా రాష్ట్రాలతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా అమలు చేయాలనుకుంటోందని ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. రైతులకు కేంద్రం ఇవ్వాలనుకుంటున్న పెట్టుబడి కంటే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పేరిట ఇస్తున్న పంట సాయమే చాలా ఎక్కువని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ.6వేలు ఇవ్వాలని నిర్ణయిస్తే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి ఎకరానికి రూ.8వేలు ఇస్తోందని గుర్తు చేశారు. ఇదే స్కీం కేంద్రం మూడేళ్ల క్రితం ప్రవేశపెట్టి ఉంటే రైతులకు మేలు జరిగేదని బీబీపాటిల్ అన్నారు. కేంద్ర బడ్జెట్ కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రవేశపెట్టిందని ఆరోపించారు.



వచ్చే ఎన్నికల్లో టీడీపీకి మాలలు మద్దతు ఇచ్చి గెలిపించాలి

అమరావతి,సూర్యబ్యూరో: వచ్చే ఎన్నికల్లో టీడీపీకు మాలలు మద్దతిచ్చి గెలిపించాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ కోరారు. శనివారం విజయవాడలో మాల మహానాడు జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కారెం శివాజీని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ గా చేసినందుకు అభినందిస్తూ ఓ తీర్మానం చేశారు. రిజర్వేషన్లు పొందుతున్న వారికి ఓపెన్ కేటగిరిలోనూ ఉద్యోగావకాశాలు కల్పించాలని, వచ్చే ఎన్నికల్లో మాలలు టీడీపీకి మద్దతిచ్చి గెలిపించాలని, సీఎం చేసే పోరాటాల్లో మాలలు పాలుపంచుకోవాలని, అమరావతిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సత్వరమే పూర్తి చేయాలని, బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, నియామకాల్లో రోస్టర్ విధానం అమలు చేయని వారిపై చర్యలు తీసుకోవాలని తీర్మానాలతో పాటు కారెంను మంత్రి వర్గంలోకి తీసుకోవాలన్న ఏకగ్రీవ తీర్మానాన్ని ఈ సందర్భంగా చేశారు. ఈ సందర్భంగా కారెం శివాజీ మాటాడుతూ, మాలల అభివృద్ధికి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని, క్యాబినెట్ ర్యాంకు పదవిని మాలలకు చంద్రబాబు ఇచ్చారని ప్రశంసించారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట

- లోటు బడ్జెట్‌లోనూ ఆగని నవ్యాంధ్ర అభివృద్ధి
- అభివృద్ధిలో రాజీ పడని అపర భగీరథుడు చంద్రన్న
- మళ్లీ చంద్రబాబు పాలనను కోరుకుంటున్న రాష్ట్ర ప్రజలు
- చరిత్రలో నిలచిపోయేలా దర్శి నియోజవర్గంలో అభివృద్ధి పనులు
- పెన్షన్ల పెంపు, డ్వాక్ర మహిళలకు పసుపు-కుంకుమ
- పథపంపై ప్రజల్లో వెల్లవిరిసిన ఆనందం
- చంద్రన్నకు పాలాభిషేకం చేసిన పింఛన్ల లబ్ధిదారులు
- రాజంపల్లి గ్రామంలో కోటి 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన
- దర్శి పట్టణంలో పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ
- పది వేల మందితో పెన్షన్, డ్వాక్రా మహిళలు భారీ ప్రదర్శన
- 2320 మంది పెన్షనర్లకు రూ 75 లక్షలు, నియోజకవర్గంలో 1545 డ్వాక్రా సంఘాలకు రూ 14 కోట్ల 90 లక్షల 70 వేలు చెక్కులు
- లబ్ధిదారులకు పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు



దర్శి, మేజర్‌న్యూస్ ః రాష్ట్రంలో అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి పెద్దపీట వేశారని రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. శనివారం దర్శి మండల కేంద్రంలోని ఆర్.బి.బంగ్లా ప్రాంగణంలో దర్శి గ్రామ ప్రజలకు పెన్షన్లు పంపిణీ, డ్వాక్రా మహిళలకు పసువు కుంకుమ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలను ఆర్థికంగా ఆదుకోవడానికి ఆ పేదరికంపై గెలువు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. డ్వాక్రా మహిళలకు సంఘములో గౌరవం ఇవ్వాలని మగవారితో సమానంగా వ్యాపారాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. భారతదేశంలో ఎవ్వరూ చేయలేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఆడబిడ్డకు 10 వేల రూపాయలు పసువు కుంకుమ క్రింద పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో 95 లక్షల మందికి పసువు కుంకుమ పథకాన్ని, 54 లక్షల మందికి పెన్షన్స్ పంపిణీ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో మిగులు రాష్ట్రాలు సహితము చేయలేని విధంగా వద్ధులకు వెయ్యి రూపాయల పెన్షన్ష్ 2 వేల రూపాయలకు, వికలాంగులకు 15వందల రూపాయల పెన్షన్ష్ 3 వేలకు, కల్లుగీత కార్మికులకు 2 వేలు, ఎయిడ్స్ వ్యాధిఘస్తులకు 2 వేల 500 రూపాయలు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు 3 వేల 500 రూపాయలకు, డప్పు కళాకారులకు 2 వేల రూపాయలు, చర్మకారులకు 3 వేళా రూపాయలకు పెంచడము జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి పెన్షన్స్‌లు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి చంద్రబాబు నాయుడు పెద్దకోడుకుగా అండగా నిలిచిప్రతి కుటుంబానికి 10 వేల రూపాయలు ఇచ్చి అదుకున్నారన్నారు. దర్శి నియోజకవర్గపరిధిలో 3 వేల కోట్ల రూపాయలతో అభివ ద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. దర్శి నియోజకవర్గ పరిధిలో గత ప్రభుత్వాలు 20 సంవత్సరాలగా చేయలేని పనులను గడిచిన నాలుగున్నర సంవత్సరాల్లో చేసి చూపామన్నారు. దర్శిలో18 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూలును ఏర్పాటు చేశామన్నారు. దర్శిలో30 కోట్ల రూపాయలతో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. దర్శిలో మినీ స్టేడియం ఏర్పాటు చేయడం జరిగిందనఆయని అన్నారు. దర్శి ఎర్రచెరువు ను అభివద్ధి చేసి 30 కోట్ల రూపాయలతో ఇంటికి ఇంటికి త్రాగునీటి కుళాయిలను ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. దర్శి నియోజకవర్గ పరిధిలోఅనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు సి.ఎం. రిలీఫ్ క్రింది 18 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. చంద్రన్న భీమా పథకము క్రింద సహజ మరణమేతే 2 లక్షలు ,ప్రమాదవశాత్తూ మరణిస్తే 5 లక్ష ల రూపాయలు నష్టపరిహారం అందించడము జరుగుతుందన్నారు. దర్శిలో త్వరలో ఎన్.టి.ఆర్.అన్నా క్యాంటీన్‌ను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. పేద ప్రజలకు 15 రూపాయలకె ముడువుటలా భోజన సౌకర్యం కల్పించాలని చర్యలు తీసుకున్నామన్నారు. దర్శిలో జీం 2 విధానం లి వెయ్యి మంది కి గహాలను నిర్మించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. అవసరమైతే 2 వేల గహాలను నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. దర్శిలో 3 కోట్ల రూపాయలతో పార్కు ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ముండ్లమూరు మండలంలొ 150 కోట్ల రూపాయలతో సాగునీటి ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేయడము జరిగిందన్నారు. కురిచేడులో 30 కోట్ల రూపాయల తో సోషవెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందనిఆయన అన్నారు. దొనకొండలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దొనకొండలో త్వరలో 280 చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో 3వేల 500కోట్ల రూపాయల రామాయపట్నం ఓడరేవు ను ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడము జరిగిందన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. 24వేల500కోట్ల రూపాయల తో పేపర్ మిల్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రామాయపట్నం లి జిందాల్ స్టీల్ కంపెనీ 3వేల500కోట్ల రూపాయల తో రెండు బెర్తులను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నదులు అనుసంధానం చేపట్టి చర్త్రిలో నిలిచారన్నారు. రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును వేగవంతం గా పూర్తి చేయడానికి చర్యలు చేపట్టారు. కష్ణానదీని పెన్నానదికి అనుసంధానం చేయడానికి నకిరేకల్ వద్ద శంఖుస్థాపన కార్యక్రమం చేయడం జరిగిందని ఆయన అన్నారు. దర్శిలో చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలను చూసి ప్రభత్వానికి సహకరించాలన్నారు. దర్శిని రాబోయే రోజుల్లో అద్భుతమైన అభివద్ధి చేస్తామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గానికి చెందిన 1545 డ్వాక్రా సంఘాల 14907 మంది సభ్యులకు 14 కోట్ల 90 లక్షల 70 వేల రూపాయల పసువు కుంకుమ చెక్కును మంత్రి పంపిణీ చేశారు. దర్శిలో 2320 మందికి పెన్షన్స్ క్రింద 75 లక్షల రూపాయలు పంపిణీ చేశారు. చంద్రన్న పెళ్లి కానుక క్రింద జంటకు 35 వేల రూపాయలు పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో అభివద్ధి పనులు చూసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారవుశెట్టి పాపారావు, దర్శి ఎంపీపీ వూసల సంజీవయ్య దర్శి వైస్ ఎంపీపీ మారం శ్రీనివాసరావు, కనీస వేతనాలు అమలు బోర్డ్ డైరెక్టర్ శోభారాణి, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సూరే చిన్న సుబ్బారావు,దర్శి మాజీ సర్పంచి గురవయ్య, దర్శి జడ్పీటీసి స్టీవెన, తెలుగుదేశం పార్టీ నాయకులు సొంగా తిరుపతి రావు, నారవుశెట్టి పిచ్చయ్య, కోలనకొలు చంద్రశేఖర్, దర్శి నియోజకవర్గ ప్రత్యేక అధికారి బి.రవి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసిల్దార్ విజయ్ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

పుండు మీద కారం చల్లుతున్నారు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఏఐసీసీ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ అన్నారు. బడ్జెట్‌లో తెలంగాణ ప్రయోజనాలను కాపాడంలో టీఆర్ఎస్ ఎంపీలు ఘోరంగా విఫలమైయ్యారని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రజలకు జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదాను కూడా సాధించలేకపోయారని మండిపడ్డారు. మిషన్ భగీరథ పథకానికి నిధులు, రైల్వే కోచ్, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీని డిమాండ్ చేయడంలో టీఆర్ఎస్ దారుణంగా విఫలమైందని శ్రవణ్ వ్యాఖ్యానించారు. రైతుల ఓట్లును కొనేందుకు ఆరువేల ఇస్తామని చెప్తూ.. పుండు మీద కారం చల్లుతున్నారని శ్రవణ్ మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీకి టీఆర్ఎస్ పార్టీ కొమ్ము కాస్తోందని ఆయన ఆరోపించారు. ఆ రెండు పార్టీలు కలిసి తెలంగాణ ప్రజల నోళ్లలో మన్ను కొట్టాయని ధ్వజమెత్తారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకోలేదని, ఆదాయపన్ను స్లాబులు మార్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని శ్రవణ్ అన్నారు.

బీజేపీ మద్దతు ఇవ్వకుంటే ఆయన ప్రతిపక్షంలో ఉండేవారు



గుంటూరు,సూర్యబ్యూరో: 2014లో భారతీయ జనతా పార్టీ మద్దతు ఇవ్వకుంటే తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండేవారని ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం గుంటూరులో కన్నా అధ్యక్షతన బీజేపీ నేతలు సమావేశం అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో మోదీ పర్యటనపై చర్చ జరిపారు. అనంతరం కన్నా మీడియాతో మాట్లాడుతూ ఈనెల 10, 16 తేదీల్లో ఏపీలో మోదీ పర్యటిస్తారని చెప్పారు.

పోలవరం ప్రాజెక్టుకు చంద్రబాబు కేవలం కాంట్రాక్టర్ మాత్రమేనని అన్నారు. చంద్రబాబుది డ్రామా కంపెనీ అని కన్నా విమర్శించారు.

కొలువుదీరిన పంచాయతీలు



హైదరాబాద్, సూర్య ప్రధాన ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ పాలకవర్గాలు కొలువుదీరాయి. కొత్తగా గెలిచిన సర్పంచులు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంతో పాటు ఎన్నికల్లో గెలిచిన మొత్తం 12705 గ్రామా పంచాయితీలు కొలువుదీరాయి. అలాగే 12,705మంది సర్పంచ్‌లు, అంతే సంఖ్యలో ఉపసర్పంచ్‌లు 1,12,000వేల పైచిలుకు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం పంచాయితీ మొదటి సమావేశాన్ని నిర్వహించారు. గ్రామ అవసరాలపై పలు తీర్మాణాలు చేశారు. అలాగే కొత్తగా ఎన్నికైన సర్పంచులకు సోమవారం నుంచి శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయి. సీఎం కేసీఆర్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. కొత్త పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృాఎద్ధి సహా వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.

నేడు యాదాద్రికి సీఎం కేసీఆర్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన యాదాద్రి మహాక్షేత్రాన్ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదివారంనాడు సందర్శించనున్నారు. సీఎంగా కేసీఆర్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత యాదాద్రి దివ్యక్షేత్రంగా రూపొందించేందుకు పలు కీలక ప్రాజెక్టులు చేపట్టిన విషయం తెలిసిందే!. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన నిమిత్తం సీఎం అక్కడికి వెళ్లనున్నారు. ముఖ్యమంత్రిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన తరువాత కేసీఆర్ మొదటిసారిగా యాదాద్రికి వెళ్తున్నారు. నేటి ఉదయం 10.30గంటలకు యాదగిరిగుట్ట చేరుకోనున్న సీఎం .. ముందుగా లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుంటారు. ఆ తరువాత ఆలయ అభివృద్ధి పనులను పరిశీలిస్తారు. ప్రధాన ఆలయం, వ్రత మంటపం, శివాలయం తదితర పనుల పురోగతిని పరిశీలిస్తారు. పనుల పూర్తికి సంబంధించిన ఇబ్బందులపై చర్చించి కొన్ని నిర్ణయాలు తీసుకోనున్నారు.

సివిల్ డ్రెస్సులతో దాడులేమిటి

పోలీసులకు హైకోర్టు వార్నింగ్



హైదరాబాద్, సూర్య ప్రధాన ప్రతినిధిః పోలీసులపై రాష్ట్ర అత్యున్నత ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. మీ ఇష్టమొచ్చినట్టుగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదంటు హెచ్చరించింది. పోలీసులు యూనిఫాంకు ఓ బాధ్యత..గౌవరం ఉంటుందనీ..దానికో కోడ్ ఉంది...మీకంటూ ఓ నేమ్ ప్లేట్ ఉంటుంది...అవన్నీ వదిలేసి సాధారణ వ్యక్తుల్లా సివిల్ డ్రెస్‌లో వెళ్లి ఇష్టానుసారం వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోబోమంటే మండిపడింది. అలా చేస్తే న్యాయాన్ని ధిక్కరించినట్లేననీ.. కోర్టు నిబంధనలకు వ్యతిరేకించినట్లేననీ అలా చేస్తే..కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు హెచ్చరికలు జారీ చేసింది. కరీంనగర్‌లోని తన రిసార్ట్స్‌పై పోలీసులు తరచూ దాడిచేయడాన్ని వ్యతిరేకిస్తూ పుష్పాంజలి కంట్రీ రిసార్ట్స్ యాజమాన్యం హైకోర్టులో పిటీషన్ వేసింది. ఈ పిటీషన్ పై విచారణ చేపట్టిన ధర్మాసనం సదరు రిసార్ట్స్ పై దాడి చేయవద్దని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేసిన కరీంనగర్ పోలీసులు మరోసారి పుష్పాంజలి కంట్రీ రిసార్ట్స్ పై తరచు సివిల్ డ్రస్ లో వెళ్లి దాడులకు పాల్పడిన క్రమంలో మరోసారి వారు కోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారించిన న్యాయమూర్తి నేర శిక్షాస్మృతి కంటే పోలీసుల ఉత్తర్వులు గొప్పవి కావని..ఈ విషయాన్ని పోలీసులు గుర్తుంచుకోవాలని సూచించింది. హైకోర్టు ఆదేశాలు ఉన్నా పట్టించుకోకుండా సివిల్ డ్రెస్‌లో ఓ రిసార్ట్స్‌కు వెళ్లి హల్‌చల్ చేయడాన్ని కోర్టు తప్పుపట్టింది. పోలీసులు తమ పరిధి దాటి వ్యవహరించరాదని, తమ ఆదేశాలను అతిక్రమించి వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆగ్రహం వ్యక్తం చేసింది.

భట్టీ సన్మాన సభ రసాభాస

- కుర్చీలతో ఫైటింగ్
- వీహెచ్‌కు వ్యతిరేకంగా నినాదాలు
- ఓబీసీ నగర అధ్యక్షుడిగా శ్రీకాంత్ తొలగింపు




హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః కాంగ్రెస్ పార్టీలో మళ్లీ కుమ్ములాటలు మొదలయ్యాయి. సీఎల్పీ నేత భట్టీ విక్రమార్కకు ఓబీసీ సెల్ తరపున సన్మాన సభలో కాంగ్రెస్ కార్యకర్తలు భట్టీ సమక్షంలోనేకుర్చీలతో కొట్టుకున్నారు. గాంధీ భవన్ లో జరుగుతున్న భట్టీ సన్మాన సభలో ఈ ఘటన చోటుచేసుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్ పేట నియోజక వర్గం నుండి టికెట్ ఆశించి భంగపడ్డ నూతి శ్రీకాంత్ వర్గీయులు..వీహెచ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో శ్రీకాంత్, వీహెచ్ వర్గీయులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఓబీల ఆధ్వర్యంలో భట్టీకి జరుగుతున్న సన్మాన సభలో శ్రీకాంత్ వర్గీయులు వీహెచ్ డౌన్ డౌన్ అంటు నినాదాలు చేశారు. వీహెచ్ బీసీలకు అన్యాయం చేస్తుంటారనీ అటువంటి వ్యక్తి ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారనీ..తమకు మాత్రం సరైన ప్రాతినిథ్య ఇవ్వలేదనీ గ్రేటర్ పరిధిలోని ఓబీసీ అధ్యక్షులుగా ఉన్న నూతి శ్రీకాంత్ ఆరోపించారు. ఇరువర్గాల నేతలు కుర్చీలతో, పిడిగుద్దులతో దాడి చేసుకున్నారు. ఇరువర్గాల కార్యకర్తలను సీనియర్ నేతలు శాతింపజేసే ప్రయత్నం చేశారు. సీఎల్పీనేతగా ఎన్నికైన భట్టి విక్రమార్కను శనివారం సన్మానించేందుకు పార్టీ వర్గాలు గాంధీభవన్‌లో ఏర్పాటు చేశాయి. అయితే వీహెచ్-శ్రీకాంత్ వర్గపోరుతో ఈ సమావేశం రసాభాసగా మారింది. ఈ క్రమంలో భట్టీ సర్ధి చెబుతున్నా వినని కార్యకర్తలు మరింత రెచ్చిపోయి ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో సన్మాన సభ అర్ధాంతరంగా ముగిసింది. దీంతో భట్టీ తన ఛాంబర్ లోకి వెళ్లిపోయారు. ఇలా ఆయన సన్మాన సభ రసాభాసాగా మారిపోయింది.

ఓబీసీ నగరసెల్ అధ్యక్షుడిగా శ్రీకాంత్ సస్పెన్షన్..

గాంధీభవన్‌లో భట్టి సన్మాన సభలో గలాట సృష్టించిన నగర ఓబీసీ సెల్ అధ్యక్షుడు శ్రీకాంత్‌ను ఆ పదవినుంచి సస్పెండ్ చేస్తున్నట్లు గాంధీభవన్ బాధ్యులు పేర్కొన్నారు.

ఏసీబీ దాడులు ముమ్మరం



- ఒకే రోజు వలలో మూడు చేపలు
- ఇద్దరు జీహెచ్ఎంసీ అధికారులు
- ఒకరు సర్వేయర్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః అవినీతి, అక్రమార్కులపై ఏసీబీ దాడులను ముమ్మరం చేసింది. పనులపై కార్యాలయాలకు వెళ్లే ప్రజలను పీడించి పిప్పిచేస్తున్నవారిపై ప్రత్యేక దృష్టిసారించారు. ముఖ్యంగా మున్సిపాలిటీలలో జరుగుతున్న అవినీతిపై ఏసీబీదృష్టిసారించింది. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలపై దాడులు సైతం నిర్వహించాలని నిర్ణయించింది. గురువారం నాడు జీహెచ్ఎంసీ పరిధిలో బాబానగర్ వార్డుకు చెందిన ఏఇ వెంకట్రాములు కాంట్రాక్టర్ నుంచి లంచంతీసుకుంటుండగా దాడులు చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సంఘటన జరిగిన రెండో రోజే జీహెచ్ఎంసీకి చెందిన ఇద్దరు అధికారులు ఏసీబీకి పట్టుబడటంతో జీహెచ్ఎంసీలో ఏ మేరకు లంచాలు గుంజుతున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. మల్కాజ్‌గిరి జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడి చేశారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు నగేశ్, శ్రీనివాస్‌లు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. ఓ న్యాయవాది నుంచి రూ. 80 వేలు లంచం తీసుకుంటూ అధికారులు పట్టుబడ్డారు.

ఏసీబీకి చిక్కిన సర్వేయర్

పొలం సర్వేచేయటానికి రైతు నుంచి లంచం తీసుకుంటున్న సర్వేయర్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఖమ్మానికి చెందిన రైతు పి.రామకృష్ణ తన 4.33 ఎకరాల భూమిని సర్వేచేయాలని దరఖాస్తు చేసుకోగా సర్వేయర్ ఆశోక్ కుమా ర్ రూ.50వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. రామకృష్ణ ఏసీబీ అధికారులను ఆశ్రయి ంచగా వారిసూచన మేరకు శుక్రవారం రూ.20 వేలు ఇస్తుండగా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

బీసీలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలి : వీహెచ్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః బీసీలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు డిమాండ్ చేశారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు తగ్గించడం వల్ల... వేలమంది సర్పంచ్‌లయ్యే అవకాశం కోల్పోయారన్నారు. బడుగు బలహీనవర్గాలపై ఎక్కువగా వేటు వేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌లో బడుగుబలహీనవర్గాల నేతలు బాధపడుతున్నారన్నారు. భట్టి విక్రమార్కను ఓడించాలని చాలా మంది ప్రయత్నించారని, అయినా వారి వల్లకాలేదని వీహెచ్ అన్నారు. ఎమ్మెల్యేలను కాపాడుకుంటూ భట్టి ముందుకెళ్లాలని ఆయన అన్నారు.

లాయర్ రాసలీలలు

రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న భార్య



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః న్యాయం తరుపున వాదించాల్సిన లాయరే దారి తప్పాడు. భార్య ఉండగానే మరో మహిళతో రహస్యంగా కాపురం పెట్టాడు. ఈ విషయం తెలుసుకున్న భార్య ఇద్దరినీ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. ఈ ఘటన పాత రామాంతపూర్‌లో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..ఉప్పల్‌కు చెందిన కృష్ణమాచారి అనే క్రిమినల్ లాయర్‌కు 2008లో వింధ్యారాణి అనే మహిళతో వివాహం అయింది. వింధ్యారాణి రాజస్థాన్‌లో మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. భార్య పంపిస్తున్న డబ్బులతో జల్సాలకు అలవాటయిన కృష్ణమాచారి మరో మహిళతో పాత రామాంతపూర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో కాపురం పెట్టాడు. భర్తకు దూరంగా ఉండలేక స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకొని వింధ్యారాణి నగరానికి వచ్చేసింది. గత కొద్ది రోజులుగా భర్త ప్రవర్తనలో మార్పులు గమనించిన వింధ్యా అతడిని ఫాలో అవడం ప్రారంభించారు. మరో మహిళతో అక్రమసంబంధ ఉందని పసిగట్టిన వింధ్య.. స్థానికులు, బంధువుల సహాయంతో శనివారం వీరిద్దరూ ఇంట్లో కలసి ఉండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ క్రమంలో సంఘటనా స్థలానికి వచ్చిన మీడియాపై కృష్ణమాచారి దుర్భాషలాడారు. ఇక వీరిద్దరిని స్థానికులు సహాయంతో షీ టీమ్‌అధికారులకు అప్పగించారు.

రాహుల్‌కు వ్యవసాయం అంటే తెలుసా?



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై బీజేపీ నేత కిషన్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. రాహుల్‌కు వ్యవసాయం అంటే తెలుసా అని ప్రశ్నించారు. కనీసం పాలు బర్రె నుంచి వస్తాయా.. దున్నపోతు నుంచి వస్తాయా అనేది కూడా తెలియదని ఎద్దేవా చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్ అన్ని వర్గాలకు న్యాయం చేసేదిగా ఉందని కొనియాడారు. ప్రధాని మోదీ నీతి, నిజాయితీతోనే దేశంలో పాలన గాడిన పడిందన్నారు. మోదీ ప్రజాకర్షక బడ్జెట్‌ను జీర్ణించుకోలేక కొందరు అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతులకు రోజుకు 17 రూపాయలు ఇచ్చే పథకాన్ని ప్రారంభించారని రాహుల్ విమర్శిస్తున్నారు. మరి ఇన్నేళ్ల కాంగ్రెస్ పాలనలో వారికి కనీసం 10 రూపాయలైనా ఇచ్చారా అని రాహుల్ విమర్శలను తిప్పికొట్టారు. పంటలకు కనీస మద్దతు ఇవ్వని కాంగ్రెస్ ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వం తెచ్చిన పథకాలపై ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కిసాన్ సమ్మాన్ పథకంతో రైతులకెంతో మేలు జరగుతుందని, ఏడాదికి 6 వేల రూపాయల నగదు బదిలీ పథకం రైతుల్లో ఉత్సాహం నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మొన్న తెలంగాణ ఎన్నికలు కేసీఆర్ చుట్టూ తిరిగాయి. రాబోయే పార్లమెంటు ఎన్నికలు మోదీ, బీజేపీ చుట్టూ తిరుగుతాయి అని జోస్యం చెప్పారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేసీఆర్ రైతుబంధు పథకం ప్రారంభించారని.. కానీ, ఎన్నికలకు ముందే కిసాన్ సమ్మాన్ నిధిని తెచ్చారని కిషన్‌రెడ్డి చెప్పారు.

18న రాష్ట్రానికి 15వ ఆర్థిక సంఘం బృందం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఈ నెల 18న తెలంగాణకు 15వ ఆర్థిక సంఘం అధికారుల బృందం పర్యటించనుంది. 18, 19 తేదీల్లో సీఎం కేసీఆర్, ఉన్నతాధికారులతో ఆర్థిక సంఘం సమావేశం కానుంది. 20న క్షేత్రస్థాయిలో ఆర్థిక సంఘం పర్యటించనుంది.

తెలంగాణ ప్రభుత్వం

ఫైల్ నం. B1/43/2019 తేది: 01-02-2019

... మొత్తం ECV: రూ. 27,16,746/- బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 02-02-2019, మ. 1.00గం. ... 16-02-2019, మ. 3 గం. ... tender.telangana.gov.in

సం/- డైరెక్టర్


DIPR RO No.2729-DP/CL/Advt/1/2018-19, Dt: 02/2/2019

కోతి బాబోయ్ !



చెన్నై : ఒక వానరం చేష్టలను తట్టు కోలేక ఊరు ఊరినే ఊరే ఖాళీ చేయా ల్సి వచ్చింది. ఈ ఘటన తమిళనాడు లోని సీర్కాళి సమీపంలోని తెన్నల్కు డి గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళితే, గ్రామంలో దాదాపు 60కి పైగా కుటుంబాలు నివాసం ఉంటుండగా, నెల రోజుల క్రితం ఓ కోతి వచ్చి చేరింది. అప్పటి నుంచి వీరికి కష్టాలు ప్రారంభమయ్యాయి. తొలుత ఇళ్లలోకి చొరబడి ఆహారాన్ని ఎత్తుకువెళ్లడంతో మొదలైన కోతి చేష్టలు ప్రజలపై దాడుల వంకు వచ్చాయి. అది గ్రామంలోని పశువులను, కుక్కలను కరుస్తోంది. కోతి దాడి లో 70 సంవత్స రాల వృద్ధమహిళ నరాలు తెగి కోమాలోకి వెళ్లిపో యింది.దీనిని పట్టుకునేందు కు బోనులు ఏర్పాటు చేసినా, అది తెలివిగా తప్పించుకుంటూ మరింతగా రెచ్చిపోయింది. దీంతో గ్రామ ప్రజలు స్థానిక ఇళ్లు ఖాళీ చేసి, కట్టుబట్టలతో స్థానిక ఆలయంలోకి వెళ్లారు. కోతిని పట్టుకున్న తరువాతే తాము తిరిగి ఊరిలోకి వస్తామని చెప్పారు. దీనిపై స్పందించిన తిరువారూరు అటవీ శాఖ అధికారులు, కోతులను పట్టుకునే నివుణులను పిలిపించామని, దాన్ని త్వరలోనే పట్టుకుంటామని చెబుతున్నారు.

ప్రత్యేక రాగాలు



సూటిగా సుతిమెత్తగా

భండారు శ్రీనివాసరావు
98491 30595

సరిగ్గా నాలుగేళ్ల క్రితం .. ఇదే రోజుల్లో అంటే 2015లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా అంశంపై ఒక టీవీ ఛానల్లో చర్చ జరుగుతోంది. 'గోదావరి పుష్కరాల కోసం పదిహేను రోజులు రాజమండ్రిలో మకాం వేసినట్టే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీలో మఠం వేసుకుని కూర్చుని యెందుకు కేంద్రంపై ఒత్తిడి తేవడం లేదన్నది వై.ఎస్.ఆర్.సీ.పీ. ప్రతినిధి ప్రశ్న. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం కారణంగానే తమ నాయకుడు జగన్ మోహన రెడ్డి ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద దీక్ష చేయాల్సి వస్తోందని ఆయన వివరణ. టీడీపీ ప్రతినిధి మాట్లాడుతూ, 'తమ నాయకుడు చంద్రబాబు నాయుడు స్పెషల్ స్టేటస్ కోసం అహరహం శ్రమ పడుతున్నారనీ, ఆయనా, కొందరు మంత్రులు అనేక పర్యాయాలు ఢిల్లీ వెళ్ళి, విజ్ఞాపన పత్రాలు ఇచ్చి వస్తున్నారనీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించడం కోసం బాబు పడుతున్న కష్టం అంతా ఇంతా కాదని ఆ ప్రతినిధి ఉవాచ. బీజేపీ ప్రతినిధి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీగారు చిత్తశుద్ధితో కట్టుబడి వున్నారని, రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు అనవసరంగా తమ పార్టీపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రతినిధి చర్చలో పాల్గొంటూ, కేంద్రం తలచుకుంటే ప్రత్యేక హోదా విషయం తేల్చడం పెద్ద విషయమేమీ కాదనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ విషయంలో చిత్తశుద్ధి శూన్యమని అన్నారు.

అప్పుడు ఈ సంభాషణలకు ఒక సాక్షిగా వున్న నేను మళ్ళీ ఇన్నేళ్ళ తర్వాత కూడా తిరిగి ఇదేరకమైన చర్చలకు అదే వేదికలమీద సాక్షిగా ఉంటున్నాను. రంగస్థలం అదే. పాత్రలూ అవే, పాత్రధారులూ వాళ్ళే. పాడే పద్యాలు అవే. చెప్పే డైలాగులూ అవే. కాకపోతే, పాత్రధారుల పాత్రలు మారిపోయాయి. పాడే పద్యాలు మారిపోయాయి. చెప్పే డైలాగులు మారిపోయాయి. చూసే ప్రేక్షకులు మాత్రం మారలేదు. టిక్కెట్టు లేని సినిమా చూసినట్టు ఉచిత వినోదాన్ని జనాలు పామర పండిత బేధం లేకుండా ఆస్వాదిస్తున్నారు. కొంతకాలం క్రితం ఏం జరిగిందో జనాలకు మరవున పడిందన్న నమ్మకంతో కాబోలు, తాము చెప్పిన మాటలే తమకు గుర్తులేనట్టు మాట్లాడుతున్నారు. 'అలా అన్నార'ని ఒకళ్ళు అంటుంటే 'అలా అన'నే లేదని మరొకళ్ళు బుకాయిస్తున్నారు.

రాజకీయ అభినయ కళ ముందు, చతుష్షష్టి కళల్లో మిగిలిన అరవై మూడు కళలు వెలవెలబోతున్నాయి. రాజకీయ పార్టీలకి ఈ అవసరమైన మతిమరపు సహజం కావచ్చు కాని, కొద్ది కాలం క్రితమే జరిగిన విషయాలు ప్రజలు మరచిపోయే అవకాశం లేదు. కేంద్రంలో అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పార్లమెంట్ ఉభయసభల సమావేశాల తుది ఘడియల్లో ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లును తెర మీదకు తెచ్చింది. విభజనానంతర ఆంధ్ర ప్రదేశ్ కు అయిదేళ్లపాటు ప్రత్యేక హోదా కల్పించబోతున్నట్టు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ లోకసభ సాక్షిగా హామీ ఇచ్చారు. బిల్లు సానుకూలంగా నెగ్గే విధంగా చూడాలని కాంగ్రెస్ నేతలు బీజేపీ నాయకులను అభ్యర్ధించారు. ఎందుకంటే బిల్లు ఆమోదం పొందాలంటే ప్రతిపక్ష బీజేపీ సహకారం కావాలి. 'కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం' లాంటి ఆ బిల్లును అన్ని రాజకీయపార్టీలు ఇష్టం వున్నా లేకపోయినా తమ తమ రాజకీయ ప్రయోజనాలకోసం 'మమ' అనిపించి బిల్లును అప్పటికి గట్టెక్కించాయి. బిల్లు తెచ్చిన కాంగ్రెస్ సర్కారును ఒడ్డెక్కించాయి. లోపల ఏమున్నా బయటకు మాత్రం ఈ మొత్తం వ్యవహారం రాష్ట్రానికి సంబంధించిన అన్ని పార్టీల పూర్తి ఆమోదంతోనో, పాక్షిక ఆమోదంతోనో జరిగిందనడం వాస్తవం. ప్రత్యేక హోదా గురించిన నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంది కాని, దాన్ని విభజన చట్టంలో చేర్చలేదు. ఈలోగా ఎన్నికలు రావడం, విభజన చేసిన కాంగ్రెస్ సర్కారు ఓటమి పాలయి బీజేపీ నాయకుడు నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఇలా అనేక రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపధ్యంలో ఈ హోదా అంశం కొన్నాళ్ళు మరుగున పడిన మాట కూడా వాస్తవం. బ్రహ్మాండమయిన మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మోడీ కొన్ని పరిపాలనా సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఆ క్రమంలో ప్రణాళికా సంఘం స్థానంలో నీతి అయోగ్ ఆవిర్భవించింది. ఈ పరిణామాల ఫలితంగా ప్రత్యేక హోదా అనే అంశానికి ప్రాధాన్యం లేదనే రీతిలో కేంద్రం వ్యవహరించింది. కేంద్రం, రాష్ట్రం ఎన్నికలలో కుదుర్చుకున్న పొత్తు



ధర్మానికి కట్టుబడి ఒకదానినొకటి సమర్ధించుకునే పనిలో పడ్డాయి. ప్రతిపక్షాలు, ప్రత్యేకించి ప్రజాసంఘాలు ప్రత్యేక హోదా ప్రస్తావన లేవనెత్తినప్పుడల్లా, అప్పటికి తోచిన మాటలు చెప్పేసి తప్పించుకునే ప్రయత్నం చేశాయి. రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇచ్చే పద్ధతికి మంగళం పాడాలని మోడీ ప్రభుత్వం అప్పటికే ఒక నిర్ణయానికి వచ్చింది. కానీ ఆ పార్టీ నాయకులు ఢిల్లీలో ఒక మాట, రాష్ట్రానికి వచ్చినప్పుడు మరో మాటా చెప్పడం కొంత సందిగ్ధతకు దారితీసింది. ఆ పరిస్థితిలో రాష్ట్రంలో అధికారంలో వున్న తెలుగు దేశం పార్టీ కూడా మిత్ర ధర్మాన్ని పాటిస్తూ అదే బాటలో నడిచింది.

ప్రత్యేక హోదా కోసం ప్రజాసంఘాలు ఆందోళనలు చేసినప్పుడు ఒక అడుగు ముందుకు వేసి, ప్రత్యేక హోదా అనేది అన్ని సమస్యలను పరిష్కరించే దివ్యౌషధం కాదనే రీతిలో ఆ పార్టీ అగ్రనాయకులు ఎద్దేవా చేసిన విషయం కూడా రహస్యమేమీ కాదు. ఈలోగా బీజేపీకి బద్ధశత్రువు అయిన కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు రాష్ట్రంలో తాము కాలు కూడదీసుకోవడానికి ప్రత్యేక హోదా అనేది ఒక ప్రధానమైన ఆయుధం అనే అంశాన్ని గుర్తించింది. ఇక ప్రధాన ప్రతిపక్షం వైసీపీ కూడా ఇదే మంచి అదునని భావించి తనకున్న బలాన్ని వాడుకుంటూ ఈ అంశాన్ని బలంగా జనంలోకి తీసుకువెళ్ళే ప్రయత్నాలు ప్రారంభించింది. లోకసభలో తన సభ్యుల చేత రాజీనామాలు చేయించి అధికార తెలుగు దేశం పార్టీని ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టింది. ముందు తేలిగ్గా తీసుకున్నా టీడీపీ కూడా వాస్తవ పరిస్థితులకు తగ్గట్టుగా నడచుకోవాల్సిన అవసరాన్ని గుర్తించింది. కానీ కాలం గడుస్తున్న కొద్దీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రత్యేకించి బీజేపీ, టీడీపీ స్థానిక నాయకుల మధ్య మొదలయిన పొరపొచ్చాలు క్రమంగా వేడెక్కడం మొదల యింది. టీడీపీకి ఈ పరిణామా లు గొంతులో వెలక్కాయ చందంగా తయారయ్యాయి. అటు కేంద్రం తో గిల్లికజ్జాలు పెట్టుకునే పరిస్తితి లేదు. అలాగని రాష్ట్రంలో ప్రధాన ప్రతి పక్షనాయకుడు జగన్ మోహన రెడ్డి ఈ అంశాన్ని ఎన్నికల అంశంగా మార్చే క్రమంలో చేస్తు న్న ప్రయత్నాలను కళ్ళ ప్పగించి చూసే పరిస్థితీ లేదు. అందుకే మాట మార్చయినా సరే ప్రత్యేకహోదా అంశాన్ని తన భుజాల మీదకు ఎత్తుకుంది. ఈ విషయంలో మిగిలిన అన్ని పార్టీలకంటే తామే ముందున్నామనే భావన జనంలో కలిగించే క్రమంలో ఎన్డీయే నుండి వైదొలగి ధర్మ పోరాట దీక్షలకు శ్రీకారం చుట్టింది.

అప్పుడు ఈ సంభాషణలకు ఒక సాక్షిగా ఉన్న నేను మళ్లీ ఇన్నేళ్ల తరువాత కూడా తిరిగి ఇదే రకమైన చర్చలకు అదే వేదికలమీద సాక్షిగా ఉంటున్నాను. రంగస్థలం అదే. పాత్రలూ అవే, పాత్రధారులూ వాళ్లే. పాడే పద్యాలు అవే. చెప్పే డైలాగులూ అవే. కాకపోతే, పాత్రధారుల పాత్రలు మారిపోయాయి. పాడే పద్యాలు మారిపోయాయి. చెప్పే డైలాగులు మారిపోయాయి. చూసే ప్రేక్షకులు మాత్రం మారలేదు. టిక్కెట్టు లేని సినిమా చూసినట్టు ఉచిత వినోదాన్ని జనాలు పామర పండిత భేదం లేకుండా ఆస్వాదిస్తున్నారు.

ఆ విధంగా ప్రత్యేక హోదా అంశం ఇప్పుడు అన్ని పార్టీలకి రాజకీయ అంకుశంగా మారింది. ఈ నేపధ్యంలో అసలు ప్రత్యేక హోదా అంటే ఏమిటి? దానివల్ల లభించే ప్రయోజనాలేమిటి? అనే విషయమై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

ఐదు అంశాల ఆధారంగా రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కల్పిస్తారు.

1. పర్వత ప్రాంతం. 2. జనసాంద్రత తక్కువగా ఉండడం లేదా గిరిజన జనాభా ఎక్కువగా ఉండటం 3. పొరుగు దేశాలతో సరిహద్దులు పంచుకునే వ్యూహాత్మక ప్రాంతం కావడం 4. ఆర్థిక, మౌలిక సదుపాయాల్లో వెనుకబాటుతనం కలిగి ఉండడం 5. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి నిరాశాజనకంగా ఉండటం. ఈ ఐదు అంశాల్లో ఏ ఒక్క అంశం పరిధిలోకి ఆ రాష్ట్రం వచ్చినా దానికి ప్రత్యేక హోదా కల్పించాల్సి ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్ర విభజనానంతర ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక, మౌలిక సదుపాయాల్లో వెనుకబాటుతనం, ఆర్థిక పరిస్థితి నిరాశాజనకంగా ఉండటం వంటి కారణాలను పరిగణనలోకి తీసుకుంటూ ప్రత్యేక హోదా కల్పించారు.

మొదట అసోం, నాగాలాండ్, జమ్మూకాశ్మీర్ రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇచ్చారు. తరువాత అరుణాచల్ ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, సిక్కిం, త్రిపుర, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ప్రత్యేక హోదా రాష్ట్రాల జాబితాలో చేర్చారు. ఒక రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలా..? వద్దా..? అన్న విషయాన్ని ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రణాళికా సంఘం సభ్యులతో కూడిన జాతీయ అభివృద్ధి మండలి నిర్ణయిస్తుంది. ఈ మొత్తం వ్యవహారంలో ప్రణాళికా సంఘం, ఆర్థిక సంఘం కీలక పాత్ర పోషిస్తాయి. కేంద్రం నుంచి రాష్ట్రాలకు నిధుల పంపిణీని ఈ రెండు సంఘాలు పర్యవేక్షిస్తాయి. రాష్ట్ర ప్రణాళికల కోసం ఉద్దేశించిన నిధులను కేంద్ర సహాయం కింద ప్రణాళికా సంఘం ఆయా రాష్ట్రాలకు కేటాయిస్తుంది. (ఇప్పుడు ప్రణాళికా సంఘమే లేదు కాబట్టి ప్రత్యేకహోదా అనే దానికి నూకలు చెల్లినట్టే అనే రీతిలో బీజేపీ నాయకులు భాష్యం చెప్పే ప్రయత్నం చేస్తున్నారు) కేంద్ర సాయం మూడు రకాలుగా ఉంటుంది. సాధారణ కేంద్ర సాయం (ఎన్సీఏ), అదనపు కేంద్ర సాయం (ఏసీఏ), ప్రత్యేక కేంద్ర సాయం (ఎస్సీఏ). ఎన్సీఏ కేటగిరీ కింద అందించే మొత్తం సాయంలో 30 శాతం గ్రాంట్ల రూపంలో అందుతుంది. ప్రత్యేక హోదా కలిగిన రాష్ట్రాలకు తమ అవసరాల మేర రుణాలు పొందే స్వేచ్ఛ ఉంటుంది. 90 శాతం గ్రాంట్లు, 10 శాతం రుణాల ఫార్ములాను కేంద్ర ప్రాయోజిక పథకాలు, విదేశీ సాయంతో నడిచే పథకాలకు వర్తింపజేస్తారు.

ప్రత్యేక హోదా కలిగిన రాష్ట్రాలు పలు రాయితీలు, పన్ను మినహాయింపులు పొందుతాయి. ఎక్సైజ్, కస్టమ్స్, ఆదాయ పన్ను రేట్లు, కార్పొరేట్ పన్ను రేట్లలో మినహాయింపులు ఉంటా యి. ప్రణాళికా సంఘం విదేశీ సాయంతో నడిచే పథకాలకు, నిర్దిష్ట పథకాలకు ఆర్థిక సాయం అందిస్తుంది. కేంద్ర ప్రభుత్వ సాయంతో నడిచే పథకాలకు కూడా ఆర్థిక సాయాన్ని వర్తింపజేస్తుంది.

స్థూలంగా ఇవీ ప్రయోజనాలు

కేంద్ర ప్రభుత్వం నుంచి పెద్ద మొత్తంలో నిధులు అందుతాయి. కేంద్ర ప్రభుత్వ స్థూల బడ్జెట్లో 30% నిధులు ప్రత్యేక హోదా కలిగిన రాష్ట్రాలకే వెళతాయి. పెద్ద మొత్తంలో పెట్టుబడులు ఆకర్షించి వస్తు ఉత్పత్తి పరిశ్రమలను ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా ఎక్సైజ్ డ్యూటీలో భారీ స్థాయిలో రాయితీలు ఇస్తారు. ప్రత్యేక హోదా కలిగిన రాష్ట్రాలు రుణాలపై వడ్డీని తగ్గించుకునే అవకాశం ఉంటుంది. వడ్డీ రాయితీ పథకాలు పొందే అవకాశం కూడా ఉంటుంది.

ఇన్ని రకాల ప్రయోజనాలు వున్న ఈ ప్రత్యేక హోదా హక్కా! సెంటిమెంటా!!

నన్నడిగితే రెండూను. హక్కు నినాదం ముదిరితే సెంటిమెంటు అవుతుంది. ఒక్కసారి అది భావోద్వేగ రూపు సంతరించుకుంటే దాన్ని నిలువరించడం కష్టమౌతుంది. ప్రత్యేక తెలంగాణా ఉద్యమమే దీనికి రుజువు. లక్ష కోట్ల ప్యాకేజీ కావాలా? తెలంగాణా కావాలా? అన్నప్పుడు కాటా తెలంగాణ వైపే మొగ్గిన సంగతి గమనంలో పెట్టుకోవాలి.

కొన్నేళ్ళ క్రితం ఒక టీవీ ఛానల్ చర్చలో నేను ఇదే చెప్పాను. ఈ అంశానికి మద్దతుగా ఏ పార్టీ ఎంతమంది మద్దతు కూడగట్టగలిగింది అన్నది పాయింటే కాదు. ముందు ఏపీలో రాజకీయ పార్టీలన్నీ కలసికట్టుగా ఒకే బాటలో నడుస్తూ,ఒకే మాటగా ఢిల్లీని అడుగుతున్నారా లేదా అన్నదే ప్రశ్న.

ఉపశ్రుతి:

ఆకలి వేసిన బిడ్డ అమ్మా! అని ఒకలా అరుస్తాడు. నిద్రలో ఉలిక్కిపడి లేచిన పాపడు అమ్మా! అని ఒకలా అరుస్తాడు. ప్రతీ శబ్దానికి ఒక ప్రత్యేకమైన శృతి ఉంది, నాదం ఉంది శంకరాభరణం సినిమాలో శంకరశాస్త్రి గారి ఉవాచ.

ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రతిపత్తి విషయంలో అన్ని పార్టీల రాగం ఒకటే అయినా ఎవరి శృతి వారిది. ఎవరి నాదం వారిది. అందుకే లయ తప్పుతోంది. (రచయిత జంధ్యాలకు, సంగీతాభిమానులకు క్షమాపణలతో)

కలసి ఉంటే కలదా సుఖం!



వ్యంగల్పిక

జి.ఎస్. దేవి
బోథెల్, వాషింగ్టన్

అనగనగా ఒక అడవి. ఆ అడవిలో ఒక కాకి. అదో రోజు ఆహారంకోసం వేటకు బయలుదేరింది. దారిలో దానికి ఒక గద్ద ఎదురయింది. తమ్ముడూ! ఎక్కడికీ ప్రయాణం? అని యోగక్షేమాలు ఆరాతీయడం మొదలుపెట్టింది. మాటల సందర్భంలో కాకి వేటకు బైలుదేరినట్లు తెలుసుకుంది. నాకూ ఇంటినిండా గంపెడు సంతానం. నేనూ నీకు తోడుగా వస్తాను. ఇద్దరం కలసి వేటాడుకుందాం. వేటలో సంపాదించినదేదో ఇద్దరం చెరి కాస్తా పంచుకుందాం. నీకు సమ్మతమైతే ఈ క్షణంనుంచే మనం స్నేహితులం అని పొత్తు ప్రతిపాదించింది గద్ద. కాకిదీ అదే ఆలోచన. పెద్దజాతి జీవాల మద్దతు ఉంటే తప్ప మనుగడకు ఆస్కారం లేకుండా ఉన్నాయి పరిస్థితులు. 'గద్ద పెద్దజాతి పక్షి. బలమైనది. వడి ఎక్కువ. ఎంత ఎత్తైనా ఎగరగలదు. ఎంత దూరంలో వున్నా ఆహారం స్పష్టంగా పసిగట్ట గలదు. దీనితో పొత్తు అంటే లాభమే, అదృష్టం కలిసొచ్చినట్లు ముందు గద్దే పొత్తు ప్రతిపాదన ముందుకు తెచ్చింది. ఆలస్యం చేస్తే అవకాశం జారిపోవచ్చు' అనుకుంది. కాకి గద్ద స్నేహానికి ఒప్పుకుంది. ఆ రోజు నుంచి కాకి, గద్ద మంచి స్నేహం చిగురించింది. రెండూ కలిసి వేటకు వెళ్ళేవి. వేటలో సంపాదించిందేదో ముందు అనుకున్న విధంగానే చెరిసగం పంచుకునేవి. 'కలసి వుంటే కలదు సుఖం' అనే సూత్రంలోని సుఖాన్ని స్వయంగా అనుభవిస్తూ సఖ్యంగా కాలక్షేపం చేస్తుండేవి. పెద్ద పక్షితో కాకి సఖ్యత ఆ అడవిలోనే ఉన్న నక్కకు ఏమాత్రం నచ్చలేదు. ఎవరన్నా ఆనందంగా బతుకుతుంటే నక్కకు అసలు గిట్టదు. నక్క నైజం అది. దాన్నే కుళ్ళుమోతుతనం అంటుంటాం మనం. కాకి గద్దల మధ్య తంపులు పెట్టే అవకాశం కోసం ఎదురుచూస్తోంది నక్క. ఆ అవకాశం రానే వచ్చింది. నక్కకు ఒకసారి కాలికి గాయమై కదలలేని పరిస్థితి వచ్చిపడింది. ఆహారం దొరకడం దుర్లభంగా ఉంది. ఇదే అదనుగా అది తన ఉపాయాన్ని ఆచరణలో పెట్టేందుకు పూనుకుంది. కాకి, గద్ద వేటకు పోయే దారిలో మూలుగుతూ పడుకుంది. అటుగా వచ్చిన కాకి, గద్ద చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్నట్లు కనిపించే నక్కను చూసి ఆగాయి. కాకి తమ్ముడూ! ఇక ఈ పూటకు వేట అక్కరలేదు. ఈ నక్క మనకు వారానికి సరిపడా ఆహారంగా సరిపోతుంది అంది గద్ద.

కాకికీ అలాగే అనిపించింది. అవునన్నా! మనం వేటాడేదే కడుపు నింపుకోవడానికే కదా! సరిపడినంత ఆహారం దొరికాక మరే ఇతర జంతువునైనా చంపడం అడవి న్యాయానికి కూడా విరుద్ధం. మా ఇంటికి ఇవాళ బంధువులు వచ్చి ఉన్నారు. 'అతిథి దేవో భవ' అని కదా పెద్దలు అనేది! ఈ సారికి వేట జంతువు గుండెభాగం నన్ను తీసుకోనిస్తావా! బంధువుల్లో నా పరువు నిలబడుతుంది అని కాకి అడిగింది. గద్దకూ అభ్యంతరం చెప్పాలనిపించ లేదు. 'సమయానికి ఆదుకోని స్నేహానికి అర్థం ఏముంటుంది!' అని పెద్ద మనసుతో ఆలోచించింది. 'సరే' అని సంతోషంగా ఒప్పుకుంది.

కాకి, గద్ద ఇంత సఖ్యంగా ఆహారం పంచుకోవాలనుకోవడం నక్క కేమాత్రం నచ్చింది కాదు. 'ఇద్దరి మధ్యా కుంపటి రాజేయడానికి ఇదే తగిన అదను' అని లోలోన ఒక కుతంత్రం ఆలోచించుకుంది. బైటికి మాత్రం ప్రాణంపోయే బాధ నటిస్తూ మీ ఇద్దరి మధ్య ఈ స్నేహం చూస్తుంటే నాకు దుఃఖం పొంగుకొస్తుంది. ఈ చివరి రోజుల్లో నేను చేసిన పాపాలు గురుకొచ్చి నా మీద నాకే రోత పుడుతోంది. వచ్చే జన్మలోనైనా మీ వంటి మంచి వారిలో ఒకటిగా పుట్టాలని మహా కోరికగా ఉంది. సాధ్యమైనంత తొందరగా నా ప్రాణాలు తీసేసుకోండి. నా శరీరం మీలాంటి ఉత్తములకు ఆహారంగా మారటం నించి గొప్ప అవకాశం ఇంకేముంది! నా పాపాలకు ఇట్లాగైనా పరిహారం దొరుకుతుందేమో! కాకపోతే నాదొక చిన్న విన్నపం. ఈ చివరి కోరికను మీరు ఇద్దరూ తప్పకుండా మన్నిస్తారనే ఆశిస్తాను అని బుడిబుడి రాగాలు తీయడం మొదలుపెట్టింది.


ఏమిటా కోరిక? అని అడిగింది గద్ద.

నా దేహంలోని గుండె భాగాన్ని నువ్వే తీసుకోవాలి గద్ద బావా! అతిముఖ్యమైన గుండె భాగం కాకిలాంటి నీచ జంతువు పాలపడితే నాకు వచ్చే జన్మలో ఉత్తమ జన్మ ఎలా దొరుకుతుంది? అంది నక్క.

నక్క మాటలకు కాకి మనసు చివుక్కుమంది. తనను నీచమైన జంతువు అనడం-ఎక్కడాలేని కోపం తెప్పించింది. సృష్టి లోని జీవులన్నీ సమానమైనవే. వాటిని సృష్టించే సమయంలో ఒకటి ఎక్కువ.. మరొకటి తక్కువ.. అని దేవుడైనా అనుకుని ఉండడు. ఈ భేదభావాలన్నీ మనకుగా మనం కల్పించుకునేవే. అయినా మా కాకులకు మాత్రం ఏం తక్కువ? అని తగవుకి దిగింది కాకి. అలా కాదులే కాకిబావా! 'పక్షీనాం కాకి ఛండాలి- పక్షులన్నింటిలోనూ కాకి అతి నీచమైన జీవి' అని కదా శాస్త్రాలు చెబుతున్నాయి!అని నయగారాలు పోవడం మొదలుపెట్టింది నక్క. మనుషులది ఉత్తమ జన్మ అని కదా మీరనే ఆ శాస్త్రాలు చెబుతున్నది కూడా! అలాంటి మానవులు కూడా మరి చనిపోయిన తరువాత తమ పిండాలని ముందుగా మా కాకులే తినాలని కోరుకుంటారు. మా గొప్పతనానికి ఇంతకు మించి వేరే నిదర్శనం ఏముంటుంది? ఇంకా ఈ గద్దంటేనే లోకులకు లోకువ. ప్రాణాలు పూర్తిగా పోకముందే కళేబరాలకోసం పైన ఆకాశంలో గిరిటీలు కొడుతుంటాయని అసహ్యం. ఈ గద్దలంటే మనుషులకు యమదూతలకన్నా రోత. అంది కాకి ఆ కోపంలో. ఎవరికైనా కోపం వస్తే అంతే. మెదడు నిగ్రహం కోల్పోతుంది. మంచి సంబంధాలను చేజేతులా చెడగొడుతుంది క్రోధం. ఇప్పుడు జరిగిందీ అదే. కాకి మాటలకి గద్దా కృద్ధురాలైంది ఎంత సాహసం! పెద్ద జాతి పక్షిని. నన్ను పట్టుకుని ఇంతలేసి మాటలు అంటావా? జనం నిన్ను మాత్రం మన్నిస్తున్నారని అనుకుంటున్నావా? నీ నలుపు చూస్తే వాళ్ళకి ఎక్కడలేని జుగుప్స. నీ అరుపు వింటే అంతకన్న ఎక్కువగా అసహ్యం! నలుగురూ చేరి చేసే అల్లరిని మీ 'కాకి గోల' తోనే పోలికపెట్టి చీదరించుకునేది! నీ బతుక్కు నువ్వా మా జాతిని వేలెత్తి చూపించేది! మేం విష్ణుమూర్తి వాహనానికి వారసులం. నక్క బావ చెప్పింది నిజమే. దైవాంశ మాది. బుద్ధితక్కువై నీతో జతకట్టాను. ఈ క్షణంనుంచీ నీతో కచ్చి. నక్కబావ చివరి కోరిక మన్నించి తీరాల్సిందే. దానికి పుణ్యగతులు రావాలంటె గుండె భాగం నేనే తిని తీరాలి అని అడ్డం తిరిగింది గృద్ధం.

కాకికి బక్కకోపం ఇంకా ఎక్కువైంది. నెత్తురు పీల్చి బతికే నీచజాతి దోమకైనా.. 'ఛీ..పో' అని చీదరించుకుంటే కోపం రాకుండా ఉండదు కదా! ఆత్మగౌరవం అంటామే మనం.. అది అన్ని జీవులలోనూ ఉండే ఉంటుంది. అహానికి దెబ్బ తగిలితే అందుకే ఎవరికైనా రోషం తన్నుకొస్తుంది. అది సహజమే. ఆ రోషం పెరిగితే ఆవేశం కట్టలు తెచ్చుకుంటుంది. ఆ క్షణంలో హద్దులు తెలియవు. బుద్ధి సుద్దులు వినిపించదు. జగడానికి దిగి ఆగడం ఆగడం జరిగి అన్నివిధాలా సర్వనాశనం అయిన తరువాతనే ఆ వీరంగాలేవైనా ఆగటం. కాకి ఆత్మాభిమానమూ దెబ్బతిన్నది మరి. గద్ద ఆత్మగౌరవమూ గాయపడింది. ఇంత కాలం కలిసుంటూ ప్రదర్శించుకున్న పరస్పర సౌహార్ద్రత అంతా కేవలం శుష్క ఆదర్శంగానే మిగిలిపోయింది రెండు పక్షుల మధ్య. కాకి 'కావు.. కావు' మంటూ తన మూకను కేకలేసి మరీ పిలిచింది. గద్ద మాత్రం గోళ్ళు ముడుచుకుని కూర్చుంటుందా? ఆ జాతి పక్షులన్నిటికీ పిలుపులు వెళ్ళాయి. చూస్తున్నంతలోనే కాకులకూ.. గద్దలకూ మధ్య భీకర సంగ్రామం!

అంతా నక్కబావ సమ్ముఖంలోనే. నక్క జిత్తులమారితనం ఫలమే. ఏ యుద్ధంలోనైనా చివర్న తప్పనిసరిగా కనిపించే దృశ్యమే అక్కడా కనిపించింది. క్షణాల్లో చచ్చిపడిన కాకులు.. గద్దలు! వాటి పీనుగ కుప్పలు! చావు తప్పి కన్నులొట్టపోయిన పక్షులు ఎటేటో ఎగిరివెళ్లిపోయాయి. 'కలసి ఉంటే కలదు సుఖం



అన్న సూత్రం అంతరార్థం అర్థంచేసుకొనేందుకు ఇప్పుడు అక్కడ ఏ గద్ద అన్నగారూ లేరు. కాకి తమ్ములుంగారూ మిగిలిలేరు. ఉన్నదంతా ఒక్క జిత్తులమారి నక్క మాత్రమే. దానికి మూడు సంవత్సరాలకు సరిపడినంత ఆహారం..

మూడు సంవత్సరాలకు కాదు ! ఐదు సంవత్సరాలకు..ఠక్కున ఎవరో పార్టీ కార్యకర్త సరిచేసాడు. అవునవును అన్నట్లు తతిమ్మా కార్యకర్తలంతా వంతపాడారు. ఉపాధ్యాయుడు తృప్తిగా తల ఊపాడు కావాలనే మూడు సంవత్సరాలని తప్పుగా చెప్పాను. తప్పును చక్కగా గుర్తించారందరూ! ఇదే పాఠం మీద మరో మూడు ప్రశ్నలు. వాటి మీదొచ్చే స్పందనలను బట్టే రేపటి ఎన్నికలలో మన పార్టీ పాత్ర!

ఈ కథకు తగ్గ పేరేమిటి! ప్రజాస్వామ్య అవస్థలో ఎన్నికల నాటకం.. పొత్తుల ప్రహసనం గుడ్. బాగా లాగారు సెంట్రల్ పాయింట్! మరో ప్రశ్న: ఈ ఎన్నికల నాటకంలో మన పార్టీ ఏ పాత్రను పోషిస్తే ప్రహసనం బాగా రక్తి కడుతుంది? కాకి పేరు ఎంత చెత్త కార్యకర్తయినా చస్తే చెప్పడు. గద్ద పేరైనా ఘరానా కోసం కొందరు కోరుకుంటారని గురువుగారు భావించారు, అన్నిరోజుల కంఠ శోష ప్రభావం.. వృథా పోలేదు! అందరూ ఏకగ్రీవంగా 'నక్క' పాత్రకే ఓటేశారు. సార్ తృప్తిగా తలాడిస్తూ వారం రోజులగా సాగిన ఈ రాజకీయ శిక్షణా తరగతుల ఇంతటితో సమాప్తం.

అంటూ లేచి నిలబడ్డారు. గుండె ధైర్యం కాస్తంత ఎక్కువున్న కార్యకర్త కలగజేసుకొని అందరి మెదళ్లను తొలిచే సందేహాన్ని బైటపెట్టాడు మూడు ప్రశ్నలన్నారు, రెండే అడిగారేంటి గురూజీ..?! ఆ మొదటిది కూడా తెలిస్తే మా పీకులాట అణుగుతుంది కదా! ఆ పీకులాటకి జవాబు నాకే తెలీకే అడగలేదు బాబూ! గద్దలకూ కాకులకూ మధ్య పొత్తు ఈ కథలోనే కాదు.. అసలే కథలోనైనా కడ దాకా నిలుస్తుందా.. లేదా? అనేదే మొదటి ప్రశ్న! హై కమాండుకే అంతుబట్టక తన్నుకులాడే ప్రశ్న! మీలో ఎవరికైనా ఏమైనా చెప్పేదుందా? ఉంటే నిరభ్యంతరంగా చెప్పేయచ్చు! అంతటా పిన్ డ్రాప్ సైలెన్స్!

జులాయి అంటే నిజంగా తిట్టు పదమేనా?

'జులాయి' అని ఆ మధ్య ఓ సినిమాకూడా నిర్మాణమయింది కదా తెలుగులో! ఆ 'జులాయి' అంటే మన వాళ్లకి పనీపాటా లేకుండా బేవార్సుగా తిరిగే గాలిగాడని అర్థం. అదొక రకంగా తిట్టు పదం కూడా. 'వాడా? ఒట్టి జులాయి వెధవ!' అని చీదరించుకోవడం మనం తరచూ వింటూనే ఉంటాం. నిజానికి ఈ 'జులాయి' పదం మరీ అంత నీచపదమా? అదేమీ కాదంటున్నారు డాక్టర్ బూదరాజు రాధాకృష్ణగారు తన 'మాటల వాడుక- వాడుక మాటలు' గ్రంథంలో. 'జులాయి' అనేది హిందీ/ఉర్దూ భాషా ప్రభావం నుంచి తెలుగులో వాడుకలోకొచ్చిన పదం. మూల రూపం 'జులాహ్'. అంటే నేతగాడని అర్థం. నేతపని చేసుకొని బతికేమనిషి మరి 'జులాయి' పనీ పాటా లేని మనిషిగా ఎలా రూపాంతరం చెందాడన్న సందేహం చాలా మందికి కలగవచ్చు. మన ప్రాచీన భారతావని గ్రామీణ వ్యవస్థ ఆధారంగా పటిష్ఠంగా ఉన్న రోజులు ఒకానొకప్పుడు ఉండేవి. 'పంచాగణంవారు'గా ప్రసిద్ధులైన ఐదు కులాల వారి చేతిచలవ వల్ల ఆ నాటి జనం జీవితాలు చల్లంగా సాగుతుండేవి. కమ్మరి, కుమ్మరి, సాలె, వడ్రంగి, చాకలి.. ఈ ఐదు వృత్తులవారు. వారి సేవాధర్మం వల్ల గ్రామసీమలు ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా సాఫీగా సాగుతున్న కాలంలో తెల్లోళ్ళు ఈ గడ్డమీదకు దిగబడ్డారు. తెల్లవాళ్లది ప్రధానంగా యంత్ర ఆధారితమైన ఆర్థిక.. సామాజిక వ్యవస్థ. తమ పాలనా విధానాలను ఇక్కడి జనజీవితం మీద బలవంతంగా రుద్దేందుకు వాళ్లు చెయ్యని కుతంత్రాలు లేవు. అంతకు ముందునుంచే పాలకులుగా ఉన్నా మొగలాయీలు క్షీణదశలో ఉన్న కారణంగా తెల్లోడి ఆధిపత్యం ముందు గట్టిగా నిలబడలేక పోయారు. బ్రిటీషువారు ధ్వంసం చేసేందుకు ప్రయత్నించి సఫలమయిన ముఖ్య వృత్తుల్లో నేతపని ఒకటి. మిల్లుల మీద నేసి దిగుమతి చేసిన నాజూకు బట్టముందు మన మగ్గంపనివారి ప్రజ్ఞ నిలబడలేకపోయింది.

క్రమంగా మిల్లుభూతం మింగేసిన నేతజీవులు పనీపాటల కోసం పట్నం బాటలు పట్టారు. ఆ సందర్భంలో పనీ పాటా లేకుండా పొట్టచేతబట్టుకుని తిరిగే ఆ నేతపనివారిని ఉద్దేశించే 'జులాయి' అన్న పదం పుట్టింది. క్రమంగా ఆ 'జులాయి' పద ప్రయోగం అన్ని వర్గాలకీ సంబంధించే విధంగా స్థిరబడింది.

దేశం స్వాతంత్ర్యం సాధించి ఏడు దశాబ్దులు గడిచినా నేతపనివారి జీవన పరిస్థితుల్లో ఏ మాత్రం మెరుగుదల కనిపించకపోవడం నేటికీ మనం గమనించవచ్చు. ఇప్పటికీ ఆకలి చావులు, ఆత్మాహుతులు.. చేనేత కుటుంబాలలో తరచూ వినిపిస్తున్న మాటలే. ఇటీవలనే ప్రభుత్వాల దృష్టి ఈ చేనేత వృత్తి పనివారి జీవనవిధానం మీద పడింది. హర్షించదగ్గ అంశమే! 'జులాయి' అనే పదాన్ని తెలుగు భాషకు ఆ విధంగా అందించిన చేనేతన్నకు ఎన్ని చేసినా తక్కువే కదా! సందర్భం వచ్చింది కాబట్టి మరో ముచ్చట.

అమెరికాలో ఉద్యోగాలకని ఎగబడే మన భారతీయ యువతకూ అక్కడి కొత్త ప్రభుత్వాధినేత ట్రంప్ మహాశయుడి జాతీయభావాల కారణంగా హెచ్-1 బి వీసాలమీద వివిధ నిర్బంధాలు అమలు దిశగా దృఢంగా అడుగులు పడుతున్నాయి కదా ఇప్పుడు! ఈ స్పీడు చూస్తుంటే నిన్నటి వరకు మకుటం లేని మహారాజాలం అనుకున్న మన ప్రవాస భారతీయులు రేపు డొనాల్డుగారి పుణ్యమా అని విదేశీయ 'జులాయి'ల్లాగా మారరు కదా కొంపదీసి? ఏమో చూడాలి మరి! ఏదేమైనా తిట్టో.. దీవనో.. వాడుకలో ఉన్న పదాలమీద ఆ కాలంనాటి సామాజిక పరిస్థితుల ప్రభావం తప్పకుండా ఉంటుందన్నది భాషాశాస్త్రవేత్తలు చెప్పే సిద్ధాంతం. ఆ వాదాన్ని బలపరిచే 'జులాయి'లాంటి పదాలింకెన్నున్నాయో మన తెలుగు పద సంపదలో! పరిశోధకులు తేల్చి చెపాల్సిన లోతైన అంశమిది. ఏమంటారూ? (డాక్టర్ బూదరాజు రాధాకృష్ణ గారి 'మాటల వాడుక.. వాడుక మాటలు' ఆధారంగా)

–కర్లపాలెం హనుమంతరావు

వెలుగొండకు తక్షణం రూ. 1500 కోట్లు ఇవ్వాలి



విజయవాడ, మేజర్‌న్యూస్‌ః ప్రకాశంజిల్లా కరువును నివారించే వెలుగొండ ప్రాజెక్టుకు తక్షణం రూ.1500 కోట్లు కేటాయించి వాటి నిర్మాణాన్ని పూర్తిచేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏపీ పీసీసీ అధికార ప్రతినిధి ఏలూరి రామచంద్రారెడ్డి డిమాండ్‌ చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నీటి కష్టాలతో అల్లాడుతున్న ప్రకాశంజిల్లా వాసులకు తాగు, సాగు నీరు సమస్య తీరుతుందన్నారు. కానీ ప్రభుత్వం చేపట్టిన వెలుగొండ ప్రాజెక్ట్‌ నిర్మాణ పనులు ఏళ్ల తరబడి సాగుతూనే ఉన్నాయని, వచ్చే వారే వస్తున్నారు, చెప్పిందే చెబుతున్నారు ఇప్పటికీ చుక్కనీరు వచ్చింది లేదని విమర్శించారు. ఈసారైనా రాష్ట్ర బడ్జెట్‌లో ప్రాజెక్ట్‌ కు తగినన్ని నిధులు కేటాయిస్తారని జిల్లా ప్రజలు ఎంతో ఆశతో ఉన్నారని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపులకొచ్చేసరికి మాత్రం మొహం చాటేస్తున్నారని ఏలూరి విమర్శించారు. వాస్తవానికి ఈ ప్రాజెక్ట్‌ నిర్మాణం మూడేళ్ళ కిందటే పూర్తికావలసి ఉన్నా ఇప్పటికి పూర్తికాలేదన్నారు. దీనికి కారణం ప్రతి ఏదాది బడ్జెట్లో తక్కువ కేటాయింపులు చేయడమేనని అర్థమవుతోంది. ఇదిలావుంటే 1996లో 980 కోట్ల అంచనా వ్యయంగా ఉన్న ప్రాజెక్టు విలువ 2018 నాటికి ఆర్‌ఆర్‌ ప్యాకేజీతో కలిపి 8వేలకోట్లకు కోట్లకు చేరింది. 2014 నాటికి 5 ప్రధాన కాలువలు 80% పూర్తి అయ్యాయి. 3 ఖాళీలు పూర్తి చేశారు. కాని నీటిని నది నుంచి అడవిని దాటి మైదానానికి తీసుకు రావలసిన సొరంగాల పనులు మాత్రం పూర్తి కాలేదు. దీనికి కారణం నిధులు కేటాయించకపోవడమేనని రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.



ఒప్పో నుంచి కె1 స్మార్ట్‌ ఫోన్‌



న్యూఢిల్లీ : మొబైల్స్‌ తయారీ సంస్థ ఒప్పో తన నూతన స్మార్ట్‌ ఫోన్‌ ఒప్పో కె1 ను ఈ నెల 6న విడుదల చేయనున్నది. ఇందులో 6.4 అంగుళాల భారీ డిస్‌ప్లేను ఏర్పాటు చేశారు. ఆక్టాకోర్‌ స్నాప్‌డ్రాగన్‌ 660 ప్రాసెసర్‌, 6 జీబీ ర్యామ్‌ను ఏర్పాటు చేసినందున ఫోన్‌ వేగంగా పని చేస్తుంది. ఈ ఫోన్‌లో వెనుక భాగంలో 16, 2 మెగాపిక్సల్‌ కెమెరాలు రెండు, ముందు భాగంలో 25 మెగాపిక్సల్‌ కెమెరాను ఏర్పాటు చేశారు. రూ. 20 వేల ధరకు ఈ ఫోన్‌ వినియోగదారులకు లభ్యం కానున్నది.

ఒప్పో కె1 ఫీచర్లు : 6.4 అంగుళాల పూర్తి హెచ్‌డీ ప్లస్‌ అమోలెడ్‌ డిస్‌ప్లే, 2340/1080 పిక్సు స్క్రీన్‌ రిజల్యూషన్‌, ఆక్టాకోర్‌ స్నాప్‌డ్రాగన్‌ 660 ప్రాసెసర్‌, 4/6 జీబీ ర్యామ్‌, 64 జీబీ స్టోరేజ్‌, 256 జీబీ ఎక్స్‌పాండబుల్‌ స్టోరేజ్‌, ఆండ్రాయిడ్‌ 8.1 ఓరియో, డ్యుయల్‌ సిమ్‌, 16, 2 మెగాపిక్సల్‌ డ్యుయల్‌ బ్యాక్‌ కెమెరాలు, 25 మెగాపిక్సల్‌ సెల్ఫీ కెమెరా, ఇన్‌ డిస్‌ప్లే ఫింగర్‌ ప్రింట్‌ సెన్సార్‌, డ్యుయ్లు 4జీ వీవోఎల్‌టీఈ, డ్యుయల్‌ బ్యాండ్‌ వైఫై, బ్లూటూత్‌ 5.0, 3600 ఎంఏహెచ్‌ బ్యాటరీ.

స్టీల్‌ వాడకంపై ప్రజల్లో అవగాహన

వినూత్నంగా సుగ్న టర్బోటీఎంటీ బార్‌



హైదరాబాద్‌, సూర్య ప్రధానప్రతినిధిః నిర్మాణ రంగం లో మెరుగైన పద్ధతుల్ని, భవన పటిష్టతకు నాణ్యమైన స్టీల్‌ ఎంపిక పై అవగాహన సదస్సులు నిర్వహి స్తున్నారు. ప్రముఖ ఉక్కు సంస్థ సుగ్న మెటల్స్‌ లిమిటెడ్‌ శుక్రవారంనాడు సదాశివపేట జై భవాని ట్రేడర్స్‌ మురళి ఆధ్వ ర్యంలో నిర్మాణ మేస్త్రీలు, కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా నుండి అనేక మంది మేస్త్రీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదికాలాల పాటు భవనం పటిష్టంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, స్టీల్‌ ఎంపిక దాని వాడకం, మేలైన నాణ్యమైన పటిష్టంగా ఉండే సుగ్న టర్బో టి ఎం.టి బార్‌ ల వాడకం వాటివల్ల నిర్మాణానికి ఉండే అదనపు లాభాల గురించి విచారించారు. అనంతరం మేస్త్రీ లందరికి సుగ్న టర్బో టి.ఎం.టి బార్‌ తో ఉన్న వెండి నాణాలను బహుకరించారు.. ఈ కార్యక్రమానికి సుగ్న మెటల్స్‌ సీనియర్‌ సెల్స్‌ మేనేజర్‌ వేణుకుమార్‌,ఎ సెల్స్‌ ఎగ్జిక్యూటివ్స్‌ నందకిషోర్‌,వేణు గోపాల్‌, నిరంజన్‌ పాల్గొన్నారు.

13న నిజామాబాద్‌లో అమిత్‌షా పర్యటన



హైదరాబాద్‌, మేజర్‌ న్యూస్‌: త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీని బలోపేతం చేసేందుకు ఆ పార్టీ జాతీ యాధ్య క్షుడు అమిత్‌ షా నిజామా బాద్‌లో పర్యటన చేయను న్నారు. ఈ మేరకు ఫిబ్రవ రి 13న నిజామా బాద్‌లో అమిత్‌ షా పర్యటిస్తారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్‌ మాధవ్‌ వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్టీని బలోపేతం చేయడం కోసం జాతీయ నాయకు లు రాష్ట్రంలో పర్యటిస్తారని, వచ్చే పార్లమెంట్‌ ఎన్నికల్లో బీజేపీ విజయ పతాకం ఎగురవేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలందరూ మోదీని మళ్లీ ప్రధానిగా చూడాలనుకుంటున్నారని అన్నారు. కేంద్ర బడ్జెట్‌ ప్రజలందరికీ ఆమోదయోగ్యమైందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి డబుల్‌ ధమాకా బడ్జెట్‌ వస్తుందని, మోదీకి ధీటైన నాయకుడు ఏ పార్టీలోనూ లేడని, మహాకూటమిలు మోదీని ఏంచేయలేవంటూ రామ్‌ మాధవ్‌ ధీమా వ్యక్తం చేశారు.

విభజన అన్యాయంపై చర్చించేందుకే సమావేశం




రాజమండ్రి, మేజర్‌న్యూస్‌ః రాష్ట్ర విభజన వల్ల నవ్యాంధ్రకు జరిగిన అన్యాయం దేశవ్యాప్తంగా తెలిసి, చర్చ జరగాలన్న ఉద్దేశంతోనే అన్నివర్గాలతో తాను విజయవాడలో సమావేశం ఏర్పాటు చేసినట్లు మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్‌ తెలిపారు. రాజమండ్రిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ విజయవాడలో నేను పెట్టిన సమావేశంపై కొందరికి అనుమానాలు ఉన్నాయని, అవేవీ నిజం కాదన్నారు.

విభజిస్తే ఏం జరుగుతుందో తెలియకుండానే విభజించారని, బిల్లును శాసన సభ తిరస్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. పార్లమెంటు సాక్షిగా జరిగిన తప్పును అంతా ముక్తకంఠంతో ఖండించాలని, మన గొంతు దేశవ్యాప్తంగా వినిపించాలన్నదే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

రాబర్ట్‌ వాద్రాకు తాత్కాలిక బెయిల్‌

- మనీ లాండరింగ్‌ కేసులో కోర్టు ఉత్తర్వు
- 16 వరకు అరెస్టు నుంచి మినహాయింపు
- విచారణకు హాజరవుతారన్న న్యాయవాది

న్యూఢిల్లీ : మనీ లాండరింగ్‌ కేసులో సోనియాగాంధీ అల్లుడు, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్‌ వాద్రాకు తాత్కాలిక ఊరట లభించింది. మనీ లాండరింగ్‌ కేసులో వాద్రాకు ఢిల్లీలోని పటియాలా న్యాయస్థానం మధ్యంతర బెయిల్‌ మంజూరు చేసింది. ఈ నెల 16 వంకు వాద్రాను అరెస్టు చేయకుండా ఈ మధ్యంతర బెయిల్‌ మంజూరు చేసింది. అయితే, ఈడీ దర్యాప్తు ఎప్పుడు అవసరమైనా సహకరించాల్సి ఉంటుందని కోర్టు వాద్రాకు స్పష్టం చేసింది. వాద్రా తరఫు న్యాయవాది కోర్టులో వాదిస్తూ, ఆయనను ఈ నెల 16 వరకు అరెస్టు చేయకూడదని, తదుపరి ఆయనే ఈడీ విచారణకు హాజరవుతారని విన్నవించారు. కాగా, ఎన్నికలు దగ్గరపడుతుండటంతో తన క్లయింట్‌పై రాజకీయ ప్రతీకారానికి ప్రత్యర్థులు ప్రయత్నిస్తున్నారని వాద్రా తరఫు న్యాయవాది కేటీ తులసి మీడియాకు తెలిపారు. రాజస్థాన్‌ హైకోర్టు ఇప్పటికే వాద్రాకు ఇన్‌టెరిమ్‌ రిలీఫ్‌ ఇచ్చిందని, ఆయనకు సంబంధించిన బ్యాంకు అకౌంట్లు, స్థలాల వివరాలను కూడా గతంలోనే కోర్టుకు సమర్పించామని చెప్పారు. ఈడీ దాఖలు చేసిన మనీ లాండరింగ్‌ కేసులో ముందస్తు బెయిలు కోరుతూ రాబర్ట్‌ వాద్రా శుక్రవారం కోర్టును ఆశ్రయించారు. తాను చట్టాన్ని గౌరవించే పౌరుడినని, తప్పుడు ప్రాసిక్యూషన్‌కు తనను టార్గెట్‌ చేస్తున్నారని ఆయన కోర్టుకు విన్నవించారు. లండన్‌కు చెందిన ఒక (1.9 మిలియన్‌ పౌండ్ల) స్థిరాస్తి వ్యవహారంలో అవకతవకలకు పాల్పడ్డారని వాద్రాపై ఈడీ మనీ లాండరింగ్‌ కేసు నమోదు చేసింది. ఇటీవలే వాద్రా భార్య ప్రియాంక గాంధీ తూర్పు ఉత్తర ప్రదేశ్‌ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ సహా పలువురు నేతల కీలక నియోజకవర్గాలు ఆమె పార్టీ బాధ్యతలు చూస్తున్న వాటిలో ఉన్నాయి. వాద్రాకు అత్యంత సన్నిహితుడు మనోజ్‌ అరోరా, మరో నిందితుడు ఈ కేసులో ఇది వరకే ముందస్తు బెయిల్‌ పొందారు. ఈ కేసులో అరోరాను ప్రధాన నిందితుడిగా విచారణ అధికారులు పేర్కొంటున్నారు. వాద్రాకు సంబంధించిన విదేశీ ఆస్తుల వ్యవహారంలో అతని ప్రమేయం ఉన్నట్లు చెబుతున్నారు. ఈ కేసుపై గతంలో వాద్రా స్పందిస్తూ, కాంగ్రెస్‌ పార్టీని, తనను ఇరుకున పెట్టాలనే ఉద్దేశంతోనే ప్రధాని నరేంద్ర మోడీ ఈ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు.



రైతులను గుర్తించండి : నీతీ ఆయోగ్‌



న్యూఢిల్లీ : చిన్న, సన్నకారు రైతులను గుర్తించాలని నీతీ ఆయోగ్‌ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతులకు సంవత్సరానికి రూ. 6,000 ఆదాయ మద్దతు పథకాన్ని ప్రకటించిన సంగతి విదితమే. దీనిలో భాగంగా తొలి విడత రూ. 2,000ను మార్చి నెలాఖరుకు చెల్లించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దీని కోసం ప్రభుత్వం రూ. 20 వేల కోట్లు కేటాయించింది. 12 కోట్ల మంది రైతులకు ఈ సొమ్ము అందబోతున్నది. నీతీ ఆయోగ్‌ ఉపాధ్యక్షుడు రాజీవ్‌ కుమార్‌ శనివారం ఒక వార్తా సంస్థతో మాట్లాడుతూ, రైతులకు ఈ పథకాన్ని అమలు చేయడంలో ఎటువంటి ఇబ్బందులూ ఉండబోవని చెప్పారు. ఈశాన్య రాష్ట్రాల్లో మాత్రం కాస్త ఆలస్యం అయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. బడ్జెట్‌ ప్రతిపాదనలను అమలు చేసేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ కృషి చేస్తున్నట్లు రాజీవ్‌ కుమార్‌ తెలిపారు. ఉద్యమ ప్రాతిపదికపై ఇది అమలు జరుగుతుందని ఆయన చెప్పారు. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల వ్యవసాయ మంత్రిత్వశాఖల కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులకు కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి లేఖలు రాసినట్లు ఆయన తెలిపారు. చిన్న, సన్నకారు రైతులను గుర్తించి, వారి పేర్లు, ఇతర వివరాలతో కూడిన జాబితాను సిద్ధం చేయాలని ఈ లేఖల్లో కోరినట్లు రాజీవ్‌ కుమార్‌ తెలియజేశారు.


రూ. లక్ష కోట్లు దాటిన జీఎస్‌టీ



న్యూఢిల్లీ : ఈ సంవత్సరం జనవరిలో వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) వసూళ్లు లక్ష కోట్ల రూపాయలు దాటాయి. 2018 డిసెంబర్‌లో జీఎస్‌టీ వసూళ్లు రూ. 94725 కోట్లుగా ఉండగా ఈ జనవరిలో ఇవి రూ. 1.02 లక్షల కోట్లకు పెరిగాయి. 2018 జనవరిలో వసూలైన రూ. 89825 కోట్ల జీఎస్‌టీతో పోలిస్తే ఇది 14 శాతం అధికం. ఇక ఈ ఏడాది జనవరి 31 నాటికి రిటర్న్‌లు దాఖలు చేసిన వారి సంఖ్య 73.3 లక్షలకు చేరింది. 2019 జనవరిలో జీఎస్‌టీ వసూళ్లు రూ. 102503 కోట్లుగా ఉన్నాయి. ఇందులో కేంద్ర జీఎస్‌టీ రూ. 17763 కోట్లు కాగా, రాష్ట్ర జీఎస్‌టీ రూ. 24826 కోట్లు, ఇంటిగ్రేటెడ్‌ జీఎస్‌టీ రూ. 51225 కోట్లు, సెస్‌ రూ. 8690 కోట్లుగా ఉంది అని ఆర్థిక శాఖ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించింది. 2017 జూలై 1న జీఎస్‌టీ అమలులోకి వచ్చిన తరువాత వసూళ్లు రూ. లక్ష కోట్ల మైలురాయిని దాటడం ఇది మూడవ సారి. గత సంవ త్సరం ఏప్రిల్‌, అక్టోబర్‌లో నూ వసూళ్లు లక్ష కోట్ల రూపా యలు దాటాయి. 2018 ఏప్రిల్‌లో జీఎస్‌టీ వసూళ్లు రూ. 1.03 లక్షల కోట్లుగా ఉండగా, అక్టోబర్‌లో రూ. 100710 కోట్లు జీఎస్‌టీ కింద వసూలయ్యాయి. కాగా, ఏప్రిల్‌ తరువాత అత్యధిక జీఎస్‌టీ వసూలు కావడం మళ్లీ ఇప్పుడే.

ఆడపడుచులతో జనసేన పార్టీ కమిటీలు

అమరావతి,సూర్యబ్యూరో: భారతదేశ రాజకీయాలలో జవాబుదారీతనం తీసుకురావాలిఈ దేశ రాజకీయాలు అభివృద్ధి కాముకులైన మేధావులతో నిండి ఉండాలి లాభాపేక్షలేని రాజకీయాలు దేశ యవనికపై నడయాడాలి..యువత దేశ రాజకీయాల్లో బలమైన పాత్ర పోషించాలి బడుగు వర్గాలకు సముచిత రాజకీయ ఫలాలు దక్కాలి మహిళాశక్తికి రాజకీయ సాధికారిత అందించాలన్న తలంపుతో రెండు దశాబ్దాలుగా తన ఆలోచనలకు ఒక రూపాన్ని ఇస్తూ తీర్చిదిద్దిన జనసేన పార్టీ కమిటీలను జనసేన అధ్యక్షుడుపవన్‌ కళ్యాణ్‌ శుక్రవారం ఆవిష్కరించారు. సమకాలీన రాజకీయ పార్టీల కమిటీ నిర్మాణాలకు భిన్నంగా,భవిష్యత్తు భారతావని అవసరాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ కమిటీలకు పవన్‌ కళ్యాణ్‌ రూపకల్పన చేశారు. పార్టీ అధ్యక్షుని నేతృత్వంలో పార్టీ కేంద్ర కమిటీ పనిచేస్తుంది. ఈ కేంద్ర కమిటీతో పాటు ప్రెసిడెంట్‌ జనరల్‌ అడ్మినిస్ట్రేషన్‌ డివిజన్‌ ను ఏర్పాటు చేశారు. ఇందులో అనేక ప్రజాపయోగ కౌన్సిల్స్‌, కమిటీలను ఏర్పాటు చేశారు. వీటిలో సుమారుగా 22 కమిటీలలో మహిళలకు తొలివిడతగా చోటు కల్పించారు. తొలుత ఆడపడుచులతో కమిటీలు ఏర్పాటుచేయడం శుభప్రదంగా భావించిన పవన్‌ కళ్యాణ్‌ గత కొన్ని రోజులుగా ప్రస్తుతం ప్రకటిస్తున్న కమిటీలకు స్వయంగా రూపకల్పన చేస్తూ వస్తున్నారు. ఈ కమిటీలలో స్థానం దక్కించున్న ప్రతి ఒక్కరు ఆయనకు సుపరిచితులే. వారి శక్తి సామర్థ్యాలపై ఆయనకు పూర్తి అవగాహన వుంది. గత నాలుగు సంవత్సరాలుగా పార్టీకి వీరంతా సేవలందిస్తున్నారు. మరి కొందరు మహిళ సీనియర్‌ నాయకులకు వారి అనుభవం, సామర్థ్యాన్ని బట్టి ఏ కమిటీలో ఎటువంటి పదవి ఇవ్వాలనే దానిపై కసరత్తు జరుగుతోంది. త్వరలోనే వారికి కూడా మాలి జాబితాలో సముచిత స్థానాలు లభిస్తాయి. మహిళలతో ఉన్న కమిటీల తొలి జాబితాకు రూపకల్పన చేయడం తనకు ఆనందాన్ని కలిగించిందనిశ్రీ పవన్‌ కళ్యాణ్‌ అన్నారు. ఈ కమిటీలలో వున్నవారు ఎంతో ప్రభావశీలురని కొన్ని ఉదాహరణలను చెప్పారు. విమెన్‌ వింగ్‌ వీరమహిళ కు ఛైర్మెన్‌ గా నియమించిన కర్నూలు కు చెందిన జవ్వాజి రేఖ ఆడిటర్‌ గా పనిచేస్తూ పార్టీకి విలువయిన సేవలందిస్తున్నారు. కార్యాకర్తలకోసం ఆర్ధరాత్రి సైతం పోలీస్‌ స్టేషన్‌ కు వెళ్ళడానికి కూడా వెనుకాడరు. వైస్‌ ఛైర్మన్లుగా భీమవరానికి చెందిన సింధూరి కవిత –క్షత్రియ, షేక్‌ జరీనా – ముస్లిం–నరసరావుపేట, నూతాటి ప్రియా సౌజన్య కాపు రాజమండ్రి జి.శ్రీవాణి ఓసీ– హైదరాబాద్‌ నియమితులయ్యారు. ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకు రావడానికి వీరు నిత్యం శ్రమిస్తూనే వుంటారు.



సోమిరెడ్డికి కమిషన్ల మీదే ధ్యాస



నెల్లూరు, మేజర్‌న్యూస్‌ః దేగపూడిబండేపల్లి లింక్‌ కెనాల్‌ విషయంలో మంత్రి సోమిరెడ్డికి రైతుల శ్రేయస్సు కన్నా కమిషన్ల మీద ధ్యాస ఎక్కువగా కనిపిస్తుందని సర్వేపల్లి ఎమ్మెల్యే, వైసీపీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. స్థానిక మండల పరిషత్‌ సమావేశ మందిరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బ్రాంచ్‌ కెనాల్‌ కింద 12,500 ఎకరాలు సాగవుతుందని, అది ఎండిపోయే పరిస్థితిలో ఉండడంతో వెంటనే నీళ్లందించి కాపాడాలంటే రూ.30 కోట్ల కాంట్రాక్టును నామినేషన్‌ పద్ధతిలో మెగా కంపెనీకి ఇస్తే వారు వెంటనే పనులు పూర్తి చేసి సాగునీరు అందిస్తారని చీఫ్‌ ఇంజినీర్‌ చేత ప్రభుత్వానికి ఉత్తరం రాయించారని తెలిపారు. వాస్తవానికి ప్రస్తుతం బండేపల్లి బ్రాంచ్‌ కెనాల్‌ పరిధిలో సెంటు భూమిలో కూడా పంటలు సాగు చేయడం లేదని పేర్కొన్నారు. నామినేషన్‌పై పని ఇచ్చేందుకు ఒప్పుకోకుండా ప్రభుత్వం తిప్పి పంపిందన్నారు. అనుకూలమైన కాంట్రాక్టర్‌కు ఇచ్చేందుకు ఆన్‌లైన్‌లో బ్యాంక్‌ గ్యారెంటీ తీసుకోకుండా ఆ ఆప్షన్‌ను ఎత్తేశారని తెలిపారు. మొదట 28 తేదీకి టెండర్‌ పిలిస్తే అనుకూలమైన కాంట్రాక్టర్‌ దొర కకపోవడంతో దాన్ని రద్దు చేయించి రెండో తేదీకి మార్పించా రని తెలిపారు. ఓ వైపు ఆలస్య మయిపోతుందంటూనే 28వ తేదీ నుంచి రెండో తేదీకి ఎందుకు మార్పించారనిప్రశ్నించారు. నాలు గున్నరేళ్లు పూర్తయ్యాక ప్రారంభో త్సవం చేయాల్సిన సమయంలో శిలాఫలకాలు వేయడానికి సిగ్గుండాలన్నారు. రెండో తేదీ ఇరిగేషన్‌ ఎస్సీని కలిసి లింక్‌ కాలువ పను లు వెంటనే ప్రాంభించకుంటే దాని పర్యవసనాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని చెబుతామన్నారు. మళ్లీ పనులు వాయిదా వేస్తే ఎస్సీ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగుతామన్నారు. ఇప్పుడు చేయక పోతే తాము అధికారంలోకి వచ్చిన ఏడాది లోపు కాలువ పూర్తి చేసి సాగునీరు అందిస్తామని మరోమారు స్పష్టం చేశారు.

కేంద్రం వోటాన్‌ అకౌంట్‌ బడ్జెట్‌పై సుప్రీం కోర్టులో పిల్‌ దాఖలు

న్యూఢిల్లీ : కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఎన్నికల ముందు అట్టహాసంగా ప్రవేశపెట్టిన వోట్‌ ఆన్‌ అకౌంట్‌ బడ్జెట్‌పై ప్రతిపక్షాల నుంచే కాక ఇతరుల నుంచి కూడా విమర్శలు ప్రారంభమయ్యాయి. బడ్జెట్‌పై మనోహర్‌ లాల్‌ శర్మ అనే న్యాయవాది సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్‌) దాఖలు చేశారు. రాజ్యాంగ నిబంధనకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరించిందని పిటిషనర్‌ పేర్కొన్నారు. అసలు రాజ్యాంగంలో తాత్కాలిక బడ్జెట్‌ అన్న ప్రస్తావనే లేదని పిటిషనర్‌ అన్నారు. అటువంటప్పుడు తాత్కాలిక బడ్జెట్‌ ఎలా ప్రవేశపెడతారని ఆయన ప్రశ్నించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని ఆయన పేర్కొన్నారు.

కొత్త ఫీచర్లతో హువేయి ఫోల్డబుల్‌ 5జీ ఫోన్‌



మాడ్రిడ్‌ : తమ వినియోగ దారులను ఆకట్టుకునేందుకు చైనాకు చెందిన ప్రముఖ మొబైల్‌ తయారీ సంస్థ హువే యి మరో కొత్త ఫోన్‌ విడుదల చేయనున్నది. ఈ నెల 24న బార్సిలోనా వేదికగా జరగను న్న ఎండబ్ల్యూసీ 2019 సదస్సు లో హువేయి ఫోల్డబుల్‌ 5జీ స్మార్ట్‌ ఫోన్‌ ప్రవేశపెట్టనున్నట్లు కంపెనీ తెలియజేసింది. 7.2 అంగుళాల డిస్‌ప్లే గల ఈ ఫోల్డబుల్‌ 5జీ ఫోన్‌ను దాదాపు 30 వేల యూనిట్ల మేర ఉత్పత్తి చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. 980 ఎస్వోసీ, ఫోన్‌ ఫీచర్‌ 5000 మోడరన్‌ ఉంటుంది. 24న మధ్యాహ్నం 2 గంటల నుంచి 6.30 గంటల వరకు ఈ ఫోన్‌ అందుబాటులో ఉంటుంది.

బడ్జెట్‌ ప్రవేశపెట్టి రికార్డులకెక్కిన పీయూష్‌ గోయల్‌



న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పీయూష్‌ గోయల్‌ రికార్డులకు ఎక్కారు. లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తొలి చార్టర్డ్‌ అకౌంటెంట్‌ (సీఏ)గా గోయల్‌ చరిత్ర సృష్టించారు. 54 సంవత్సరాల గోయల్‌ ప్రధాని నరేంద్ర మోడీ కేబినెట్‌లో కార్పొరేట్‌ వ్యవహారాలు, రైల్వే, బొగ్గు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్నారు. ఆర్థిక శాఖ మంత్రి అరుణ్‌ జైట్లీ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం వెళ్లడంతో గోయల్‌ తాత్కాలికంగా ఆర్థిక శాఖ బాధ్యతలు తీసుకున్నారు. సీఏలో అఖిల భారత స్థాయిలో సెకండ్‌ ర్యాంకర్‌ అయిన గోయల్‌ ముంబయి యూనివర్సిటీలో లా చదువుతున్నప్పుడు సెకండ్‌ ర్యాంకర్‌గా నిలిచారు. ఇన్వెస్ట్‌మెంట్‌ బ్యాంకర్‌ కూడా అయిన గోయల్‌ భారతీయ స్టేట్‌ బ్యాంక్‌, బ్యాంక్‌ ఆఫ్‌ బరోడాలకు సేవలు అందించారు.

శాంసంగ్‌ గెలాక్సీ ఎస్‌10ఇ ఫోటోలు, ఫీచర్లు లీక్‌



న్యూఢిల్లీ : శాంసంగ్‌ గెలాక్సీ ఎస్‌ 10లోని అతి చవకైన వేరియంట్‌ అయిన గెలాక్సీ ఎస్‌10ఇ స్మార్ట్‌ ఫోన్‌ ఫోటోలు, ఫీచర్లు లీక్‌ అయ్యాయి. శాంసంగ్‌ ఈ నెలలోనే ఎస్‌10 సీరీస్‌ను విడుదల చేయాలని భావిస్తుండగా అంతలోనే ఈ ఫోటోలు లీకై ఫీచర్లు బయటకు వచ్చేశాయి. లీకైన ఫోటోలను బట్టి ఎస్‌10ఇ వేరియంట్‌లో ఇన్ఫినిటీ–0 డిస్‌ప్లే ప్యానల్‌, డ్యూయల్‌ రియర్‌ కెమెరా సెటప్‌, ఫింగర్‌ ప్రింట్‌ స్కానర్‌ తదితర ఫీచర్లు ఉన్నట్లు తెలుస్తోంది. జర్మనీకి చెందిన విన్‌ ఫ్యూచర్‌ ఈ ఫోటోలను లీక్‌ చేసింది. ఫోన్‌ కుడి వైపు పంచ్‌ హోల్‌ కెమెరా, వెనుక వైపు అడ్డంగా డ్యూయల్‌ కెమెరా ఉన్నట్లు తెలుస్తోంది. 6జీబీ ర్యామ్‌, 128 జీబీ స్టోరేజీ ఆప్షన్‌, 3100 ఎంఏహెచ్‌ బ్యాటరీ కలిగిన ఈ ఫోన్‌ కానరీ యెల్లో, ప్రిస్మ్‌ బ్లాక్‌, ప్రిస్మ్‌ గ్రీన్‌, పెర్ల్‌ వైట్‌ రంగుల్లో రానున్నది. ధర దాదాపు రూ. 61200 ఉండే అవకాశం ఉంది.


నోకియా 8.1 6 జీబీ ర్యామ్‌ వేరియెంట్‌ విడుదల



న్యూఢిల్లీ : హెచ్‌ఎండీ గ్లోబల్‌ తన నోకియా 8.1 స్మార్ట్‌ ఫోన్‌కు గాను 6జీబీ ర్యామ్‌, 128 జీబీ స్టోరేజ్‌ వేరియెంట్‌ను తాజాగా భారత మార్కెట్‌లో విడుదల చేసింది. రూ. 29999 ధరకు ఈ ఫోన్‌ వినియోగదారులకు బ్లూ/సిల్వర్‌, ఐర్న్‌/స్టీల్‌ కలర్‌ ఆప్షన్‌లలో లభిస్తున్నది. నోకియా 8.1 ఫీచర్లు : 6.18 అంగుళాల పూర్తి హెచ్‌డీ ప్లస్‌ డిస్‌ప్లే, 2246/1080 పిక్సల్స్‌ స్క్రీన్‌ రిజల్యూషన్‌, ఆక్టాకోర్‌ స్నాప్‌డ్రాగన్‌ 710 ప్రాసెసర్‌, 4/6 జీబీ ర్యామ్‌, 64/128 జీబీ స్టోరేజ్‌, 400 జీబీ ఎక్స్‌పాండబుల్‌ స్టోరేజ్‌, హైబ్రిడ్‌ డ్యుయల్‌ సిమ్‌, ఆండ్రాయిడ్‌ 9.0, 12, 13 మెగాపిక్సల్‌ డ్యుయల్‌ బ్యాక్‌ కెమెరాలు, 20 మెగాపిక్సల్‌ సెల్ఫీ కెమెరా, ఫింగర్‌ ప్రింట్‌ సెన్సార్‌, డ్యుయల్‌ 4జీ వీవోఎల్‌టీఈ, డ్యుయల్‌ బ్యాండ్‌ వైఫై, బ్లూటూత్‌ 5.0, యూఎస్‌బీ టైప్‌ సి, 3500 ఎంఏహెచ్‌ బ్యాటరీ, ఫాస్ట్‌ చార్జింగ్‌.

ఎన్టీఆర్ ట్రస్ట్ భవిష్యత్తులో పెద్ద వ్యవస్థగా మారబోతోంది

హైదరాబాద్,సూర్యబ్యూరో: ఎన్టీఆర్ ట్రస్ట్ భవిష్యత్తులో పెద్ద వ్యవస్థగా మారబోతుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మోడల్ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమానికి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు,ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి,ఏపీ పంచాయితీరాజ్,ఐటీ శాఖమంత్రి నాంాలోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్బంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ భవిష్యత్తులో పెద్ద వ్యవస్థగా మారబోతుందని ఆయన అన్నారు. హెరిటేజ్ సంస్థను భువనేశ్వరి పాతికేళ్ళ విజయవంతంగా నడిపారు. ఏదైనా పని అనుకుంటే ఫలితం వచ్చే వరకుకష్టపడి పనిచేసే తత్వం భువనేశ్వరిది అన్నారు. హెరిటేజ్‌ను 1991లో నేనే ఏర్పాటు చేశాను. రెవిన్యూ,ఆర్థిక మంత్రి అయ్యాక పూర్తి బాధ్యతలు భువనేశ్వరికి అప్పగించానన్నారు. నీతి నిజాయితీతో కష్టపడితే మంచి ఫలితాలొస్తాయనటానికి భువనేశ్వరే ఉదాహరణ అన్నారు. చదువు జీవితాలను మార్చుతోంది, పిల్లలకు తల్లిదండ్రులు ఎంత మంచి చదువు ఇస్తారనేదే ముఖ్యం అన్నారు. రాజకీయ నాయకుల ఇళ్లల్లో పిల్లలు పెద్దగా చదవరు,కానీ మాకుటుంబం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది అన్నారు. లోకేష్,బ్రాహ్మణిలు స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీలకు వెళ్లి చదివారంటే ఆఘనత భువనేశ్వరిది. గతంలో ఇదే కాంపౌండ్‌లో పొలిటికల్ క్లాసులు నిర్వహించాం. మంచి నాయకులను తయారు చేయాలన్న ఉద్దేశంతోనే ఎన్టీఆర్ గండిపేటలో నాయకులకు అవగాహన క్లాసులు నిర్వహిచారు.పేదలకు రెసిడెన్సియల్ పాఠశాలను తీసుకొచ్చిన దేశంలోనే మొదటి వ్యక్తి ఎన్టీఆర్.నేను నిత్య విద్యార్థిని కిత్త విషయాలు నేర్చుకుంటాను కాబట్టే మంచి షలితాలు సాధించాను. తెలుగు జాతి భవిష్యత్తు కోసం సైబరాబాద్ సిటీని నేనే నిర్మించాను. ఒకప్పుడు మారుమూల గ్రామైన గండిపేట భూములు కోట్లు పలుకుతున్నాయాని తెలిపారు.పార్టీ కోసం పనిచేసే వారి పిల్లల కోసం ఎన్టీఆర్ స్కూల్‌నుర్పాటుచేశామన్నారు. ప్రస్తుతం విద్యార్థులు కూడా చదువుకునే అవకాశం ఎన్టీఆర్‌ట్రస్ట్ ఇస్తోందన్నారు.ఎన్టీఆర్ మోడల్ స్కూల్స్‌ను భువనేశ్వరి భవిష్యత్తులో బూనివర్సిటీ స్థాయికి తీసుకెళ్తారన్న నమ్మకం ఉంది.



మొదటి పేజీ తరువాయి

ఏపి హైకోర్టు నేడు ప్రారంభం

2480 చదరపు అడుగుల విస్తీర్ణంలో సువిశాలంగా తీర్చిదిద్దారు. ఇందులో మొత్తం 23 కోర్టు హాళ్లు, వాటికి అనుబంధ కార్యాలయాలు, అడ్వకేట్ జనరల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, నాయవాదుల అసోషియేషన్ హాలు, మహిళలకు ప్రత్యేకంగా అసోషియేషన్ హాలు, అడ్వకేట్ చాంబర్, వివాద పరిష్కార కేంద్రాలు, లైబ్రరీతోపాటు, కోర్టుకు అవసరమైన అన్నీ సదుపాయాలు సమకూర్చారు. జుడీషియల్ కాంప్లెక్స్ ను జుడీషియల్ బంగ్లాలు, ఇతర జుడీషియల్ విభాగాలు, గవర్నమెంట్ కాంప్లెక్స్, సెంట్రల్ పార్కుకు కూతవేటు దూరంలో నిర్మించారు. జుడీషియల్ కాంప్లెక్స్ ను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించారు. న్యాయ నిపుణులు, కోర్టు సిబ్బంది మంచి వాతావరణంలో పనిచేసుకోవడానికి అనువైన వసతులన్నీ ఇందులో కల్పించారు. న్యాయమూర్తులు, సిబ్బంది, కక్షిదారులకు రక్షణ విషయంలోనూ ప్రత్యేక పత్యేక శ్రద్ధ తీసుకున్నారు. కోర్టులో వీఐపీలతో సహా అందరూ సులభంగా రాకపోకలు సాగించేందుకు రెండు మార్గాలను సిద్ధం చేశారు. న్యాయ మూర్తులకు ప్రత్యేక మార్గం సిద్దం చేశారు. ఉత్తరంవైపు మార్గంలో సాధారణ ప్రజలు, తూర్పు ద్వారం న్యాయ మూర్తులకు, దక్షిణ, పడమర వైపు ద్వారాలు సిబ్బంది, న్యాయవాదులకు ప్రత్యేకంగా కేటాయించారు. ఇక్కడికి వచ్చే వారికి సాధారణంగా అవసరం అయ్యే బ్యాంకు, ఫస్ట్ ఎయిడ్ పోస్టాపీసు కూడా ఏర్పాటు చేశారు. మొదటి, రెండవ అంతస్థుల్లో కోర్టు గదులు, వాటికి అనుబంధంగా న్యాయమూర్తి కార్యాలయాలు ఉంటాయి. కనీసం రాజధాని కూడా చూపకుండా అసంబద్ధంగా రాష్ట్రాన్న విడగొట్టినా ఎక్కడా అధైర్యపడకుండా ఏపీ ముఖ్యమంత్రి మొక్కవోని ధైర్యంతో రాజధానికోసం ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా రైతుల వద్ద నుంచి 33,000 ఎకరాల భూమి సేకరించి ప్రపంచ దేశాల ద ష్టిని ఆకర్షించారు. కేంద్రం సహకరించకపోయినా ప్రపంచ స్థాయిలో రాజధాని ఉండాలని భావితరాలు చెప్పుకునేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి కషి చేస్తున్నారు. 217 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అమరావతి రాజధాని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాజధానిలో అన్నీ రంగాలకు అనుకూలంగా ఉండేలా, 9 థీమ్ నగరాలను డిజైన్ చేశారు. ఇందులో జస్టిస్ సిటీ ఒకటి. 3,307 ఎకరాల్లో ఈ జస్టిస్ సిటీ రానుంది. జస్టిస్ సిటీని రెండున్నర లక్షల మంది జనాభా, లక్ష మంది ఉద్యోగుల నివాసానికి అనుగుణంగా నిర్మిస్తున్నారు. కాన్ బెర్రా, బార్సిలోనా జస్టిస్ సిటీ,కౌలాలంపూర్ మోడల్ లో మన రాజధానిలో జస్టిస్ సిటీ రానుంది. ఈ జస్టిస్ సిటీలో నాలుగు విభాగాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. న్యాయ వ్యవస్థ, అర్బిట్రేషన్, మీడియేషన్ కేంద్రాలు, న్యాయ విద్య, ప్రయివేట్ న్యాయ సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఇప్పటికే న్యాయ నగరంలో రూ.819 కోట్ల వ్యయంతో 12.2 లక్షల అడుగు చదరపు అడుగుల విస్తీర్ణంలో హైకోర్టు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం నిర్మించిన జుడీషియల్ కాంప్లెక్స్, హైకోర్టు నిర్మాణం పూర్తి అయ్యే వరకు ఇందులో కార్యకలాపాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.్ఠ




శ్రీ వెంకటేశ్వరుడు ఊరుకోడు



తిరుపతి,సూర్యబ్యూరో: తిరుపతి కేంద్రంగా పనిచేస్తూ, రాయలసీమలో ప్రజలకు సేవ చేస్తానంటూ, ఇటీవలి కాలంలో పలుమార్లు వ్యాఖ్యానించడం ద్వారా, తనకు రాజకీయాల్లోకి రావాలన్న కోరిక ఉందని చెప్పకనే చెబుతున్న మంచు మనోజ్, ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీని టార్గెట్ చేసుకుని చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అయ్యాయి. తన ట్విట్టర్ ఖాతాలో ఆయన ఓ ట్వీట్ పెడుతూ, తిరుమలలో కొలువైన శ్రీ వెంకటేశ్వరుడు మోదీని క్షమించడని అన్నారు. మీకు మా అవసరం ఉన్న సమయంలో మీకు అండగా నిలిచాము. మీరు చేస్తున్న పోరాటంలో మీ వెంటే నిలిచాం. నాలుగేళ్లు మీకు మద్దతిచ్చాం. హామీలను నెరవేరుస్తారని చూశాం. రాష్ట్రానికి ఇస్తామన్న ప్రత్యేక హోదా కాదు కదా కనీసం మీలో కృతజ్ఞతాభావం కూడా లేకపోయింది. మా డిమాండ్ ను గుర్తించి ఇప్పటికైనా ఏపీకి ప్రత్యేక హోదాను ఇవ్వండి. లేకుంటే, మీరు ఎవరి సన్నిధిలో అయితే ఆ ప్రమాణం చేశారో, ఆ బాలాజీ ఆగ్రహానికి గురికాక తప్పదు అని ఘాటు ట్వీట్ పెట్టారు.

చంద్రబాబు పిచ్చి పీక్స్‌కు చేరినట్టుంది

బీజేపీ నేత జీవీఎల్ నరసింహారావు మండిపాటు




అమరావతి,సూర్యబ్యూరో: నిండు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవర్తించిన తీరుపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీఎల్ నరసింహారావు తీవ్రంగా మండిపడ్డారు. అసెంబ్లీలో బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజుతో చంద్రబాబు ప్రవర్తించిన తీరు సరికాదని, ఆయన ప్రవర్తన చూస్తే పిచ్చి పీక్స్ చేరినట్టు తెలుస్తోందని జీవీఎల్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. మహా ఫ్రస్టేషన్‌లో ఉన్న సీఎం అసెంబ్లీ రౌడీలాగా ప్రవర్తించారని ధ్వజమెత్తారు. సీఎం తీరుపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇవ్వాలని యోచిస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

పార్లమెంట్‌లో బి.సి. బిల్లు పెట్టాలి

అగ్రకులాలకు ఒకే రోజులో బిల్లు పెట్టి ఆఘ-మేఘాల మీద 10 శాతం రిజర్వేషన్లు పెట్టారు. కాని బి.సి లకు చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టాలని గత30 సం.రాలుగా పోరాడుతున్నా ఇంతవరకు ఏ రాజకీయ పార్టీ పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ దేశంలో బి.సి లను బిచ్చగాళ్ళను చేశారని విమర్శించారు. బి.సిలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండ గొర్రెలు బర్రెలు పందులు పెన్షన్లు ఇచ్చి ఓట్లు వేయించుకొని బి.సిలను శాశ్వత బిచ్చగాళ్ళను చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ రచన సమయంలోనే బి.సిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాలలో రిజర్వేషన్లు పెడితే ఎంతో ప్రగతి జరిగేది. కులతత్వం కనీస స్థాయికి వచ్చేది. బి.సిలకు అన్ని రంగాలాలో అన్యాయం జరిగింది.

రాజకీయ రంగంలో బి.సి ల ప్రతినిత్యం 14 శాతం దాటలేదని కేంద్ర ప్రభుత్వం ఇటివల సేకరించిన గణాంకాల ద్వార తెలిది. కేంద్ర మంత్రి వర్గంలో రాష్ట్ర మంత్రి వర్గంలో, లోక్ సభ, రాజ్య సభ, రాష్ట్ర అసెంబ్లీ లు, కౌన్సిల్సు లో 71 సంవత్సరాల బి.సి ల ప్రాతినిధ్యం సర్వే చేసి లెక్కించగా, 14 శాతం దాటలేదంటే బి.సి లకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుంది. బి.సి లకు రాజకీయంగా అన్యాయం జరుగుతుందని గణాంకాలు తెలుపుతున్నాయి. దేశంలోని 29 రాష్ట్రాలలోని 16 రాష్ట్రాల నుండి ఒక్క బి.సి. పార్లమెంట్ సభ్యులు లేరు.అలాగే 545 లోక్ సభ సభ్యులలో బి.సి లు కేవలం 96 మంది మాత్రమే. ప్రజాస్వామ్య స్ఫూర్తి ఎక్కడ కనిపిస్తుంది. తెలంగాణ లో 119 , లు ఉంటే బి.సి లు కేవలం 22 మంది మాత్రమే ఉన్నారు. ఆంధ్రలో 175 మందిలో బి సి లు 33 మంది మాత్రమే ఉన్నారు. తెలంగాణ రాష్టంలో 31 జిల్లాలు ఉండగా 20 జిల్లాల నుంచి ఒక్క బి.సి శాసనసభ్యులు లేరు. రాష్ట్రంలో 112 బి సి కులాలు ఉండగా 104కులాలు ఇంతవరకు అసెంబ్లీ గడప తొక్కలేదు. ఇంత తక్కువ ప్రాతినిధ్యం చూస్తే ఇదెలా ప్రజస్వామ్యమవుతుంది. 52 శాతం జనాభా గల బి.సి లకు ప్రాతినిధ్యం ఏది? బి.సిలు ఓట్లు వేయడానికేనా. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారింది. డబ్బుల ప్రభావం ఎన్నికల మీద విపరీతంగా వుంది. ఇలాంటి పరిస్తితులలో డబ్బులు లేని బి.సి లు ఎన్నికలలో గెలవలేరు.

ఇటివల కేంద్ర ప్రభుత్వం జరిపిన ఉద్యోగుల సర్వేలో బిసి లు 9 శాతం, అగ్రకులాలు 68 శాతం ఉద్యోగులు ఉన్నట్లు తేలింది. 15 శాతం జనాభా ఉన్న అగ్రకులాలకు 68 శాతం ఉద్యోగులున్నా రిజర్వేషన్లు పెడుతున్నారు. అలాగే పాలన రంగం ఉద్యోగాలలో బి సి ల ప్రాతినిధ్యం జనాభాకు తగ్గట్టు అసలు లేదు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బి.సిల ప్రాతినిధ్యం 9 శాతం దాటలేదంటే ఎంత అన్యాయం జరుగుతుందో గణాంకాలు తెలువుతున్నాయి. కేంద్ర ప్రభుత్వంలో 54 లక్షల మంది ఉద్యోగులు ఉండగా ఇందులో బి.సి లు కేవలం 4 లక్షల 62 వేల మంది బి.సి ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులలో బి.సి తక్కువ ప్రాతినిధ్యం చూస్తే ఈ కులాలకు ఏం చేస్తే న్యాయం జరుగుతుందో సమాజం ఆలోచించవలిసిన సమయం ఆసన్నమైంది. ఇంత



తక్కువ ప్రాతినిధ్యం చూస్తే బి.సి లకు జరిగిన చారిత్రక అన్యాయం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంది. ప్రాతినిధ్యం పెంచాడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక ఉన్నత స్థాయి అధికార పదవులలో మొత్తం 29 గవర్నర్ పదవులు, 21 వాణిజ్య బ్యాంక్ చైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్ల పదవులన్నీ 100 శాతం అగ్ర కులాలకు దార దత్తం చేయబడినవి. ప్రధానమంత్రి కార్యాలయం, రాష్ట్రపతి కార్యాలయం, కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులు 98 శాతం అగ్రకులాలకే రిజర్వు కాబడి ఉన్నవి. ఇతర ఉన్నత స్థాయి అధికార పోస్టులలో 80 శాతం పోస్టులలో అగ్రకులా వారే ఉన్నారు. కాని బి.సి లకు కనీస స్థాయిలో ప్రాతినిధ్యం లేదు. ఇక 21 వాణిజ్య బ్యాంకులు, 245 ప్రభుత్వ రంగ సంస్థలలో చైర్మన్లు, ఎక్జుక్యుటివ్ డైరెక్టర్ల పోస్టులలో బి.సిలకు ఒక శాతం కుడా ప్రాతినిధ్యం లేదు. ఇక న్యాయ వ్యవస్థలో ముఖ్యంగా సుప్రీంకోర్టు హైకోర్టు జడ్జీలలో మెజారిటి అగ్రకులాలవారే ఉన్నారు. సుప్రీంకోర్టు లో 33 మంది ఉండగా మొత్తం అందరు అగ్ర కులాల వారే ! దేశంలోని మొత్తం 749 హైకోర్టు జడ్జీల పదవులలో 39 బి.సిలు, 18 ఎస్.సి, 5 ఎస్.టి లు పోగా మిగిలిన 687 జడ్జీలు ఉన్నత కులాల వారే ఉన్నారు.

ఇక ప్రభుత్వం వ్యవస్థలో భాగమైన మంత్రి వర్గ వ్యవస్థలో ఇంతవరకు కేంద్ర క్యాబినెట్లలో 70 శాతం మంత్రి పదవులు అగ్రకులాలవారే అయ్యారు. అలాగే ముఖ్యమంత్రి పదవులు అన్ని అగ్రకులాలకే రిజర్వు చేయబడినవి.

ఇలా న్యాయవ్యవస్థలో 92 శాతం, రాజకీయ వ్యవస్థ, ప్రభుత్వ వ్యవస్థలో 80 శాతం పదవులు అగ్రకులాల వారే పొందారు. పొందుతున్నారు. 15 శాతం జనాభా ఉన్న అగ్రకులాల వారు. 80 శాతం పదవులు పొందుతున్నారు. 15 శాతం జనాభా ఉండి 80 శాతం పదవులు పొందుతున్న అగ్రకులాల వారికే రిజర్వేషన్లు ఇవ్వడానికి పార్టీలు పోటిపడుతున్నాయి. కాని 54 శాతం జనాభా గల బి.సిలకు అన్యాయం జరుగుతుంటే పట్టించుకునే పార్టీలు లేవు.

ఇటివల జరిపిన ఒక సర్వేలో ప్రైవేటు రంగంలోని ఎక్జుక్యుటివ్ ఉద్యోగాలలో 95 శాతం ఉధ్యోగాలు అగ్రకులాలు ఉన్నట్లు తెలింది. ఇందులో బి.సిలు 3 శాతం మాత్రమే ఉన్నారు. 15 శాతం జనాభా గల అగ్రకులాల వారికి ప్రైవేటు రంగంలో 95 శాతం, ప్రభుత్వ రంగంలో 68 శాతం ఉద్యోగాలుటే వీరికి రిజర్వేషన్లు పెట్టడంపట్ల ఉన్న ఆసక్తి ఈ ప్రైవేటు రంగంలో బిసిలకు కోటా కల్పించాలనే ఆలోచన రాకపోవడం ఈ దేశానికి పట్టిన దుర్గతి.

ఇక అసలు విషయానికి వస్తే ఈ దేశ సంపద, పరిశ్రమలు, డబ్బు, వ్యాపార, వాణిజ్య, కాంట్రాక్టులు అధికారం ఎవరి చేతుల్లో ఉన్నాయి. 15 శాతం జనాభా ఉన్న అగ్రకులాల చేతుల్లో 90 శాతం రిజర్వేఅయ్యి ఉంది. మరి వీటిని కూడా అన్ని కులాల జనాభా ప్రకారం వాటా పంచితే మన దేశంలో ప్రజలందరి ఆకలి, పేదరికం, నుంచి విముక్తులు అవుతారు కదా. వీటిని కుడా అన్ని సామాజిక గ్రూపులకు ఎందుకు విభాజించరాదు.? ఈ ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు రావడం లేదు. అధికారం, పదవులే కాదు, ఆస్తులు, వ్యాపారులు, పరిశ్రమలు, కాంట్రాక్టులు, ఫ్యాక్టరీలు, కంపెనీలు, సెజ్ లు, పత్రికలు, టి.వి చానల్స్, ప్రైవేటు విద్యుత్ కంపెనీలు, సూపర్ మార్కెట్లు, మాల్స్, బిల్డర్స్, రియల్ ఎస్టేట్లు, జలయజ్ఞం కాంట్రాక్టర్లు, కార్పొరేటు కాలేజిలు, కార్పొరేటు హాస్పిటల్స్, ఐ.టి పరిశ్రమ, రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, భూములు, సినీనటులు-దర్శకులు, సినిమా టాకిసులు, బస్సులు, లారీల ట్రాన్సుపోర్టు వ్యాపారం వారిదే. గనులు, ఎక్సైజ్, మైన్ (గనులు), వైన్ (బీరు, విస్కీ), ఇసుక వ్యాపారం అగ్రకులాల వారిదే. రాజకీయ పార్టీలు వారే రాజకీయ నాయకులూ వారే డబ్బులు సంపాదించే ప్రతి వ్యాపారం, కాంట్రాక్టులు అగ్రకుల సోదరులవే. వందల వేలకోట్ల ఆస్తుల గల సెజ్ లను పరిశీలిస్తే 70 సెజ్ లలో మొత్తం అగ్రకులాలయే. ఇక పరిశ్రమలను చూస్తే మొదటి ర్యాంకింగ్ 500 పరిశ్రమలలో మొత్తం 500 పరిశ్రమలు అగ్రకులాల అధీనంలో ఉన్నవి. ఇంకో ప్రాధాన్యతరంగామైన ఇరిగేషన్ కాంట్రాక్టర్లను చూస్తే మొదటి 35 కాంట్రాక్టర్లలో మొత్తం అగ్రకులాల ఆధీనంలో ఉన్నవి. ఇక బిల్డర్లు, రియల్ ఎస్టేట్ ను చూస్తే టాప్ 20 లో మొత్తం 20 అగ్రకులాల చేతుల్లో ఉన్నవి. సినిమారంగం మొత్తం అగ్రకుల చేతుల్లో ఉంది. కార్పొరేటు కాలేజిలు. ఇంజినీరింగ్ కాలేజిలు అగ్రకులాల చేతుల్లో యున్నవి. ఇక కార్పొరేటు హాస్పిటల్స్ 99 శాతం అగ్రకుల సోదరుల చేతుల్లో ఉన్నవి. ఫిల్మ్ స్టూడియోలు 5 ఉంటె అన్ని అగ్రకులాల చేతుల్లో ఉంది. సినిమా ప్రొడ్యుసర్స్ 10 మంది ఉంటె అగ్రకుల చేతుల్లో ఉన్నవి. ఇవి కొన్ని ఉదాహరణకు మాత్రమే ! బి.సి లకు ఇంత అన్యాయం జరుగుతుంటే ఏ రాజకీయ పార్టీ కూడా న్యాయం చేయడానికి పోరాటం చేయడంలేదని విమర్శించారు.

ఈ మహా ధర్నా భారీ ర్యాలీ లో జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీల వెంకటేష్, బి.సి చైర్మన్ నీరడి భుపేష్ సాగర్, రాష్ట్ర అధ్యక్షులు సామల రవీందర్, మద్విరాజ్, మహేందర్ కేసరి, శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుపై నేటి నుంచి మహా పాదయాత్ర



విజయవాడ, మేజర్‌న్యూస్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సీపీఎస్) విధానాన్ని రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీ నుంచి 5 వరకు మహాపాదయాత్రను చేపట్టనున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జె. లెనిన్ బాబు, ఎస్.పి. మనోహర్ కుమార్ తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడానికి విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గుంటూరు, ఏలూరు నుంచి రెండు టీమ్‌లుగా ఉపాధ్యాయులు మహాపాదయాత్రను చేపట్టి విజయవాడ చేరుకోనున్నట్లు తెలిపారు.

మిర్వాయిజ్ గృహ నిర్బంధం

మోడీ పర్యటనకు ఒక రోజు ముందే



శ్రీనగర్ : మితవాద హురియత్ కాన్ఫరెన్స్ చైర్మన్ మిర్వాయిజ్ ఉమర్ ఫరూక్‌కు జమ్మూ కాశ్మీర్ పోలీసులు గృహ నిర్బంధం విధించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూసేందుకే మిర్వాయిజ్‌ను హౌస్ అరెస్టు చేసినట్టు అధికారులు వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం జమ్మూ కాశ్మీర్ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో వేర్పాటువాదులు రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపు ఇచ్చారు. దీనితో ముందు జాగ్రత్తగా మిర్వాయిజ్‌ను గృహ నిర్బంధంలో ఉంచినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం శ్రీనగర్‌లోని నిగీన్ ప్రాంతంలో ఉన్న మిర్వాయిజ్ నివాసం వద్ద పెద్ద ఎత్తున పోలీసు బలగాలు మోహరించాయి. కాగా, ప్రధాని పర్యటన నేపథ్యంలో ప్రభుత్వం భయానక వాతావరణాన్ని సృష్టిస్తోందని మిర్వాయిజ్ ట్విటర్‌లో ఆరోపించారు. 'నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పానిక్ బటన్లు నొక్కేసింది. నియంత్రణ కఠినతరం చేసింది. లాల్ చౌక్‌లో సైతం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. శనివారం ఉదయం నుంచి నన్ను హౌస్ అరెస్ట్‌లో ఉంచారు' అని మిర్వాయిజ్ ట్వీట్ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం జమ్మూ కాశ్మీర్‌లోని మొత్తం మూడు ప్రాంతాల్లోనూ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు.

చలికి తట్టుకోలేక 12 మంది మృతి

వాషింగ్టన్ : అమెరికాను చలి పులి వణికిస్తూనే ఉంది. పలు రాష్ట్రాలు అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలతో గడ్డ కట్టుకుపోతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచు కారణంగా చలికి తాళలేక 12 మందికి పైగా మృత్యువాత పడ్డారు. డెట్రాయిట్‌లో కాలువలన్నీ గడ్డ కట్టుకుపోయాయి. అనేక ప్రాంతాల్లో జల పాతాలు కూడా గడ్డకట్టాయి. మరి 24 గంటలు మైనస్ 29 డిగ్రీల నుంచి మైనస్ 46 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రతలు కొనసాగే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఫలితంగా పాఠశాలలు, వ్యాపారాలు మూత పడ్డాయి. విమానాలు, రైళ్ల రాకపోకలు నిలచిపోయాయి.

ఇళ్లను వెచ్చబరిచేందు కు వాడే థర్మోస్టాట్‌ల వాడకాన్ని తగ్గించాల్సిందిగా ప్రభుత్వం ప్రజలను కోరు తోంది. వృద్ధులు, నిరాశ్రయుల కోసం వందలాదిగా వార్మింగ్ కేంద్రాలు వెలిశా యి. కెనడాలో సైతం మైనస్ మైనస్ 40 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

పార్లమెంట్ ఎన్నికలకు ఈసీ కసరత్తు



చేసిన ఆయన, ఎన్నికల నిర్వహణపై అభ్యంతరం తెలిపారు. దీనిపై న్యాయస్థానంలో కేసు నడుస్తున్నందున ప్రస్తుతానికి ఇబ్రహీంపట్నం సెగ్మెంట్‌కు వినియోగించిన 300 ఈవీఎంలు, వీవీ ప్యాట్లు మినహా మిగతా నియోజకవర్గాల ఈవీఎంలను శుక్రవారం నుంచి మొదటి స్థాయి పరిశీలన (ఫస్ట్‌లెవల్ చెకింగ్) చేయనున్నారు. డిసెంబర్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఒక్క రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగానే 3,073 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 3,092 ఈవీఎంలను వినియోగించారు. వీటికి అదనంగా 566 రిజర్వ్‌గా ఉంచారు. వీటిలో ఇబ్రహీంపట్నం పోను మిగతా వాటిని పార్లమెంట్ ఎన్నికల్లో వాడనున్నారు. అలాగే గత ఎన్నికల్లో ఉపయోగించిన బ్యాలెట్ యూనిట్లను యథాతథంగా వినియోగించనున్నారు.

4వరకు కొత్త ఓటర్ల నమోదు

ఓటర్ల జాబితా సవరణకు ఈ నెల నాలుగు ఆఖరు తేదీగా పేర్కొన్నారు. నాల్గవతేదీలోగా కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఈ నెల 11వ తేదీలోపు అభ్యంతరాలు, పరిష్కారాలకు చివరి తేదీగా నిర్ణయించారు. ఆ తర్వాత 17వ తేదీన ఓటర్ల తుది జాబితాను ప్రచురించాలని ఈసీ ఆదేశించింది. ఈ నెల 22న రాజకీయ పార్టీల ప్రతినిధులకు కొత్త ఓటర్ల జాబితాను అందించనున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెలాఖరులో లేదా వచ్చే నెల మొదటి వారంలో పార్లమెంటు ఎన్నికలకు నగారా మోగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

మమతకు అందుకే భయం

ఆయన విమర్శలు కురిపించారు. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న పౌరసత్వ సవరణ బిల్లు ఆమోదంపైనా మోడీ స్పష్టమైన వైఖరి వెల్లడించారు. మత ఘర్షణల కారణంగా పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌ల నుంచి పారిపోయి వచ్చిన ముస్లిమేతర మైనారిటీలకు భారత పౌరసత్వం కల్పించే ఉద్దేశ్యంతో కేంద్రం ఈ బిల్లును తీసుకువచ్చిన సంగతి విదితమే. కాగా, ప్రధాని పాల్గొన్న ఈ ర్యాలీకి ఎస్సీ వర్గానికి చెందిన మతువాలు పెద్ద ఎత్తున తరలిరావడం విశేషం. వారిని చూసి మరింత ఉత్సాహంతో మాట్లాడిన మోడీ 'దీదీ, ఆమె పార్టీ ఎందుకు హింసాకాండకు పాల్పడుతున్నారో, ఎందుకు అమాయకులను చంపుతున్నారో ఇప్పుడు నాకు అర్థమైంది. మీరు మాపై చూపిస్తున్న ఆదరణ చూసి ఆమెకు వణుకు పుడుతోంది' అని అన్నారు. కాగా, శుక్రవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ చరిత్రాత్మకమైనదనీ.. రైతులు, కార్మికులు, మధ్య తరగతి వర్గాలు సహా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నిర్లక్ష్యానికి గురైన ప్రతి వర్గానికి మేలు జరుగుతుందని ఆయన అన్నారు. 12 కోట్ల మంది చిన్న రైతులు, 30- 40 కోట్ల మంది కార్మికులు, మూడు కోట్ల మంది మధ్య తరగతి ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా పలు చర్యలు ప్రకటించామని ప్రధాని తెలియజేశారు. కాగా, సభా ప్రాంగణంలో గందరగోళ వాతావరణం నెలకొనడంతో 14 నిమిషాల్లో ప్రధాని మోడీ తన ప్రసంగాన్ని ముగించారు.

సభలో తొక్కిసలాట : పలువురికి గాయాలు

పశ్చిమ బెంగాల్‌లో నిర్వహించిన ప్రధాని నరేంద్ర మోడీ సభలో అపశ్రుతి చోటు చేసుకుంది. ఉత్తర 24 పరిగణాల జిల్లాలోని ఠాకూర్ నగర్‌లో బిజెపి భారీ బహిరంగ సభ శనివారం జరిగింది. మోడీ ప్రసంగిస్తున్న సమయంలో వందలాది మంది బీజేపీ మద్దతుదారులు వేదికకు దగ్గరగా రావడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ క్రమంలో గందరగోళ పరిస్థితులు తలెత్తాయి. ఈ ఘటనలో మహిళలు, చిన్నారులు సహా పలువురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కాగా, ఈ ఘటన నేపథ్యంలో మోడీ తన ప్రసంగ సమయాన్ని కుదించుకున్నారు. కేవలం పద్నాలుగు నిమిషాల్లోనే తన ప్రసంగాన్ని మోడీ ముగించారు. మరో ర్యాలీలో పాల్గొనాలంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇది ఇలా ఉండగా, వేదిక వద్దకు వందలాది బిజెపి మద్దతుదారులు వెళుతున్న సమయంలో, రావద్దని మోడీ వారికి సూచించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.



మోడీ పర్యటన నేపథ్యంలో ఉద్రిక్తత

తృణమూల్, బిజెపి కార్యకర్తల ఘర్షణ

ఇది ఇలా ఉండగా, ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా పశ్చిమ బుర్ద్వాన్ జిల్లాలో బిజెపి కార్యకర్తలు పోస్టర్లు ఏర్పాటు చేశారు. అయితే, ఈ పోస్టర్లను చించేసి వాటి స్థానంలో తృణమూల్ కాంగ్రెస్ నేతల పోస్టర్లను పెట్టడంతో రెండు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. 'మా కార్యకర్తలను తృణమూల్ కార్యకర్తలు బెదరించారు. ప్రధాని మోడీ పోస్టర్లను చించేసి తృణమూల్ నేతల పోస్టర్లు అంటించారు. మా కార్యకర్తలపైనా దాడి చేశారు. ఈ ఘటనలో కొందరు గాయపడ్డారు' అని బిజెపి రాష్ట్ర జనరల్ సెక్రటరీ శయంతన్ బసు ఆరోపించారు. అయితే. ఈ ఆరోపణలను తృణమూల్ పార్టీ తోసిపుచ్చింది. తాము పోస్టర్లను చించలేదని, బీజేపీ నేతలే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పోస్టర్లపై నల్ల రంగు వేశారని స్థానిక పార్టీ నేతలు ఆరోపించారు. అందుకే తాము వారితో ఘర్షణకు దిగినట్లు తెలిపారు. రెండు వర్గాల నుంచి ఫిర్యాదులు తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలే.. ఎన్నికలు!

మద్దతు పలుకుతున్న నేత లను ఓటర్లు నేరుగా డబ్బులు, మద్యం అడగటం గమనార్హం. అసెంబ్లీ ఎన్నికల కంటే పంచాయితీ ఎన్నికల్లో ఓటుకు రూ.వెయ్యి నుంచి రూ.5వేల వరకు ఖర్చుపెట్టారు. దీంతో ఇక రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా మద్యం, డబ్బుల ఆధారంగానే జరగబోతున్నాయని చెప్పడంతో ఓ మాత్రం సందేహం లేదు!

హామీలు అమలయ్యేలా బడ్జెట్!

చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. జోషి, ఆర్థిక సలహాదారు జి.ఆర్.రెడ్డి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకఎష్ణ రావు, పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, నీటి పారుదల శాఖ ఇ.ఎన్.సి. మురళీధర్, ఆర్ అండ్ బి ఇఎన్సీలు గణపతి రెడ్డి, రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పెన్షన్‌దారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : జేఏసీ చైర్మన్ కె.లక్ష్మయ్య


హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: పదవ పిఆర్‌సి కమిషనర్ సిఫారసు మేరకు 70ఏళ్లు నిండిన వారికి 15శాతం అదనపు పెన్షన్ చెల్లించేలా ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల సంయుక్త కార్యాచరణ సమితి ఛైర్మన్ కె.లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం సాయంత్రం తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితి సమావేశం జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు అంశాలను చర్చించినట్లు వివరించారు. గత ఏడాది జూలై, 2019 జనవరి నెలలకు సంబంధించిన రెండు కరువు భత్యపు బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. తెలంగాణలో పనిచేసి రిటైరైన పెన్షనర్లందరికీ, పని చేస్తున్న ఉద్యోగులందరికీ ఇచ్చిన విధంగానే ప్రత్యేక తెలంగాణ పారితోషికం మంజూరు చేయాలన్నారు. రాజీవ్ స్వగృహ క్రింద కట్టబడిన ఫ్లాట్స్‌ను పని చేస్తున్న ఉద్యోగులతో పాటు గృహ వసతి లేని పెన్షనర్లకు కూడా కేటాయించాలన్నారు. ఇతర రాష్ట్రాలల్లో ఇచ్చిన విధంగా రాష్ట్ర ఆర్‌టిసి బస్సులలో 60ఏళ్లు దాటిన పెన్షన ర్లకు 50శాతం రాయితీ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజధాని నగరంలో పెన్షనర్ల భవన నిర్మాణం కోసం వెయ్యి చదరపు గజాల స్థలాన్ని కేటాయించాలని, వైద్య ఖర్చులను చెల్లించు విధానామును కొనసాగిస్తూ దానిపై ఉన్న పరిమితిని తొలగించాలని ఛైర్మన్ లక్ష్మయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి టి.సుభాకర్ రావు, కో.ఛైర్మన్ ఎం.సూర్యనారాయణ, కార్యదర్శులు ఎస్.జ్ఞానే శ్వర్, ఎమ్‌వి.నర్సింగ్ రావులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్న డ్రైవర్‌ను

● మోటార్ వాహనాల జీవితకాల పన్ను మినహాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆటో డ్రైవర్ల కృతజ్ఞతలు ● రోడ్డు టాక్స్ ను రద్దు చేయడం వల్ల 3.70 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూర్చి నందుకు ఆటోడ్రైవర్లు హర్షం ● ఆటోలకు జీవిత కాలం పన్ను, ట్రాక్టర్లకు త్రైమాసిక పన్ను నుంచి మినహాయింపు ఇస్తూ మంత్రిమండలి నిర్ణయం ● ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

విజయవాడ,సూర్యప్రధానప్రతినిధి ః రాష్ట్రప్రజలను సురక్షితంగా అభివృద్ధిపథం వైవు నడిపిస్తున్న డ్రైవర్ నని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మోటార్ వాహనాల జీవితకాల పన్ను మినహాయించి నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆటో డ్రైవర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఉండవల్లిలోని నివాసం వద్ద సీఎం చంద్రబాబు ను పెద్ద సంఖ్యలో ఆటోడ్రైవర్లు కలిసారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆటో నడిపి డ్రైవర్లలో ఉత్సాహం నింపారు. ఏళ్ళ తరబడి చేస్తు న్న డిమాండుపై సానుకూలంగా వ్యవహరించి రోడ్డు టాక్స్ ను రద్దు చేయ డం వల్ల 3.70 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూర్చి నందుకు ఆటోడ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి జిందాబాద్, మళ్ళీ మీరే ముఖ్యమంత్రిగా రావాలి, మీకు అండగా ఉంటామని, ఆటో డ్రైవర్లు సీఎంకు హామీ ఇచ్చారు. ఏడాదికి రోడ్ టాక్స్ కు కట్టాల్సిన రూ.5 వేల వరకూ ఆదా చేసి సీఎం చంద్రబాబు వుణ్యం కట్టుకట్టు కున్నారని ఆటోడ్రైవర్లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, మీరు ఆటోలో ప్రయాణికులను సురక్షి తంగా తీసుకెళ తారు. నేను రాష్ట్రపాలనను సురక్షితంగా నడువుతూ ప్రజలను సంతోషంగా జీవించేలా వ్యవహరిస్తున్నాను. మీరు ఒక డ్రైవింగ్ సీటులో కూర్చున్నారు. నేను ఒక డ్రైవింగ్ సీటులో కూర్చుని నడువుతున్నాను. రాష్ట్రానికి మొదటి డ్రైవర్ ని నేను. మీ అందరూ నా వెంట నడవాలి. ఆటోలకు పన్ను మినహాయింవు ఆటోలకు జీవిత కాలం పన్ను, ట్రాక్టర్లకు త్రైమాసిక పన్ను నుంచి మినహాయింవు ఇస్తూ మంత్రిమండలి నిర్ణయం తీసు కున్నాం. ముగ్గురు, నలుగురు, ఐదుగురు, ఆరుగురు, ఏడుగురు ప్రయాణించే మూడు చక్రాల ఆటోలు, సరకు రవాణా చేసే మూడు చక్రాల ఆటోలు, 3 టన్నుల బరువు తీసుకెళ్లే సామర్థ్యం కలిగిన తేలికపాటి వాహనాలు, వ్యవసాయ అవసరాలకు ఉపయోగించే ట్రాక్టర్లు, ట్రాక్టరు ట్రయలర్లపై పన్ను మినహాయింవు ఇచ్చాం. ఈ ఏడాది రూ.60 కోట్లు ఆటోలు నడిపేవారికి లబ్ది కలుగుతుంది. వారు ప్రతి ఏటా రూ.55కోట్ల లబ్ది పొందుతారు. దీని వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ.60 కోట్ల మేర ఆదాయాన్ని కోల్పోతుంది. ఆటోలు, ట్రాక్టర్లపై పన్ను మినహాయింవు వల్ల 9.79లక్షల వాహన యజమానులకు లబ్ది చేకూరుతుంది. పాసింజర్ ఆటో రిక్షాలు 5.66 లక్షలు ఉన్నాయి. వీటిపై ఏడాదికి రూ.20కోట్ల జీవిత కాల, త్రైమాసిక పన్ను మినహాయించాం. 4 సీట్ల ఆటో రిక్షాలు 5.64లక్షలు ఉన్నాయి. వీటిపై ఏడాదికి రూ.19.59కోట్ల జీవితకాల పన్ను మినహాయించాం. 5-6 సీట్ల ఆటోరిక్షాలు 10 వేలు ఉన్నాయి. వీటి ద్వారా రూ.14 లక్షల త్రైమాసిక పన్ను మినహాయింవు ఉంటుంది. 7 సీట్ల ఆటో రిక్షాలు 10వేలు ఉన్నాయి. వీటిపై 27లక్షల త్రైమాసిక పన్ను మినహా యింవు లభిస్తుంది. ట్రాక్టర్లు 1.82లక్షలు ఉన్నాయి. వీటిపై త్రైమాసిక పన్ను రూ.13కోట్లు మినహాయింవు చేకూర్చాం. ట్రాక్టర్ ట్రైలర్స్ 1.45లక్షలు ఉన్నాయి. వీటిపై త్రైమాసిక పన్ను రూ.11కోట్లు మినహాయింవు ఇచ్చాం. 3చక్రాల తేలికపాటి సరుకు రవాణా వాహనాలు 86వేలు ఉన్నాయి. వీటిపై జీవితకాల పన్ను రూ. 22.50కోట్ల మినహాయింవు, మొత్తం 9.79 లక్షల వాహనాల యజమానులకు రూ.66.50కోట్ల ప్రయోజనం కలిగించిన ప్రభుత్వం మాది. ఈ ప్రయో జనం మొదటిది మాత్రమే. రాష్ట్రం అంతా మీరు తిరగాలి. 3.70లక్షల మంది ఆటోడ్రైవర్లు తెలుగుదేశం పార్టీ జెండా ఎగర వేయాలి. మీఆటోలకు వెనుక రాష్ట్రప్రభుత్వం పథకాలను ప్రదర్శించి ప్రజలను చైతన్యపరచాలి. నాకోసం కాదు...రాష్ట్రం కోసం పని చేయాలి. పేదల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే నా ధ్యేయం., తపన, కృషి. పెద్ద కొడుకుగా వృాఎద్ధులకు రూ. 2 వేల పింఛను, డ్వాక్రా మహిళలకు పసువు-కుంకుమ కింద పది వేల రూపాయ లు అందిస్తున్నాను. పేద ఆటో డ్రైవర్లను ఏ విధంగా ఆదుకోవాలి, వారి ఆదాయం పెంచాలని ఆలోచిస్తున్నాను. భవిషత్తులో ఎలక్ట్రిక్ ఆటోలను ప్రవేశపెడతాం. ఇంధన ఖర్చులను తగ్గిస్తాం. ఆటోలు స్మూత్ గా ప్రయణించడమే కాక పర్యావరణహితంగా ఉంటాయి. ఆటో డ్రైవర్లను ఆదుకోవడానికి శతధా ప్రయత్నిస్తున్నాను. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఆటోడ్రైవర్లు ఒక సంఘంలా ఏర్పడండి. మీ సమస్యలను చర్చించుకుని నా దృాఎష్టికి తీసుకురండి. పరిష్కరిస్తా, తగు న్యాయం చేస్తా. అన్నక్యాంటీన్లను మీకు అందుబాటులోకి తెచ్చా. మీకోసం అన్నీ చేస్తున్నా. మళ్ళీ తెదేపా వస్తేనే రాష్ట్రానికి భవిషత్తు, అత్యుత్తమ రాష్ట్రంగా, దేశంలో అగ్రగామిగా ఎదగడానికి అవకాశం ఇవ్వండి. మీరు ఇప్పటి నుంచి సైనికుల్లా మా కోసం పని చేయండి, అని ఆటో డ్రైవర్లకు విజ్ఞప్తి చేశారు. ఆటో డ్రైవర్ల ను సీఎం వద్దకు ఎమ్మెల్సీ బొండా ఉమ, విజయవాడ అర్బన్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కె. పట్టాభిరాం, టీఎన్టీటీయూసీ నాయకులు, తెదేపా రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి ఏవీ రమణలు తీసుకు వచ్చారు. భారీ సంఖ్యలో ఆటోలతోపాటు వచ్చిన వారిలో మహిళా ఆటోడ్రైవర్లు ఉన్నారు.





ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

నెల్లూరు, సూర్య ప్రతినిధి : పొదలకూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ఆడపడు చులకు పసువు- కుంకుమ కానుకల చెక్కుల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పంపిణీ చేశారు. భారీగా పింఛన్ లబ్ధిదారులు, పొదువు లక్ష్మి సభ్యులు తరలివచ్చారు. పండగలా పింఛన్లు, పసువు-కుంకుమ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి తర్వాత మరో పెద్ద పండగ వచ్చిందన్నారు. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే పింఛన్లు రూ.9.84 కోట్లు, పసువు-కుంకుమ కానుక రూ. 49.63 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. పసువు-కుంకుమ కానుక నగదులో ఒక్క రూపాయి తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదనానరు. బ్యాంకుకు మీరు ఏమైనా అప్పున్నా పట్టుకునేందుకు వీలు లేకుండా చంద్రబాబు చర్యలు తీసుకున్నారన్నారు. మాటలు చెప్పడం కాదు. చేసి చూపించే నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అని అన్నారు.

భువనగిరిలో క్రికెట్ టోర్నమెంట్



టీపీసీసీ కోశాధికారి గూడూరు నారాయణ రెడ్డి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఈనెల 10 నుండి 22 వరకు ట్వంటీ ట్వంటీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ కోశాధికారి గూడూరు నారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడి యా ప్రతినిధులతో మాట్లాడుతూ భువన గిరి పార్లమెంట్ 7అసెంబ్లీ మియోజకవర్గాల్లో మునుగోడు సూపర్ కింగ్స్, జనగామా ఛాలెంజర్స్, ఆలేరు సన్ రైజర్స్, భోనగిరి లయన్స్, యాదగిరిగుట్ట రాయల్స్, నకిరేకల్ వారియర్స్, ఇబ్రహీంపట్నం రైడర్స్, అనీ 8 టీములను సెలెక్ట్ చేస్తున్నామని వివరించారు. ఇండియన్ క్రికెట్ టీమ్ . మాజీ కెప్టెన్ అజారుద్దీన్ ఈ టోర్నమెంట్ కు అధితిగా విచ్చేస్తున్నట్లు తెలిపారు. సీనియర్ క్రికెటర్స్ ను పిలుస్తుని తెలిపారు. గ్రామాల్లో యువతను ప్రోత్సహించడానికి ఈ టోర్నమెంట్ ఎంతో ఉపయోగపడనుందన్నారు. గ్రామీణ యువతలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ ప్రయత్నమన్నారు. ఉచితంగా క్రికెట్ యూనిఫామ్, కిట్స్, ఫౌండేషన్ ద్వారా అందజేయనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు సీసీఎల్, ఐపీఎల్ మాత్రమే జరిపారన్నారు. ప్రైవేట్ గా అంతర్జాతీయ స్థాయి స్టాండర్స్ తో జరుపుతున్న మొదటి క్రికెట్ లీగ్ ఇదేనని నారాయణరెడ్డి తెలిపారు. మ్యాన్ ఆఫ్ ద సిరీస్ 25000, మాన్ ఆఫ్ ద మ్యాచ్ 20000 పారితోషికం ఇవ్వనున్నట్లు తెలిపారు. మొదటి స్థానంలో వచ్చిన టీమ్‌కు లక్ష యాభైవేలు, రెండవ స్థానంలో నిలిచిన టీంకు లక్ష రూపాయలు. మూడవ ,నాలుగవ స్థానంలో నిలిచిన టీమ్ కు యాభైవేలు బహుమతి అందజేయనున్నట్లు నారాయణరెడ్డి తెలిపారు. అయితే ఈ క్రికెట్ పోటీలకు స్టార్ క్రికేటర్స్‌ను సైతం ఆహ్వానించబోతున్నట్లు ఆయన వెల్లడించారు.

రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రజల్లో ఉంటున్నాం



● మళ్లీ ప్రతి డ్వాక్రా గ్రూప్‌కి లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుంది ● పెద్దకొడుకుగా 200 ఉన్న పెన్షన్లు 2వేలు చేయడం జరిగింది ● ఎన్నికలు వచ్చాయి కాబట్టి ప్రతిపక్షాలు ఇప్పుడు ప్రజలలోకి వస్తున్నారు ● రాష్ట్రంలో ఆడబిడ్డల మొహాలు కళకళలాడుతూ ఉన్నాయి ● పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన స్పీకర్ కోడెల

నరసరావుపేట, సూర్య ప్రతినిధి : నరసరావుపేట మండలం పెద్దరెడ్డిపాలెం, దొండపాడు, ఇసపాలెం గ్రామాల్లో స్పీకర్ కోడెల పర్యటించారు. పలు అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన స్పీకర్. డ్వాక్రా మహిళలకు పసువు కుంకుమ, లబ్ధిదారులకు పెన్షన్లు స్పీకర్ అందించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని గతంలో ఇచ్చినవి కాకుండా మళ్లీ ప్రతి డ్వాక్రా గ్రూప్ కి లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వాటిని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉపయోగించుకోవాలన్నారు. వద్ధులు, వికలాంగులు, వితంతువులకు అన్నగా, పెద్దకోడుకుగా ఉంటూ 2వందలు ఉన్న పెన్షన్లు 2వేలు చేయడం జరిగిందన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా నాలుగున్నర సంవత్సరాల నుండి ప్రజల్లో ఉంటున్నామన్నారు. ఎన్నికలు వచ్చాయి కాబట్టి ప్రతిపక్షాలు ఇప్పుడు ప్రజల్లోకి వస్తున్నాయన్నారు. జగన్ మోడీ తొత్తుగా వ్యవహరిస్తున్నారన్నారు. కాబట్టి మోడీ తో పాటు జగన్‌ని ఓడిచాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ రోజు రాష్ట్రంలో ఆడబిడ్డల మొహలు కళకళలాడుతూ ఉన్నాయన్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన నాలుగు సంవత్సరాల 8నెలలల్లో ఎంతో అభివద్ధి చేశామన్నారు. లోటు బడ్జెట్ లో సైతం మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాల్లో కన్నా ఎక్కువ అభివ ద్ధి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో 5నుండి 30కోట్ల వరకూ అభివ ద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అన్యాయంగా విభజించిన నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు పరిపాలనా దక్షితతో అభివద్ధి, సంక్షేమంలో దూసుకుపోతున్నామన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో 24గంటల విద్యుత్, దళితులకు ఉచిత విద్యుత్, గ్యాస్, పోలవరం కష్టా కలయిక, రుణమాఫీ, పంట రుణాలు, పెన్షన్లు, గ్యాస్, భీమా, పెళ్లి కానుకలు, సబ్సిడీ రుణాలు ఇలా ఎన్నో చేస్తున్నామన్నారు. ప్రత్యేకంగా రైతులకు రుణమాఫీతో పాటు భూసార పరీక్షలు, సకాలంలో ఎరువులు, వ్యవసాయ పనిముట్లు, టార్ఫాల్ పట్టలు, ఆయుల్ ఇంజన్లు ఇలా ఎన్నో చేయడం జరుగుతుందన్నారు.

ప్రత్యేకంగా మహిళా చైతన్యం కోసం ప్రత్యేక ప్రణాళికలు రచించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో బయటకు రావడానికి బయపడిన స్త్రీలు నేను వేదికలపై లెక్చరర్లు ఇచ్చే స్థాయికి ఎదిగారన్నారు. కుటుంబంలో భర్త భార్య ఇద్దరూ పనిచేసినవ్పుడే ఆ కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందన్నారు. ప్రత్యేకంగా సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గాల పరిధిలో చేసిన అభివద్ధిని ప్రపంచం మొత్తం చూస్తుందన్నారు. నరసరావుపేట ఎమ్మెల్యే కాకపోయిన నన్ను ఈ స్థాయికి తెచ్చిన మీ రుణం తీసుకోవడానికి అభివద్ధి చేయడం జరుగుతుందన్నారు. కేంద్రం నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో సైతం రాష్ట్రానికి చేసిన కేటాయింవులు శూన్యమన్నారు. అలాంటి మోడీతో ప్రతిపక్ష నేతలు చేతులు కలపడం దారుణమన్నారు. అలాంటి వారికి బుద్ధి చెప్పాలంటే రాష్ట్రంలో తిరిగి మళ్లీ చంద్రబాబు అధికారంలోకి రావాలన్నారు.


ఓట్లు చేయించుకోవటం మంచి పద్ధతి కాదు



వైసీపీ నేత కన్నబాబు

కాకినాడ, మేజర్‌న్యూస్:పెన్షన్ దారులతో మళ్లీ తమకే ఓట్లు వేయాలంటూ టీడీపీ నేతలు ఓట్లు చేయించుకోవటం(ప్రమాణం చేయించుకోవడం) మంచి పద్ధతి కాదని వైసీపీ కాకినాడ పార్ల మెంటరీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్న బాబు మండిపడ్డారు. ఇటువంటి టీడీపీ సెంటి మెంటు కార్యక్రమాలను ఖండిస్తున్నా మన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పన్నుల రూపంలో వచ్చిన ప్రభుత్వ ఆదాయంతో ఓట్లు కొనుగోలు చేసే కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టారన్నారు. ఇది చాలా దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని పేర్కొన్నారు. జగనన్న బాటలో చంద్రన్న నడుస్తున్నారంటూ ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఇప్పటికైనా తన వేషాలు ఆపాలని, ప్రజలు చాలా అసహ్యించుకుంటున్నారని చెప్పారు. స్పీకర్ సీట్లో నలచొక్కా వేసుకున్న టీడీపీ ఎమ్మెల్యే కూర్చునేంతగా చట్ట సభల విలువలను దిగజార్చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు

బాబు నిజ జీవితంలో నటిస్తున్నారు



వైవీ సుబ్బారెడ్డి

తూర్పుగోదావరి, మేజర్‌న్యూస్ఃఎన్టీఆర్ తెరపై మాత్రమే నటించారని, చంద్రబాబు మాత్రం నిజ జీవితంలో కూడా నటిస్తున్నారని వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి విమర్శించారు. తూర్పు గోదావరి జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపీకి అన్యాయం చేసిన కేంద్రాన్ని, బీజేపీ నేతలను చూస్తుంటే తన రక్తం ఉడికిపోతోందంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఈ వ్యాఖ్యలు చేసిన చంద్రబాబు కొత్త డ్రామాకు తెరలేపారని విమర్శించారు. నిన్న కేంద్రం ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్ గురించి ఆయన మాట్లాడుతూ, ఈ బడ్జెట్ తో పేదలకు ఎటువంటి ప్రయోజనం లేదని అన్నారు.

బిసిలకు రిజర్వేషన్లు పెట్టకపోవడం తప్పిదమే

● ఎన్నికల మేనిఫెస్టోలో బిసి లకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు ● బీసీ నేతలతో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః బి.సిలకు చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టడానికి రాబోయే ప్రభుత్వం ఖచ్చితమైన హామీ ఇస్తుందని, ఇందుకు తగ్గట్టుగా ఎన్నికల మేనిఫెస్టోలో ఈ వాగ్దానాన్ని చేరుస్తామని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు శరద్ పవార్ జాతీయ బి.సి సంక్షేమ సంఘం నేతలకు హామీ ఇచ్చారు . శుక్రవారం శరద్ పవార్ బి.సి నాయకులను జనపద్ లోని తన నివాసానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర బి.సి సంఘాల నేతలను ఆహ్వానించి బి.సిల సమస్యలపై అరగంట సేపు చర్చలు జరిపారు. ఈ చర్చలలో ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, రవీందర్, నీల వెంకటేష్, భుపేష్ సాగర్, తాండూరు గోపీనాథ్ తదితరులు పాల్గొని విస్తృతంగా చర్చించారు.

అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టారు. కాని తర, తరాలుగా అన్ని రంగాలలో వెనుకబడిఉన్న బి.సిలకు అన్యాయం చేస్తున్నారని కృష్ణయ్య ఈ సందర్భంగా శరద్ పవార్ దృష్టికి తీసుకువచ్చారు. ఇటివల కేంద్ర ప్రభుత్వం జరిపిన ఒక సర్వేలో బి.సిల ప్రాతినిథ్యం చూస్తే ఉద్యోగ రంగంలో 14 శాతం, ప్రైవేటు రంగంలో, పాలన రంగంలో 5 శాతం, పారిశ్రామిక, కాంట్రాక్టు, వాణిజ్య, కార్పొరేటు రంగాలలో ఒక శాతం కూడా ప్రాతినిథ్యం లేదు. 71 సం. రాల స్వాతంత్ర భారతదేశంలో 56 శాతం జనాభా గల బి.సిలకు ఇంత తక్కువ ప్రాతినిథ్యం ఉంటె ఇదెట్ల ప్రజాస్వామ్యమవుతుందని కృష్ణయ్య ప్రశ్నించారు. బి.సిలకు రాజ్యదికారంలో వాటా ఇస్తే తప్ప ఈ కులాలకు న్యాయం జరుగాదన్నారు. కేంద్ర ప్రభుత్వం అడుగడుగున బి.సిలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. కనీసం చదువుకునే బి.సి విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, ఫీజుల రియంబర్స్ మెంట్ ఇవ్వడం లేదు. దేశ వ్యాప్తంగా 300 మందికి ఇస్తే సరిపోతుంది. కుల వృత్తులకు స్వయం ఉపాది పథకాలకు సబ్సిడీ రుణాలకు బడ్జెట్ ఇవ్వడం లేదు.

శరద్ పవార్ హామీ

బి.సిలకు చారిత్రకంగా అన్యాయం జరిగిందని, శరద్ పవార్ బి.సి నాయకులతో అన్నారు. బి.సిల పక్షాన నిలబడుతానని హామీ ఇచ్చారు. బి.సిలకు కావలిసిన డిమాండ్లను గుర్తించి ఎన్నికల మేనిఫెస్టోలో పెడుతామన్నారు. ముఖ్యంగా 14 డిమాండ్లను ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడానికి అంగీకరించారు.



గాంధీలో మొరాయిస్తున్న వైద్య యంత్రాలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలో పేరుగాంచిన సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో ముఖ్యమైన వైద్యయంత్రాలు పనిచేయక సేవల్లో తీవ్రజాప్యం జరుగుతోంది. సరైన సమయానికి వైద్యం అందకపోవడంతో నిరుపేద రోగులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని దేవుడిపై భారంపై వేసి దిక్కులు చూస్తున్నారు. ఆస్పత్రి రేడియాలజీ విభాగంలోని మ్యాగ్నటిక్ రిసోనెన్స్ ఇమేజింగ్ (ఎంఆర్‌ఐ) స్కానింగ్ యంత్రం వారం రోజులుగా పనిచేయడంలేదు. దీంతో వందలాది మంది రోగులకు వైద్యసేవలు అందడంలో జాప్యం జరుగుతోంది. ప్రమాదాల్లో గాయపడి ప్రాణాపాయస్థితిలో వచ్చిన రోగులకు కొన్ని సందర్భాల్లో ఎమ్మారై స్కానింగ్ తప్పనిసరి. అటువంటి అత్యవసర కేసులను కేవలం సీటీ స్కానింగ్‌తో సరిపెడుతున్నట్టు సమాచారం. గాంధీ రేడియాలజీ విభాగంలో ప్రతిరోజు సుమారు 50 మందికి ఎమ్మారై స్కానింగ్ పరీక్షలు చేస్తారు. వారం రోజులుగా ఈ యంత్రం మూలనపడడంతో సరైన వైద్యసేవలు అందడం లేదు. దీంతో సుమారు 350 మంది రోగులు ప్రాణాలు గాలిలో దీపంలా కొట్టుమిట్టాడుతున్నాయి. వివిధ వార్డుల్లో వందలాది మంది రోగులు ఎమ్మారై స్కానింగ్ కోసం వారాల తరబడి వేచిచూస్తున్నారు. 2006లో ఏర్పాటు చేసిన ఎమ్మారై స్కానింగ్ మెషిన్ జీవితకాలం 12 ఏళ్లు. సదరు యంత్రం కాలపరిమితి 2018లో ముగిసింది. మరో ఎమ్మారై మెషిన్ ఏర్పాటు చేయాలని ఆస్పత్రి అధికారులు పలుమార్లు చేసిన విజ్ఞప్తులు వైద్యశాఖ ఉన్నతాధికారుల ఫైళ్లలో మూలుగుతున్నాయి. గుండెకు సంబంధించిన రుగ్మతలు, రక్తనాళాలు మూసుకుపోవడం వంటి సమస్యలను గుర్తించే క్యాత్ ల్యాబ్ సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి కార్డియాలజీ విభాగంలో రెండు రోజులుగా పనిచేయడంలేదు. యంత్రంలోని పీసీబీ బోర్డు మరమ్మతులకు గురవడంతో సేవలు నిలిచిపోయాయి. వైద్య చికిత్సలు అందక ఏ క్షణమైనా గుండె ఆగిపోతుందేమోనని రోగులు బిక్కుబిక్కుమంటున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లోని వైద్య యంత్రాల నిర్వహణ బాధ్యతలను పేబర్ సింధూరీ సంస్థకు అప్పగించారు. సదరు సంస్థకు నిపుణులైన టెక్నీషియన్లు లేరని, నిర్వహణ వ్యవహారాలను సంస్థ యాజమాన్యం పట్టించుకోవడంలేదని గాంధీ ఆస్పత్రి పాలనా యంత్రాంగం పలుమార్లు ప్రభుత్వానికి లేఖలు రాసింది. గాంధీ ఆస్పత్రిలోని వైద్యయంత్రాలు పనిచేయడంలేదని లిఖిత పూర్వకంగా సమాచారం అందించినా నేటి వరకు సదరు సంస్థ స్పందించలేదని ఆస్పత్రి అధికారులు చెబుతున్నారు.

ప్రత్యేక హోదా, విభజన చట్టం హామీలను తక్షణమే అమలు చేయాలి


● తీవ్ర ఆందోళన చేసినా రాష్ట్రా విభజన ● విభజన హామీలను చట్టంలో ఉన్నా అమలు ఎక్కడ ● హామీలను అమలులోప్రధానిది వివక్ష ● ఎపి హక్కుల కోసం మరింత పోరాటం ● విభజన చట్టం, ప్రధాని హామి అమలు చేయ్యల్సిందే ● నిధుల కేటయింపులో నిర్లక్ష్యం ● ఎన్‌జివో అధ్యక్షుడు ఎన్.చంద్రశేఖరరెడ్డి డిమాండ్

విజయవాడ,సూర్యప్రధానప్రతినిధి : రాష్ట్రానికి ప్రత్యేక దాతో పాటు విభజన చట్టంలో ఇచ్చిన హామిలను తక్షణమే అమలు చేయాలని లేకుంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరో పోరాటానికి తెరతీయాల్సి వస్తుందని ఏపిఎన్‌జివో ఆసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.చంద్రశేఖరరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ప్రత్యేకదా, విభజన చట్టంలోని హామీల అమలుకై అఖిలపక్షం పిలువు మేరకు ఏపిఎన్‌జివోస్ ఆసోసియేషన్ పశ్చిమ కృష్ణా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడలో నిర్వహించిన ఉద్యోగుల నిరసన ర్యాలీలో ఆసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.చంద్రశేఖరెడ్డి, బండి శ్రీనివాసరావు, రాష్ట్ర, జిల్లా సంఘ నేతలు, ప్రత్యేక దా, విభజన హామిల సాధన సమతి అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. విజయవాడ ఏపిఎన్‌జివో నుండి ప్రారంభమైన ర్యాలీ గాంధీనగర్‌లోని ప్రధాన వీధుల గుండా కొనసాగి లెనిన్ సెంటర్‌కు చేరుకుంది. లెనిన్ సెంటర్‌లో మీడియా ప్రతినిధులతో ఏపిఎన్‌జివో ఆసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచేందుకు ఏపిఎన్‌జివో ఆసోసియేషన్ తీవ్ర ఆందోళన చేసినప్పటికి అప్పటి ప్రభుత్వం రాష్ట్రాన్ని విభజించడం జరిగిందన్నారు. విభజన సమయంలో రాష్ట్రానికి అనేక హామిలను చట్టంలో పొందుపరచడం జరిగిందన్నారు. ఆ సమయంలో విపక్షంగా ఉండి ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో వివక్షను చూపడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రానికి ఆన్యాయం జరుగుతున్న పరిస్థితుల్లో బాధ్యత గల ఉద్యోగులుగా పోరాటం చేసి హక్కులను కాపాడటం కోసం అవసరం ఉందన్నారు. ప్రత్యేక దా, విభజన చట్టం హామీల అమలుకై పోరాటం చేసే వారికి ఉద్యోగ సంఘాలు, ఉద్యోగుల సంపూర్ణ మద్దతు, సహకారం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ అఖిలపక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రత్యేక దా, విభజన హామీల అమలుకై చేస్తున్న పోరాటంలో భాగంగా ఏపిఎన్‌జివో ఆసోసియేషన్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాలలో ఉద్యోగులు నిరసన ర్యాలీలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 11వ తేదిన ఢిల్లీలో నిర్వహించే నిరసర దీక్షలో పాల్గొనేందుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి పెద్ద ఎత్తున ఉద్యోగులు తరలివెళ్లనున్నారని తెలిపారు. విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రైల్వేజోన్, ఉక్కు కర్మాగారం, ఓడరేవు, పెట్రో కెమికల్ పరిశ్రమలను మంజూరు చేయాలని డిమాండ్గ చేస్తున్నట్లు తెలిపారు. ఎపిఎన్‌జివో ఆసోసియేషన్ పశ్చిమ కృష్ణ అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ విభజన చట్టంలోని హామిల అమలులో భాగంగా రాష్ట్రానికి అనేక విద్య, పరిశోధన సంస్థలను మంజూరు చేయవలసి ఉందన్నారు. విభజన బిల్లు రాజ్యసభలో అమోదింప జేయడానికి 6 హామీలతో కూడిన ప్రకటన చేయడం జరిగిందని అందులో రాష్ట్రానికి ప్రత్యేక దా ఇవ్వడం, రెవెన్యూలోటు భర్తీ చేయడం, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక సాయాన్ని అందించడం వంటి హామీలను పొందుపరచడం జరిగిందని వాటిని అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్యపు ధోరణిని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజల మనోభావాలను గుర్తించి ప్రత్యేక దా, విభజన హామీలను సత్వరమే అమలు చేయాలని లేకుంటే ఉద్యోగులు కూడా పోరాటం చేసేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. నిరసన ర్యాలీ కార్యక్రమంలో ఏపిఎన్‌జివో రాష్ట్ర నేతలు జి.గంగిరెడ్డి, అజయ్‌కుమార్, జగదీష్, బాపూజీ, క్యాపిటల్ సిటి అధ్యక్షులు రమణ, జిల్లా నేతలు ఎం.డీ ఇక్బాల్, డి.సత్యనారాయణరెడ్డి, పి.రమేష్, జె.స్వామి, సతీష్, మహిళా ప్రతినిధి శివలీల, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కేసీఆర్, జగన్ కలిసి నాటకం ఆడుతున్నారు : సీఎం చంద్రబాబు

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) :కేసీఆర్, జగన్ కలిసి నాటకం ఆడుతున్నారని, కొందరు సర్వేలు చూసి తెగ సంబరపడిపోతున్నారని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోదని ఆ పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ధీమా వ్యక్తం చేశారు. 'టీడీపీ ఓడిపోతే పరిస్థితి ఏంటి' అని అడిగిన వ్యాపారులకు కూడా తాను అదే సమాధానం చెప్పానని అన్నారు. శనివారం కష్ణాజిల్లా కేసరపల్లిలో నిర్వహించిన సంక్షేమ పండగ కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "పట్టిసీమ వేగంగా పూర్తి చేసి రైతులకు నీరు ఇచ్చాం. చంద్రన్నబాట పథకం కింద ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు వేశాం. రూ.83వేల కోట్ల ఖర్చుతో 23లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తున్నాం. కాపులకు రిజర్వేషన్లు కల్పించి ఎవ్వరూ చేయని సాహసం చేశాను. రూ.50వేల కోట్ల విలువైన 34 వేల ఎకరాల భూమి రైతులు ఉచితంగా ఇచ్చారు. నాపై ఉన్న నమ్మకంతోనే ప్రజలు అంత భూమిని ఉచితంగా ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ భూములు అభివద్ధి చేసి ఇచ్చాం." "ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయి. 'టీడీపీ ఓడిపోతే మా పరిస్థితి ఏంటి' అని కొందరు పెట్టుబడిదారులు అడిగారు. 'టీడీపీ ఓడిపోదు, మీ పెట్టుబడులు ఎక్కడికీ పోవు' అని వ్యాపారులతో చెప్పాను. కొందరు సర్వేలు చూసి సంబరపడిపోతున్నారు. కేంద్రానికి ఎవ్వరూ సహకరించవద్దని కోరుతున్నా. కేంద్రం సహకరించి ఉంటే ఇంకా బాగా అభివద్ధి జరిగేది. కేంద్రం నుంచి రాష్ట్రానికి రూ.80వేల కోట్లు రావాల్సి ఉందని పవన్‌కల్యాణ్ పేర్కొ న్నారు. మనకు అన్యాయం చేసిన పార్టీకి పుట్టగతులు లేకుండా చేయాలి. కేసీఆర్ జగన్ కలిసి నాటకం ఆడుతున్నారు. కోడికత్తి కేసు ద్వారా ప్రభుత్వంపై బురద జల్లాలని చూస్తున్నారు. దేశంలో అత్యవసర పరిస్థితి నెలకొంది. కుట్రలు కుతంత్రాలు చేసిన వారికి తగిన బుద్ధి చెప్పాలి. రాష్ట్రం కోసం, ప్రజల కోసం ఐదేళ్లు శ్రమించాను. తప్పుడు సర్వేలతో ప్రజలను మభ్య పెట్టాలని కొందరు ప్రయత్నిస్తున్నారు. ఆనాడు చేసినతప్పును కాంగ్రెస్ పార్టీ గ్రహించింది. ఏపీకి ప్రత్యేకహోదా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది." అని అన్నారు.



ఉద్యానవన పంటలకు ప్రాధాన్యత

● ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల విషయంలో ఉద్యానవన శాఖ ప్రత్యేక శ్రద్ధ వహించాలి ● యూనిట్లను నెలకొల్పేందుకు త్వరితగతిన తగిన చర్యలు
● 28 ప్రాజెక్టులను సాధికారిక కమిటీకి సిఫారసుల
● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనీల్ చంద్ర పునేఠ



వెలగపూడి, సూర్య ప్రతినిధి : ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉద్యానవన పంటలకు ప్రాధాన్యత ఎక్కువ ఉంటుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనీల్ చంద్ర పునీఠ చెప్పారు. సచివాలయంలోని సీఎస్ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఫుడ్‌ప్రాసెసింగ్ రాష్ట్ర స్థాయి సాధికారిక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల విషయంలో ఉద్యానవన శాఖ ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిపాదించిన ఫుడ్గ పార్కులను, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పేందుకు త్వరితగతిన తగిన చర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికారులను సీఎస్ ఆదేశించారు. జనవరి 30న జరిగిన రాష్ట్ర స్థాయి స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో 28 ప్రాజెక్టులను సాధికారిక కమిటీకి సిఫారసుల చేసినట్లు అధికారులు సీఎస్ కు తెలిపారు. వాటిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కొత్తవి 21, ప్రాథమిక ప్రాసెసింగ్ సెంటర్లు రెండు, మోగా పార్క్, ఇంటిగ్రేటెడ్గ ఫుడ పార్క్, వేస్ట్ ప్రాసిసింగ్ యూనిట్, టెక్ అప్ గ్రేడింగ్ యూనిట్, ష్రిప్పింగ్ ప్రాసెసింగ్ కోసం కోల్డ్ చైన్ యూనిట్ ఒక్కొక్కటి ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు స్థాపించే సంస్థలు, ఉత్పత్తులు, ప్రాజెక్ట్ వ్యయం, ఆ ప్రాజెక్టులకు ఇచ్చే గ్రాంట్, ఉపాధి కల్పన, ప్రాజెక్ట్ స్థాపన కాల వ్యవధి తదితర అంశాలను చర్చించారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక, డెయిరీ డెవలప్ మెంట్, ఫిషరీస్ శాఖ ముఖ్య కార్యదర్శి కె.దమయంతి, పరిశ్రమలు, వాణిజ్య శాఖలోని ఫుడ్ ప్రాసెసింగ్ విభాగం కార్యదర్శి ఎం.గిరిజా శంకర్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కెవివి సత్యనారాయణ, ఏపీ ఫుడ్‌ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ వైవీ ప్రసాద్ లు పాల్గొన్నారు.

పసుపు కుంకుమ సంబరాల్లో స్పీకర్ కోడెల



సత్తెనపల్లి, సూర్య ప్రతినిధి : సత్తెనపల్లి నియోజకవర్గం ముపాళ్ల మండలం ముపాళ్ల, చాగంటివారిపాలెం గ్రామాల్లో ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు పర్యటిస్తు న్నారు. పసువు కుంకుమ సంబరం, పింఛన్ల ఉత్సవం కార్యక్రమంలో మహిళలకు చెక్కులు, లబ్ధిదారులకు పెన్షన్లు స్పీకర్ అందించారు. రాష్ట్రంలో నేడు మహిళలు ఇంత పెద్ద ఎత్తున తరలిరావడం చంద్రబాబు కి శుభశూచకమన్నారు. అన్యాయంగా విభజించిన నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివద్ధి భాట పట్టిస్తున్న చంద్రబాబుకే మళ్లీ మనం ఓటు వేయాలన్నారు. వద్ధులు వికలాంగులు, వితంతువులను సీఎం చంద్రబాబు దష్టిలో పెట్టుకుని పెన్షన్లు 2వేలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం ఎక్కడ మీటింగ్ పెట్టిన మహిళలు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతి ఆడబిడ్డకు నెలకు 10వేలు సంపాదన చేయాలని సీఎం చంద్రబాబు కషి చేస్తున్నారన్నారు. కుటుంబంలో భార్యభర్తలు ఇద్దరూ కష్టపడి పనిచేసే ఆ కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందన్నారు. ఆడబిడ్డలు ముందు నిలబడి చంద్రబాబుని తిరిగి అధికారంలోకి తీసుకురావాలన్నారు.

పసుపు-కుంకుమ పంపిణీ గొప్ప పండగ


మంత్రి కిడారి



విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం కాసిపట్నం గ్రామంలో పసువు కుంకుమ సభలో మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి అబ్రహం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కిడారి మాట్లాడుతూ పసువు-కుంకుమ పంపిణీ గొప్ప పండగ, ఈ పండగలో చంద్రబాబే దేవుడన్నారు. మండలంలోని 9వేల మంది డ్వాక్రా మహిళలకు రూ.9 కోట్లతో 10వేలు ఇచ్చామన్నారు. డ్వాక్రా సంఘాల ఏర్పాటు చంద్రబాబు నాయుడు ద్వారానే జరిగిందన్నారు. మొత్తం రూ.1కోటి 33లక్షల 90 వేలు చెక్కులు పంపిణీ చేశారు. పసువు-కుంకుమ,పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన మహిళలు, సుమారు 2వేల మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షుడు అప్పారావు, ఎంపీపీ పైడితల్లి, ఎంపీడీఓ రమేష్ రామన్,ఎపిఎమ్ సురేష్‌లు పాల్గొన్నారు.

సీఎం చేతుల మీదుగా లక్ష గృహాలకు సామూహిక గృహప్రవేశాలు

మంత్రి నారాయణ




నెల్లూరు, సూర్య ప్రతినిధి : కార్పొరేషన్ పరిధిలో గహప్రవేశానికి సిద్ధమవుతున్న పేదల ఇళ్లను మంత్రి నారాయణ పరిశీ లించారు. 9వ తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా లక్ష గహాలకు సామూహిక గహ ప్రవేశాలు నిర్వహించనున్న ప్రభుత్వం రాష్ట్రంలోని పట్టణ పేదల కోసం ముఖ్యమంత్రి 30 లక్షల గహాలను మంజూ రు చేశారన్నారు. 9వ తేదీన ముఖ్యమంత్రి చేతులమీదుగా లక్ష గహ ప్రవేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతినెల లక్ష గహాలను పేదలకు అందిస్తామన్నారు. పట్టణ పేదలకు గేటెడ్గ కమ్యూనిటీని తలదన్నే విధంగా మౌలిక వసతులు కల్పించామన్నారు. పేదలకోసం ఇంతటి నాణ్యత ప్రమాణాలు కలిగిన గహాల నిర్మాణం దేశంలోనే ఒక చర్త్రి అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ బీజేపీ మేనిఫెస్టో, ఆర్ఎస్ఎస్ అజెండా లాగా ఉందన్నారు. మన బిజెపి నాయకులు రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలి రాజకీయ స్వార్థంతో మాట్లాడుతున్నారన్నారు. కేంద్ర బడ్జెట్లో విభజనహామీలపై ప్రస్తావన ఎందుకు చేయలేదో నిలదీయాలన్నారు. ఢిల్లీని తలదన్నే రాజధాని నిర్మిస్తామని చెప్పిన ప్రధాని, రాజధానికి ఎందుకు నిధులు కేటాయించలేదో ప్రశ్నించాలన్నారు. రాజ్యాంగబద్ధంగా 14వ ఆర్థిక సంఘం ద్వారా వచ్చిన నిధులను కూడా బిజెపి నాయకులు తమ తమ ఘనతగా ప్రచారం చేసుకుంటున్నారన్నారు. వైసిపి బిజెపిల లాలూచీ గురించి కొత్తగా మాట్లాడటానికి ఏమీ లేదన్నారు. వైసీపీ, బీజేపీ అను ప్రజలు వేరు వేరుగా చూడటం లేదన్నారు. ఈ రాష్ట్రంలో అభివద్ధిని అడ్డుకుంటున్న సైంధవులుగా చూస్తున్నారన్నారు.

శ్రీకాళహస్తిలో స్పెయిన్ వాసుల పులకరింత

●హస్తకళా అనుభవం ,పుణ్య క్షేత్ర దర్శనం ●సంస్కృతి పేరిట పర్యాటక శాఖ వినూత్న కార్యక్రమం ●సరికొత్త శకానికి నాంది పలుకుతున్న గ్రామీణ పర్యాటకం
● గ్రామీణుల జీవన ప్రమాణ స్థాయి పెంపునకు అవకాశం: మీనా
● అంతటా స్వీయానుభవమే ప్రాజెక్టు ప్రధాన ధ్యేయం: శుక్లా

ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సంస్కృతి పేరిట చేపట్టిన వినూత్న కార్యక్రమం గ్రామీణ పర్యాటకాన్ని కొత్త పుంతలు తొక్కిస్తోంది. అంతర్జాతీయ పర్యాటకులకు మన గ్రామీణ వాతావరణాన్ని పరిచయం చేసే క్రమంలో రూపకల్పన చేసిన సంస్కృతి కార్యక్రమం స్పెయిన్ పర్యాటకులను విశేషంగా అకట్టుకుంది. ప్రపంచ వ్యాప్తంగా పట్టణీకరణ పెరుగుతున్న దశలో మన గ్రామాలను,



తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను పరిచయం చేయటమే ధ్యేయంగా గ్రామీణ పర్యాటకానికి పెద్ద పీట వేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు ఆకాంక్షల మేరకు వైవిధ్య భరితంగా పర్యాటక శాఖ చేపట్టిన కార్యక్రమం ఈ రంగంలో నూతన శకానికి నాంది పలికింది. ఇక అసలు విషయానికి వస్తే నిజానికి వారిది పాశ్చత్య సంస్కృతి. పరదేశీయులు. పల్లె సంస్కృతి పట్ల అవగాహన అంతంత మాత్రమే. అందునా తెలుగు పల్లెల అనుభూతులు వారెన్నడూ చూడనివి. ఇప్పుడా అనుభూతిని సొంతం చేసుకున్నారు. శ్రీకాళహస్తిలో పుణ్య క్షేత్ర దర్శనం చేసుకుని, పురాతన కట్టడాల ప్రాధాన్యతను తెలుసుకుని అచ్చెరువొందారు. ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలతో పాటు శ్రీకాళహస్తి హస్తకళా వైభవం చూసి ముచ్చట పడ్డారు .గత రెండు రోజులుగా స్పెయిన్ పర్యాటకులు తెలుగునాట పర్యటిస్తుండగా, శనివారం అది ముగిసింది. శ్రీకాళహస్తికి ప్రత్యేకతను సంతరింపచేసిన కలంకారిని చూసి ఈ పర్యాటకులు పులకరించారు. కళంకారీకి అంతర్జాతీయ స్థాయిలో వున్నా ప్రాముఖ్యతను కొనియాడారు. అంతే కాదు కలం పట్టి రంగులు అద్ది ఎంతో మురిసిపోయారు. చేతి పనులు నేర్చుకున్నారు. కళాకృతులు తీర్చి దిద్దటంలో సాయపడ్డారు. గ్రామీణులతో ఉత్సాహంగా ఛాయా చిత్రాలు దిగారు. ఇలా శుక్రవారం వారు శ్రీకాళహస్తి గ్రామాన్ని చుట్టి వచ్చారు. ప్రత్యేకించి పర్యాటకాంధ్రప్రదేశ్లో కొన్ని గ్రామాలు పలు ప్రత్యేకతలను సంతరించుకున్నప్పటికీ అవి పూర్తి స్థాయిలో ప్రచారానికి నోచుకోలేదు. దీనిని అధిగమించే క్రమంలో ప్రత్యేకంగా 12 గ్రామాలను నాలుగు సమూహాలుగా విభజించిన పర్యాటక శాఖ అక్కడ సంస్కృతి కార్యక్రమానికి నాంది పలికింది. ఇది ప్రభుత్వ, ప్రవేటు భాగస్వామ్యంలో కొనసాగుతుండగా, తిరుపతి సమూహంలోని శ్రీకాళహస్తిలో స్పెయిన్ పర్యాటకులు మారియోన, ఇలుక్ మన తెలుగు వారి ఆత్మీయతను స్వానుభవం ద్వారా అస్వాదించారు.సాధారణంగా ఇవన్ని సగటు తెలుగువారికి కొత్త కాకపోవచ్చు. ముందెన్నడూ చూడని పరదేశీయిలకు మాత్రం ఇవి ఆహ్లాదకరమే. ఈ అంశం అధారంగా చేసుకునే సంస్కృతి కార్యక్రమానికి రూపకల్పన చేసామని పర్యాటక సాంస్కృతిక శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. తిరుపతి సమూహంలో శ్రీకాళహస్తి, మాధవమాల, వెంకటగిరి గ్రామాలను చేర్చగా, అనంతపురంలో ఈ ప్రాజెక్టు కింద లేపాక్షి, నిమ్మలకుంట, వీరాపురం గ్రామలను రాజమండ్ర క్లస్టర్లో దిండి, నర్సాపూర్, ఉప్పాడ ఉండగా, చిత్తూరు జిల్లాలోనే మరో క్లస్టర్ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రధానంగా గ్రామీణ పర్యాటకాన్ని అంతర్జాతీయ పర్యాటకులకు పరిచయం చేసే క్రమంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఈ తరహా పర్యాటక ప్యాకేజీ వల్ల జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతిని గడించగలవని ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. సాధారణంగా పర్యాటకులు తమ సందర్శనలలో పలు అంశాలను నయనానందకరంగా చూడగలుగుతారు తప్ప భౌతికంగా అనుభూతిని పొందలేరని దీనిని అధికమిస్తూ సంస్కృతి ప్రాజెక్టును పట్టాలెక్కించామన్నారు.



చేనేత వస్త్రాలను వారే నేయగలిగేలా ఏర్పాట్లు ఉంటాయని, కుండల తయారీ దగ్గర వారే వాటిని తయారు చేసుకోవచ్చని, ప్రతి అంశాన్ని స్వీయ అనుభవంతో ముడిపెట్టామని,ఆంధ్రప్రదేశ్ పర్యాటక అధారిటీ ముఖ్య కార్య నిర్వహణ అధికారి హిమాన్షు శుక్లా తెలిపారు ఇలా వారికి అనుభూతిని పంచేలా దీని రూపకల్పన ఉందని ఇందు కోసం గ్రామ చరిత్రను అధ్యయనం చేసి పూర్తి వివరాలను పర్యాటకులకు అందిస్తామన్నారు. గ్రామీణులకు ప్రత్యేకంగా శిక్షణను కూడా ఇస్తున్నామని, అతిధ్యానికి సంబంధించిన మెళుకువలు, గైడ్లుగా ఏలా వ్యవహరించాలి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నామన్నారు. పర్యాట




కులు గ్రామీణుల నివాసాలలోనే బస చేస్తారని, అయితే మలి దశలో ప్రతి గ్రామంలోనూ ఒక కార్యకలాపాల కేంద్రాన్ని ఏర్పాటు చేసి అక్కడ అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకోనున్నామన్నారు. అయా గ్రామాలలో నడకతో చిరు పర్యటన ద్వారా అంతా చూడగలిగేలా స్పష్టమైన ప్రణాళిక ఉంటుందన్నారు

పర్యాటకుల స్వర్గధామం కొండపల్లి కోట


● అత్యంత సుందరంగా ఒక ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి
● నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రాజుల ఫోటోలతో గ్యాలరీ
● దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌లోనే మొదటిగా మనమే ఏర్పాటు
● రాష్ట్ర పురావస్తు , ప్రదర్శన శాలల శాఖ కమీషనర్ జి.వాణీమోహన్

విజయవాడ, సూర్య బ్యూరో : కొండపల్లి కోటను నూతన సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత సుందరంగా ఒక ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర పురావస్తు, ప్రదర్శన శాలల శాఖ కమీషనర్ జి.వాణీమోహన్ తెలిపారు. శుక్రవారం కొండపల్లి కోటలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర పురావస్తు మరియు ప్రదర్శన శాలల శాఖ కమీషనర్ జి.వాణీమోహన్ మాట్లాడుతూ కొండపల్లి కోటలో ప్రత్యేకంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రాజుల ఫోటోలతో ఫొటో గ్యాలరీ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందన్నారు. రాజు ఫొటో పై స్మార్ట్ ఫోన్ ఉంచితే ఆ రాజు పరిపాలించిన కాలం ప్రత్యేకతలు






ఆయన మాటలలోనే వినిపించటాన్ని ఫొటో ఫ్రేమ్ మాట్లాడటం అంటారన్నారు. అదే విధంగా కొండపల్లి బొమ్మలపై మొబైల్ ఫోన్ ఉంచితే బొమ్మలు కదులుతూ నాట్యం చేస్తాయన్నారు. ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని భారతదేశంలో ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌లోనే మొదటిగా మనమే ఏర్పాటు చేస్తున్నామన్నారు. అగ్‌మెంటెడ్గ రియాలిటీ ఆబ్జెక్టివ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటుల్లోకి తీసుకురావటంతో సాధ్యమైందన్నారు. గత సంవత్సరం కాలంగా కొండపల్లి కోటలో రూ.10 కోట్లతో చేపట్టిన వునరుద్ధరణ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 3, 4 తేదీలలో కొండపల్లి ఉత్సవాల సందర్భంగా ప్రారంభిస్తారన్నారు. దీంతో ప్రజలు కొండపల్లి కోట వైభవాన్ని చూసే అవకాశం ఏర్పడుతుందన్నారు. వునరుద్ధరణ పనులు చేపట్టక ముందు కొండపల్లి కోట గోడలు దాదాపు శిథిలావస్తకు చేరుకున్నాయన్నారు. వునరుద్ధరణ పనులు చేపట్టడంతో కొండపల్లి కోట అత్యంత సుందరంగా తయారైందన్నారు. కేంద్ర ఆర్కియాలజీ శాఖ నిబంధనల ప్రకారం సిమెంట్, ఇటుకులు వాడకుండా సహజసిద్ధమైన కలబంద, సున్నం, కరక్కాయలు, గోగునారతో పనులు చేపట్టాల్సి ఉందన్నారు. ఇపడు కోట పనులలో దాదావు వాటిని ఉపయోగించే చేశామన్నారు. అయితే దీనికి సంబంధించి తర్ఫీదు పొందిన శ్రామికులు కావాల్సి ఉందని అందుకే పనులు అంత వేగంగా చేయడానికి వీలుపడటం లేదన్నారు. గజశాల, దర్బార్ హాల్, రంగమహల్, రాయల్ క్వార్టర్స్, దివాన్‌ఇఖాస్, మార్కెట్ యార్డ్, ధాన్యాగారం, జైల్‌ఖానా, తోప్ ఖానా, అత్త, కోడళ్ల చెరువులు, హనుమాన మండపం పనులను దశల వారీగా చేపట్టి ప్రజలకు అందుబాటుల్లోకి తీసుకువస్తామన్నారు. క్రీ.శ 11వ శతాబ్దం నుంచి 20వ శతాబ్దం వరకు కొండపల్లి కోటను కాకతీయులు, రెడ్డిరాజులు, కృష్ణదేవరాయులు, మొగల్స్, కులీకుతుబ్ షాహీలు, బ్రిటీష్ వాళ్లు కొండపల్లి కోటను ఒక మిలటరీ స్థావరంగా ఏర్పాటు చేసుకున్నారన్నారు. కొండపల్లి కోట కృష్ణానది ప్రక్కన ఉండటం, ఇంకో పక్క మచిలీపట్నం పోర్టుకు దగ్గరగా ఉండటం కొండపల్లి ఒక ప్రముఖ వాణిజ్య కేంద్రంగా విలసిల్లడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కొండపల్లి కోటలో త్రీడి ప్రొజెక్షన్ మ్యాపింగ్ ప్రదర్శన ద్వారా రోజుకు రెండు షోలు 30 నిమిషాల పాటు 300 నుంచి 400 మంది వరకు ప్రజలు కూర్చుని చూసే విధంగా కొండపల్లి కోట చర్త్రి ను



ప్రదర్శిస్తామన్నారు. కొండపల్లి బొమ్మలు ప్రపంచ ప్రసిద్ధి చెందినవని, ఇప్పటికే సెలవు దినాల్లో కొండపల్లి కోటను 400 మంది పర్యాటకులు సందర్శిస్తున్నారని, మామూలు రోజులలో 100 మంది వరకు తమ కుటుంబ సభ్యులతో గడిపేందుకు వస్తున్నారన్నారు. త్రీడి ప్రొజెక్షన్ మ్యాపింగ్‌తో రాబోయే రోజుల్లో వేలమంది కొండపల్లి కోటను సందర్శిస్తారనడంలో సందేహం లేదన్నారు. కొండపల్లి కోటను సందర్శించే పర్యాటకులకు రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి కూడా సన్నాహాలు చేస్తున్నామన్నారు. యువజన సర్వీసుల శాఖ అడ్వంచర్ స్పోర్ట్స్‌ను కొండపల్లి కోటలో నిర్వహిస్తుందని ఇందులో 16 రాష్ట్రాలు, 6 దేశాల నుంచి 250 మంది పాల్గొంటున్నారన్నారు. ఈ ప్రాంతం రాక్ క్లైంబింగ్, రోప్ క్లింబింగ్ కు అనుకూలంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం కొండపల్లి ఉత్సవాలను ఫిబ్రవరి 3,4 తీదీలలో నిర్వహిస్తామన్నారు. కొండపల్లి కోట ను సందర్శించే పర్యాటకులకు క్యాంటీన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. మనం చేసే అభివృద్ధి, వునరుద్దరణ పనులతో కొండపల్లి కోట సుందరంగా తయారై పర్యాటకులను పెద్దఎత్తున ఆకట్టుకుంటుందన్నారు. విజయవాడ నుండి కొండపల్లి కోట 20 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. మరిన్ని వివరాలకు కొండపల్లి పోర్ట్ యాప్‌ను డౌన్‌లోడ్గ చేసుకుని పొందవచ్చన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విజయవాడలోని బాపూజీ మ్యూజియంను తీర్చిదిద్దామని, రెండు, మూడు నెలలో ప్రారంభిస్తామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటి డైరెక్టర్ మల్లికార్జున్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



8.5 కోట్లతో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకును ప్రారంభించిన మంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట, సూర్య ప్రతినిధి : చిలకలూరిపేట శ్రీనివాసకాలనీలో రూ 8.5 కోట్లతో నిర్మించిన ఓవర్‌హెడ్గ ట్యాంకును మంత్రి ప్రత్తిపాటి ప్రారంభించారు. అమత్ మొదటి విడత నిధులతో ఓవర్‌హెడ్గ ట్యాంకు నిర్మాణం ఈ ట్యాంకు ద్వారా ఐదు వార్డుల ప్రజలకు మెరుగైన తాగునీరు సరఫరా. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధనిక రాష్ట్రాలలో కూడా లేని విధంగా ఏపి సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. లోటు బడ్జెట్ ఉన్న ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. విభజన హామిల్ని అమలు చేయాలన్న భాద్యతలను కేంద్రం విస్మరించిందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రస్తవనే లేదన్నారు. విడిపోయిన రాష్ట్రాన్ని ఆదుకోల్సింది పోయి కేంద్రం ఏపిపై వివక్ష చూపి అన్యాయం చేసిందన్నారు. విశాఖ రైల్వే జోన్ వంటి ప్రాజెక్టులపై బడ్జెట్ ప్రతిపాదనలే లేవన్నారు. రైతులపై కేంద్ర ప్రభుత్వానికి ఏమ్రాం కనికరం లేదన్నారు.కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు లాభదాయకం ఉందన్నారు. కేంద్ర మద్ధతు ధర ప్రకటిస్తుంది కాని రైతుకు అందడం లేదన్నారు. రైతులకు రూ 6 వేలు ఏమ్రాం సరిపోదన్నారు. ఆకరి బడ్జెట్‌లో కూడా ఏపికి మొండి చేయి చూపించారన్నారు. తెలుగుజాతికి మోసం కేంద్రానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చేప్తారన్నారు. జగన్ మోడీని ఎదిరించలేక చంద్రబాబును విమర్శలు చేస్తున్నారన్నారు. ఎన్నికల తర్వాత జగన్ కనుమరుగవుతారన్నారు.

విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టుల

నియామకాలకు అనుమతి

మంత్రి కిమిడి కళావెంకటరావు




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగం సంస్థల్లో ఖాళీలుగా ఉన్న అన్ని ఉద్యోగాలు భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని. ముఖ్యంగా విద్యుత్ శాఖలో ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖలో ఏపి ట్రాన్స్కో,ఏపి ఎస్పీడీసీఎల్, ఏపి ఈపీడిసియల్ సంస్థల్లో అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి శుక్రవారం నోటిఫికేషన్లు విడుదల చేశినట్లు మంత్రి కళావెంకటరావు తెలిపారు. మొత్తంగా 206 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చామని దీనిలో 171 పోస్టులు ఏపి ట్రాన్స్కో, 20 పోస్టులు ఏపి ఎస్పీడీసీఎల్, 15 పోస్ట్ లు ఏపి ఈపిడిసియల్ ద్వారా నియామక ప్రకటన జారీచేశామన్నారు.విద్యుత్ సంస్థలైన ఏపి ట్రాన్స్ కో, ఏపిడిస్కమ్స్ సమావేశంలో పెరిగిన విద్యుత్ వినియోగదారుల అవసరాలు, ప్రాజెక్ట్ అవసరాలకు అనుగుణంగా ఈనియామకాలు చేపట్టాలని ఉన్నతాధికారుల సమావేశంలో నిర్ణయించామని విద్యుత్ శాఖ మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు.


బిసిలపై చంద్రబాబుది కపట ప్రేమ

బి.సి. చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాస్

విజయవాడ, సూర్య బ్యూరో : జయహో బిసి సభల పేరుతో బిసిలపై చంద్రబాబు కపటప్రేమ కనబరిచారని, తన ఓటు రాజకీయాలతో బిసిలను మరోసారి మభ్యపెడుతున్న చంద్రబాబు కుట్రలను బిసిలు గమనించాలని బి.సి. చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ విమర్శించారు. శనివారం కొత్తపేటలోని కొరగంజి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 2014 నుంచి అన్నివిధాలుగా బిసిల వెన్ను విరిచిన చంద్రబాబు ఇప్పుడు బిసిల జపం చేయడం కేవలం ఓట్ల రాజకీయంగానే వుందన్నారు. బిసిల ప్రభుత్వం అని చెప్పుకుంటున్న చంద్రబాబు 5 రాజ్యసభ సీట్లలో ఒక్కటి కూడా బీసీలకు ఇవ్వలేదని ఆయన ధ్వజమెత్తారు. గతంలో ఇచ్చిన రెండు కేంద్రమంత్రి పదవుల్లో ఒక్కటి కూడా బిసిలకు ఇవ్వలేదని అన్నారు. అలాగే శాసనసభా స్థానాలను జనాభా ప్రకారం కేటాయిస్తామని చెప్పి మొండిచెయ్యి చూపించారని అన్నారు. మళ్లీ తనను గెలిపిస్తే బిసిలను ఉద్ధరిస్తానని చంద్రబాబు మొసలికన్నీరు కారుస్తున్నారని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా 93 కులాలకు గాను బిసిల్లో 139 కులాలుగా చేర్చి బిసిలకు తీవ్ర అన్యాయం



చేసిందని అన్నారు. నేటి తెలుగుదేశం ప్రభుత్వం కావులను బిసిల్లో చేర్చి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రాష్ట్ర జనాభాలో 14 శాతం వున్న కావులను 2 వేల కోట్లను ఇచ్చిన చంద్రబాబు 56 శాతం వున్న బిసిలకు బిసి కార్పొరేషన్ ద్వారా 150 కోట్లు మ్రామే కేటాయించిన ప్రభుత్వం బిసిల ప్రభుత్వం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. అలాగే గతంలో బిసి న్యాయవాదులు జడ్జీలుగా పనికిరారని చంద్రబాబు గతంలో కేంద్రానికి లేఖలు రాసారని విమర్శించారు. గత 1983 నుంచి ఇప్పటివరకూ తెలుగుదేశం ఒక్క బిసిని కూడా ముఖ్యమంత్రిని చేయలేదని , మరి వాళ్లదెలా బిసి ప్రభుత్వం అవుతుందని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో ఏ పార్టీవారు బిసిలకు ఎక్కువసీట్లు ఇస్తే ఆ పార్టీని గెలిపించేందుకు తాము కృషిచేస్తామని చెప్పారు. విలేకరుల సమావేశంలో బిసి చైతన్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు రమణయ్య, కార్యదర్శి బండి ఆదికృష్ణ, ప్రకాశం జిల్లా కమిటీ అధ్యక్షురాలు మల్లెం అంజమ్మ, ప్రధాన కార్యదర్శి మన్నెం రాధ పాల్గొన్నారు.



ఇక అమెరికా గ్రీన్ కార్డు హుళక్కి

ట్రంప్ నిర్ణయాలతో ప్రవాసీయులు బెంబేలు

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక విదేశీయులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దేశీయులకు అమెరికా పౌరసత్వం ఇచ్చే విషయంలో ట్రంప్ ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తోంది. భారతీయుల్లో చాలా మంది అమెరికాలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు నైపుణ్య వీసా ద్వారా గ్రీన్ కార్డు పొందటం ద్వారా అక్కడ శాశ్వతంగా ఉండే చోటు సంపాదించే మార్గాన్ని ఎంచుకునేవారు. కానీ తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకు వచ్చిన తాజా నిబంధనలతో అక్కడి కార్పొరేట్ సంస్థలు స్థానికుల వైపు చూడటం ఆరంభించాయి. దీంతో భారత్ నుంచి వలస వచ్చే ఇంజనీర్లు, డాక్టర్లు, ఎంబీఏల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడుతోంది. ఇక గ్రీన్‌కార్డు ప్రాసెస్ చేసేందుకు పట్టే కాలం ఏకంగా 7 నుంచి 8 ఏళ్లకు పెరిగింది. దీంతో భారతీయులు పౌరసత్వం కోసం ఎంతోకాలం ఎదురుచూడాల్సి ఉంటుంది. ట్రంప్ నిర్ణయాలతో గ్రీన్ కార్డు దొరకటం గగన కుసుమమే అవుతోందన్న భావన సర్వత్రా వ్యక్తం అవుతోంది.

అగ్రరాజ్యం అమెరికాలో ఎలాగైనా ఉద్యోగం సంపాదించాలని.. అక్కడే స్థిరపడిపోవాలన్నది చాలా మంది భారతీయ యువత కల. దానికోసం అహోరాత్రులు కష్టపడుతుంటారు. అమెరికా వెళ్లిన అనేకమందికి గ్రీన్ కార్డు శాశ్వతంగా అక్కడే సెటిలైపోడానికి వీలు కల్పించే చట్టపరమైన వెసులుబాటు. కానీ ఇది లభించడం నానాటికీ గగనమైపోతోంది. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడయ్యాక విదేశీయులకు అమెరికా పౌరసత్వం ఇచ్చే విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. గత దశాబ్దకాలంలోని గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టంగా అర్ధమవుతోంది. ప్రస్తుతం పౌరసత్వం విషయంలో అమెరికా ధోరణి చూస్తుంటే .. భారతీయులు తమ అమెరికా కల కోసం ఎంతో సహనంతో నిరీక్షించాల్సిందేన్నది నిపుణుల మాట. అమెరికా కార్పొరేట్ సంస్థలు స్థానికులవైపు చూస్తుండటంతో భారతనుంచి వలస వచ్చే ఇంజనీర్లు, డాక్టర్లు, ఎంబీఏల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో చట్టంలో మార్పులు చేయకపోతే వీరిలో అధిక సంఖ్యాకులు చనిపోవడమో లేక వేరేదేశాలకు తరలిపోవడమో జరుగుతుంది

గత ప్రభుత్వాల ఉదారత్వం

గత 30ఏళ్ల గణాంకాలను పరిగణలోకి తీసుకుంటే.. 2008లో అమెరికా ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించిందని చెప్పక తప్పదు. ఆ ఏడాది 65,971 మందికి పౌరసత్వాన్ని ఇచ్చింది. 1995–2000 మధ్య కాలంలో ఏడాదికి 1,20,000 చొప్పున భారత్ నుంచి అత్యంత నైపుణ్యం గల వారు అమెరికాకు వలస వెళ్లారు. 1990 నుంచి అమెరికా పౌరసత్వం పొందుతున్న వలసదారుల్లో చైనా, మెక్సికో దేశీయులు తొలి రెండు స్థానాల్లో, భారతీయులు మూడో స్థానంలోనూ ఉన్నారు. భారతీయుల్లో చాలా మంది అమెరికా పౌరసత్వాన్ని పొందేందుకు.. నైపుణ్య వీసా ద్వారా గ్రీన్కార్డు పొంది తద్వారా అమెరికా పౌరసత్వం సంపాదించే మార్గాన్ని ఎంచుకునేవారు.

మనోళ్లే టాప్

అగ్రరాజ్యం అమెరికాలో శాశ్వత నివాసంపై మక్కువ పెంచుకున్న విదేశీయుల్లో మనోళ్లే టాప్‌లో ఉన్నారు! ఆ దేశంలో గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో నాలుగింట మూడొంతులు ప్రవాస భారతీయులే. ఇప్పుడు వారందరికీ ఆ సౌకర్యం లభించాలంటే ఓ జీవిత కాల నిరీక్షణ తప్పదు! అమెరికా నిబంధనల ప్రకారం ఒక ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా జారీ చేసే గ్రీన్ కార్డుల్లో ఒకే దేశానికి ఏడు శాతానికి మించి ఇవ్వరు. 2018 ఏప్రిల్ 20 నాటికి గ్రీన్‌కార్డు కోసం మొత్తం 6,32, 219 మంది భారతీయుల దరఖాస్తులు పెండింగ్‌లోఉన్నాయి. కానీ ఈ ఏడాది మొత్తం 3,95,025 గ్రీన్ కార్డు దరఖాస్తులు అమెరికా పౌరసత్వం, వలస సేవల సంస్థ(యూఎస్సీఐఎస్)కు అందగా.. వాటిలో 3,06,601 దరఖాస్తులు భారతీయులవే ఉన్నాయి. ఇక ఆ తర్వాతి స్థానంలో చైనీయులు ఉన్నారు. చైనాకు చెందిన వలసవాసులు 67,031 మంది గ్రీన్కార్డు కోసం నిరీక్షిస్తున్న వారి జాబితాలో ఉన్నారు. చైనా తర్వాతి స్థానాల్లో ఎల్ సాల్వడార్(7,252), గ్వాటెమాలా(6,027), హోండురస్(5,402), ఫిలిప్పీన్స్(1,491), మెక్సికో(700), వియత్నాం(521) ఉన్నాయి. దీనిని బట్టే మన దేశం నుంచి నైపుణ్యం ఉన్న ఐటీ ఉద్యోగులు ఎంత భారీ సంఖ్యలో అమెరికా వలసవెళ్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అమెరికా చట్టాల ప్రకారం ఏడు శాతం నిబంధన అమలైతే.. మూడు లక్షలకు పైగా ఉన్న ఈ గ్రీన్కార్డు ఆశావహులందరికీ తమ కల నెరవేరాలంటే కనీసం 25 ఏళ్ల నుంచి గరిష్ఠంగా 92ఏళ్ల వరకు పడుతుంది. కొత్తగా అమెరికాలో 22ఏళ్ల వయసున్న భారత యువకుడు ఐటీ ఉద్యోగంతో అక్కడ అడుగుపెట్టి.. గ్రీన్కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే అది లభించేసరికి అతడి వయసు 114 ఏళ్లకు చేరుతుందని ఓ అంచనా!

మూడు కేటగిరీల్లో

ఈ కార్డుల మంజూరు మూడు కేటగిరీల్లో జరుగుతుంది. అత్యంత నైపుణ్యం గలవారిని ఈబీ–1, మంచి ప్రొఫెషనల్ డిగ్రీ ఉన్నవారిని ఈబీ–2, బ్యాచిలర్ డిగ్రీ ఉన్న వారిని ఈబీ–3 కేటగిరీల కింద చేర్చారు. కేటో లెక్క ప్రకారం– ఈబీ–1 కింద 34, 824 మంది భారతీయుల దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయి. వీరి భార్యలు (లేదా భర్తలు), పిల్లలు కలుపుకొంటే మరో 48, 754 మంది. ఈ మొత్తం 83, 578 మంది ఈబీ–1 కిందకు వస్తారు. వీరికి ఆరేళ్లలోగా గ్రీన్‌కార్డు లభించే అవకాశం ఉంది. ఈబీ–3 కేటగిరీ వారు 17 సంవత్సరాలు ఎదురుచూడాలి. ప్రస్తుతం 54, 892 మంది అప్లికేషన్లు పరిశీలనలో ఉన్నాయి. వీరి భార్యాపిల్లలు 60, 381 మంది అదనం.. మొత్తం కలుపుకొంటే 1, 15, 273 మందికి ఇవ్వాలి.

ఉద్యోగుల లెక్క తప్పనిసరి

కొత్త నిబంధనల ప్రకారం ప్రస్తుతం తమ దగ్గర పనిచేస్తున్న విదేశీ ఉద్యోగుల లెక్కలు తప్పనిసరిగా ఉద్యోగ సంస్థలు వెల్లడించాల్సి ఉంటుంది. ఈ సమాచారం చాలా కీలకం అవుతుందని చెబుతున్నారు. ఈ సమాచారం ఆధారంగానే అమెరికా ప్రభుత్వం హెచ్ 1 బి వీసాలను మంజూరు చేస్తుందని కథనం. దేశీయంగా ఆ ఉద్యోగానికి ఎవరూ అందుబాటులో లేరని శాఖ ధ్రువీకరించిన తర్వాతే విదేశీ నిపుణుల నియామకాలకు సంస్థలకు అవకాశం కల్పిస్తారు. దీనికి అనుగుణంగా కార్మిక నిబంధనల దరఖాస్తులో మార్పులు జరిగాయి. దేశంలో ఉన్న హెచ్ 1 బి వీసా నిపుణుల ఉద్యోగుల పరిస్థితుల సమాచారం మొత్తం సేకరించాలని ప్రభుత్వం తలపెట్టింది. దీని ప్రభావం భారతీయ హెచ్ 1 బి వీసాదారులపై అదికంగా ఉండవచ్చని భావిస్తున్నారు.



కొత్త హెచ్1–బి ఫైలింగ్ నియమాలు



అమెరికా తన కొత్త హెచ్1–బి ఫైలింగ్ నియమాలను ప్రకటించింది. ఏప్రిల్ నుంచి అమల్లోకి వచ్చే ఈ నియమాల ప్రకారం అమెరికా యూనివర్సిటీల నుంచి అడ్వాన్స్‌డ్ డిగ్రీలు పొందిన విదేశీ ఉద్యోగులకు ప్రాధాన్యత ఇస్తారు. దీంతో భారత్, చైనా వంటి దేశాలలో ఉన్నత విద్య అభ్యసించిన నిపుణులపై ప్రతికూల ప్రభావం పడేలా ఉంది. అమెరికా యూనివర్సిటీలలో చదవని భారతీయ నిపు ణులకు హెచ్1–బి వీసా దొరకడం కష్టమే. ఇకపై హెచ్ 1–బి వీసాలు కావాలంటేఎలక్ట్రానిక్ రిజిస్ట్రే షన్ తప్పనిసరి. ఏప్రిల్ 1 నుంచి ఈ కొత్త నియమాన్ని ఫెడరల్ రిజిస్టర్‌లో ప్రచురించనున్నట్టు పీటీఐ వార్తాసంస్థ తెలిపింది. ఈసారి రెగ్యులర్ క్యాప్ లాటరీ ప్రక్రియలో అమెరికా మాస్టర్స్ డిగ్రీ కలిగిన వారికి ప్రాధాన్యమిస్తారు. ఆన్‌లైన్‌లో ఈ కొత్త ప్రక్రియలో దరఖాస్తు నమోదు చేసుకుంటే ఏప్రిల్ 1 నుంచి మొదలయ్యే హెచ్–1బీ 2020 నాటికి మాత్రం ఇది అందుబాటులోకి రాదు. ఈ సులువైన మార్పులు హెచ్1–బి వీసా కార్య క్రమం మెరుగ్గా నడిచేందుకు దోహద పడుతుందని యుఎస్ సీఐఎస్ డైరెక్టర్ ఫ్రాన్సిస్ సిస్నా తెలి పారు. కొత్త సిస్టమ్ తో ఎంప్లాయర్ల ఖర్చు తగ్గుతుందని అమెరికా మాస్టర్స్ లేదా ఉన్నత డిగ్రీ ఉన్న విదేశీ ఉద్యోగులను నియమించు కొనాలనుకొనే అమెరికా ఎంప్లాయర్లకు హెచ్1–బి లాటరీ ద్వారా కొన్నేళ్లు ముందుగానే సెలెక్షన్ పొందే అవకాశం కలుగుతుందని చెప్పారు. అమెరికాలో తాత్కాలికంగా ఉద్యోగం చేసేందుకు విదేశీయులకు ఇచ్చే అనుమతి పత్రమే హెచ్–1బీ వీసా. వివిధ రంగాల్లో ప్రత్యేక నైపుణ్యం ఉన్నవారికి ఇవి జారీ చేస్తారు. హెచ్1–బీ వీసా పొందిన నిపుణులను నియమించుకొనేందుకు అమెరికా కంపెనీలు మొగ్గు చూపుతాయి. వృత్తి నిపుణులకు అమెరికా ఏటా 65 వేల వరకు వీసాలు ఇస్తోంది. ఈ హెచ్–1బీ వీసా పొందే విదేశీయుల్లో 70%కి పైగా భారతీయులే.

కేటో ఏంచెవుతోందంటే

గ్రీన్‌కార్డుల మంజూరు అనేది ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్న ప్రాతిపదిక మీద జరగదు. సగటున ప్రతీ కేటగిరీకీ 40,040 కార్డులు ఇస్తారు. ఇందులో దేశాల వారీగా, వివిధ నిబంధనల ప్రకారం కేటాయింపులు జరుగుతాయి. అయితే 2017లో మొత్తం 22,602 మందికి గ్రీన్ కార్డులు మంజూరు చేశారు. వీరిలో ఈబీ–1 కింద 13,082 మందికి, ఈబీ–2 కింద 2879 మందికి, ఈబీ–3కింద 6641 మందికి ఈ కార్డులు ఇచ్చారు. ఉదాహరణకు ఈబీ–2 కేటగిరీని తీసుకుంటే– నిరుడు దీని కింద ఇచ్చిన కార్డుల్లో కేవలం 18శాతం మంది మాత్రమే భారతీయులు. ఇలా 2017లో అమెరికా జారీ చేసిన గ్రీన్ కార్డులను ఆధారం చేసుకుని కేటో ఇనిస్టిట్యూట్ అనే అధ్యయన సంస్థ ఈ విషయంపై వెల్లడించిన తాజాగా నివేదికలను అనుసరించి చూస్తే అడ్వాన్సుడు డిగ్రీలు కలిగి ఉండి– అద్భుత ప్రతిభా సామర్థ్యాలు, నైపుణ్య ం గల భారతీయులు అన్నింటి కంటే పెద్ద కేటగిరీ ఈబీ–2 కోసమే అర్జీలు చేసుకున్నారు. వీరికి గ్రీన్‌కార్డు రావడానికి కోసం 151 సంవత్సరాల పాటు ఎదురుచూడాలి. తాజా నిర్ణయాలతో గ్రీన్‌కార్డు ప్రాసెస్ చేసేందుకు పట్టే కాలం ఏకంగా 7 నుంచి 8 ఏళ్లకు పెరిగింది. దీంతో భారతీయులు పౌరసత్వం కోసం ఎంతోకాలం ఎదురుచూడాల్సి ఉంటుంది. ఈబీ–2. కేటగిరీ కింద –ప్రస్తుత చట్టం ప్రకారం ప్రతీ దేశం నుంచి 7 శాతం మందికి మాత్రమే గ్రీన్‌కార్డు కేటాయింపు అవకాశం ఉంటుంది.



వలస సేవల విభాగం లెక్క ఇది

అమెరికా వలస సేవల విభాగం (యూఎస్‌సీఐఎస్) ప్రకారం ఈ కేటగిరీ కింద 2,16, 684 మంది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీరి జీవిత భాగస్వాములు, వీరు కాక పిల్లలు మరో 3, 25,819 మంది.. అంటే మొత్తం 6,32, 219 మంది భారతీయులు ప్రస్తుతం గ్రీన్‌కార్డుల కోసం ఎదురుచూస్తున్నట్లు లెక్క. వీటిన్నటినీ మొత్తంగా చూసి–గ్రీన్‌కార్డు కోసం వచ్చిన ప్రాథమిక దరఖాస్తుదారుల సంఖ్యను లెక్క తీస్తే లక్షల మంది ఉన్నట్లు తెలిపింది.

సాయం పొందితే హుళక్కే

ఆహారం, నగదు సాయం రూపంలో ప్రభుత్వ లబ్ధి పొందిన, పొందుతున్న వలసదారులకు గ్రీన్‌కార్డుల్ని నిరాకరించాలన్న ప్రతిపాదిత నిబంధనపై సెప్టెంబర్ 21న అమెరికా హోం ల్యాండ్ సెక్యూరిటీ(డీహెచ్ఎస్)కార్యదర్శి సంతకం చేశారు. ఆ శాఖ వెబ్‌సైట్లో వివరాల్ని అందుబాటులో ఉంచారు. అంటే ఇక నుంచి నివాస హోదా మార్పు లేదా వీసా కోరుకునేవారు.. అలాగే అమెరికాలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న వలసదారులు.. ఇంతకు ముందెన్నడూ ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ధి పొందలేదని వలసదారులు నిరూపించుకోవాలి అని కొత్త నిబంధన పేర్కొంటోంది. ఈ క్రమంలోనే సెక్షన్ 8 కింద ఇచ్చే హౌసింగ్ వోచర్లను వాడుకుంటున్న వలసదారులకు గ్రీన్ కార్డులు నిరాకరించాలని నిర్ణయించింది. ఆహారం, నివాసం కోసం అమెరికాలో లక్షలాది మంది వలసదారులు ప్రభుత్వ సాయంపై ఆధారపడ్డారు. ఆ దేశంలో చట్టబద్ధంగా నివసించేందుకు, పని చేసుకునేందుకు వీలుగా గ్రీన్ కార్డు పొందాలంటే ఇప్పుడు వారంతా ప్రభుత్వం నుంచి అందే ఆర్థిక సాయాన్ని ఆశించకూడని తప్పని పరిస్థితిని కల్పించారు. మెడికేర్ కింద తక్కువ ఖర్చుతో మందులు అందుకుంటోన్న వలసదారులకు కూడా వీసా నిరాకరించే అవకాశముంది. ఇప్పటికే గ్రీన్కార్డులు పొందిన వారిపై ఈ నిర్ణయం ప్రభావం ఉండదు. న్యాయబద్ధంగా నివాస హోదా సాధించుకున్న వలసదారులు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందకుండా చూసేందుకే ఈ నిర్ణయమని అమెరికా న్యాయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

ఇప్పటికే గ్రీన్‌కార్డులు పొందిన వారిపై ఈ నిర్ణయం ప్రభావం ఉండదని, న్యాయబద్ధంగా నివాస హోదా సాధించుకున్న వలసదారులు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందకుండా చూసేందుకే ఈ నిర్ణయమని అమెరికా న్యాయ నిపుణులు విశ్లేషిస్తునప్పటికీ ట్రంప్ నిర్ణయం పూర్తిగా అమల్లోకి వస్తే ఏడాదికి 3. 82 లక్షల మంది వలసవాదులపై ప్రభావం చూపే అవకాశముంది. ముఖ్యంగా అమెరికాలో నివసిస్తోన్న వేలాది మంది భారతీయులపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడనుందన్నది వాస్తవం.

–సత్యగోపాల్, హైదరాబాద్

ఇబ్బందులు వాస్తవమే



కొత్త నిబందనల ప్రకారం హెచ్–1–బి విసాను పొందటం చాలా క్లిష్టమే. నిజానికి ఈ పరిస్థితి తయారు కావటానికి గత ప్రభుత్వాలు చూసీ చూడనట్టు వ్యవహరించడమే కారణమన్నది వాస్తవమే. అమెరికాలో విదేశీ ఉద్యోగాలు పొందుతున్న 'హెచ్ 1 బీ' వీసాల కోసం ఇప్పటి వరకు అందించిన సమాచారం అందినట్టు స్పష్టమైన ఆధారాలు ఉన్నందునే ఈ 'వీసా'ల మంజూరు ప్రక్రియపై సమగ్ర దర్యాప్తునకు ట్రంప్ ఆదేశాలు జారీ చేసినట్టు కనిపిస్తోంది. ఇందులోని వాస్తవాలు వెలికి తీసే ప్రక్రియలో ప్రభుత్వ సంస్థలే నకిలీ విద్యాలయాలను సృష్టించి తెరచాటుగా ఉంటూ ఇక్కడ స్థిరపడిపోవాలని చూసిన వారిని వల వేసి పట్టుకున్నట్టు కనిపిస్తోంది. ప్రస్తుతం తమ దగ్గర పనిచేస్తున్న విదేశీ ఉద్యోగుల లెక్కలు తప్ప నిసరిగా వెల్లడించాల్సి రావటం ఈ సమాచారం ఆధారంగానే అమెరికా ప్రభుత్వం హెచ్ 1 బి వీసా లను మంజూరు ఉంటుందని ఇక్కడి అధికారులు చెపుతున్నారు. దీని ప్రభావం భారతీయ హెచ్ 1 బి వీసాదారులపై అదికంగా ఉంటుందన్నది కూడా వాస్తవమే. అమెరికా వచ్చి, ఉద్యోగాలలో స్థిరపడాలనుకునేవారు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నది నిజం. అయితే ఖచ్చిత సమాచారం అందజేత ద్వారా హెచ్ 1 బి వీసా పొందే ఆస్కారం ఉందన్న అధికా రుల వాదనలు ఎంత వరకు వాస్తవ రూపం దాలుస్తాయో? చూడాలి.

– సూర్య పప్పు, గెల్బర్ట్, అరిజోనా



రెండు దశాబ్దాల తరువాత మళ్లీ



దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి జీవిత చరిత్రలో ఆయన చేపట్టిన పాదయాత్ర ఎంతో ప్రాముఖ్యతను సంపాదించుకుంది. ఆ పాదయాత్రలోని కీలక ఘట్టాలను ఆధారంగా చేసుకుని రూపొందించిన సినిమా యాత్ర. మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి పాత్రలో నటించారు. 70 ఎం.ఎం.ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మహి.వి.రాఘవ్ దర్శకత్వంలో విజయ్ చిల్లా, శశిదేవి రెడ్డి నిర్మించిన యాత్ర చిత్రం ఫిబ్రవరి 8న విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఫంక్షన్ హైదరాబాద్‌లో జరిగింది.

నిర్మాత విజయ్ చిల్లా మాట్లాడుతూ.. శ్యామ్ దత్‌గారి వల్లే ఈ సినిమా చేస్తున్నాం. ఆయనే ఈ సినిమా కథను మమ్ముట్టిగారి వద్దకు తీసుకెళ్లారు. మమ్ముట్టిగారు మా కథను నమ్మడమే కాదు.. గొప్ప సహకారం అందించారు. మా సినిమాటోగ్రాఫర్ సత్య, మ్యూజిక్ డైరెక్టర్ కె, ఆర్ట్ డైరెక్టర్స్ రామకృష్ణగారు, మోనికగారు, ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్‌గారు బ్యాక్‌బోన్‌లా నిలిచారు. సీతారామశాస్త్రిగారు ఐదు పాటలను ఐదు సిచ్యువేషన్స్‌కు తగ్గట్టు రాశారు.. అన్నారు.

మహి.వి.రాఘవ్ మాట్లాడుతూ.. మమ్ముట్టిగారికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఈ సినిమాలో చూసిన యాక్టింగ్ అంతా ఆయన గొప్పతనమే. ఓ మెంటర్‌లా నన్ను నడిపించారు. ఓ సినిమా అనేది మొత్తం టీమ్‌కు సంబంధించిన వర్క్. కథ మాత్రమే నాది. అక్కడి నుండి సినిమాగా రూపొందే క్రమంలో నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎందరో సహకారం అందించారు. ఇది అందరి సినిమా.. అన్నారు.

మమ్ముట్టి మాట్లాడుతూ.. నేను తెలుగు మాట్లాడలేను. కానీ అర్థం చేసుకుంటాను. కానీ సినిమా కోసం కష్టపడి నేర్చుకున్నాను. నాకు తెలుగు భాష అంటే చాలా ఇష్టం. ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని తెలుగు భాషను పిలుస్తారు. కవితాత్మకమైన భాష. 21 ఏళ్ల తర్వాత తెలుగులో సినిమా చేయడానికి చాలా ఎగ్జయిట్ అయ్యాను. రాజశేఖర్ రెడ్డిగారి జీవితంలో చేసిన పాదయాత్ర అనే ఘటనకు సంబంధించిన కథ. ఆయన స్క్రిప్ట్‌తో కన్విన్స్ అయ్యాను. సినిమా ప్రారంభానికి ముందుగానే డైలాగ్స్ తీసుకుని నేర్చుకుని చేశాను. తప్పులున్నా కరెక్ట్ చేసుకుని నటించాను. తెలుగులో నేను నటించిన మూడో స్ట్రయిట్ తెలుగు మూవీ. ఎంతో మంది వై.ఎస్.ఆర్‌గారిని వారి గుండెల్లోపెట్టుకుని ఉన్నారు. అలాంటి వారి గుండెల్లో నన్ను కూడా కాస్త పెట్టుకుంటారని భావిస్తున్నాను. ఆయన్ను ప్రేమించిన దానిలో నన్ను 1 శాతం ప్రేమిస్తే చాలు.. అన్నారు!!

సచిన్ కెరీర్‌పై వెన్నెల ప్రసరింపజేసే అమావాస్య

వీడెవడు చిత్రం తరువాత సచిన్ జోషి నటిస్తోన్న చిత్రం అమావాస్య. నర్గీస్ ఫక్రి హీరోయిన్‌గా నటించింది. 1920 ఎలివ్ రిటర్న్, రాగిణి ఎంఎంఎస్-2, ఎలోన్ వంటి చిత్రాలను రూపొందించిన భూషణ్ పటేల్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. వైకింగ్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రైనా సచిన్ జోషి, ఢిపెన్ అమైన్ సంయుక్తంగా అమావాస్య చిత్రాన్ని నిర్మించారు. హార్రర్ చిత్రంగా తెలుగు, హిందీ భాషల్లో రూపొందిన ఈ చిత్రం ఫిబ్రవరి 8న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా ప్రెస్ మీట్‌ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హీరో సచిన్ జోషి, దర్శకుడు భూషణ్ పటేల్, నటుడు ఆలీ సాగర్ పాల్గొన్నారు.

సచిన్ జోషి మాట్లాడుతూ.. వీకెండ్ డేస్‌లో ఓ బంగ్లాలో జరిగే స్టోరీ. షూటింగ్ అంతా లండన్‌లో చేశాం. హర్రర్ చిత్రాల స్పెషలిస్ట్ అయిన భూషణ్ ఈ చిత్రాన్ని విజువల్ ట్రీట్‌గా రూపొందించారు.. అన్నారు.

దర్శకుడు భూషణ్ పటేల్ మాట్లాడుతూ.. ఇండియాలో ఇప్పటి వరకు వచ్చిన అన్ని హర్రర్ చిత్రాలకంటే ఈ అమావాస్య చిత్రం చాలా విభిన్నంగా, కొత్తగా ఉంటుందని కాన్ఫిడెంట్‌గా చెప్పగలను. ముఖ్యంగా వివిఫెక్స్ విజువల్స్ గొప్పగా ఉంటాయి.. అన్నారు.



కమెడియన్ ఆలీ సాగర్ మాట్లాడుతూ.. ఈ చిత్రంలో తోటమాలి గోటీ క్యారెక్టర్‌లో నటించాను. చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. తెలుగు సినిమాలకి నేను పెద్ద అభిమానిని. ఈ అవకాశం ఇచ్చిన సచిన్ జోషిగారికి నా థాంక్స్ అన్నారు!!

ఆలోచింపజేస్తూనే అలరించే నేనే ముఖ్యమంత్రి



వైష్ణవి ఫిలింస్, ఆలూరి క్రియేషన్స్ పతాకాలపై అట్లూరి నారాయణరావు-ఆలూరి సాంబశివరావు సంయుక్తంగా నిర్మిస్తోన్న చిత్రం నేనే ముఖ్యమంత్రి. దేవిప్రసాద్, వాయు తనయ్, శశి, సుచిత్ర ప్రధాన పాత్రల్లో మోహన్ రావిపాటి దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈ నెల 8న గ్రాండ్‌గా విడుదలవుతోంది.

ఈ సందర్భంగా వైష్ణవి ఫిలింస్ అధినేత అట్లూరి నారాయణరావు మాట్లాడుతూ...మా చిత్రం ద్వారా సమకాలీన రాజకీయ అంశాల గురించి చర్చించాం. అన్ని వర్గాలకు నచ్చే అంశాలతో పాటు అందర్నీ ఆలోచింపజేసేలా సన్నివేశాలు, సంభాషణలు ఉంటాయి. దేవిప్రసాద్, వాయుతనయ్, శశి, సుచిత్ర అద్భుతమైన నటన ప్రదర్శించారు. సంగీతానికి కూడా మంచి ప్రాధాన్యత ఉన్న చిత్రం. కాన్సెప్ట్ నచ్చి ఈ సినిమా నిర్మించాం. ప్రేక్షకులకు కూడా నచ్చుతుందన్న నమ్మకంతో ఉన్నాం.. అన్నారు.

నిర్మాత ఆలూరి సాంబశివరావు మాట్లాడుతూ... నేటి సమాజం యొక్క రాజకీయ పరిస్థితులకు అద్దం పడుతూ నేనే ముఖ్యమంత్రి చిత్రాన్ని నిర్మించాము. మేము అనుకున్న దానికన్నా సినిమా చాలా బాగా వచ్చింది. మా దర్శకుడు పర్ఫెక్ట్ ప్లానింగ్‌తో ఎక్కడా ఇబ్బంది రాకుండా సినిమాను పూర్తి చేసారు. ఇప్పటికే విడుదలైన పాటలకు, టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. సినిమాను ఈ నెల 8న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాం.. అన్నారు.

నాగార్జున నిర్మాతగా క్రిష్ దర్శకత్వంలో





అక్కినేని నాగార్జున తనయుడు అక్కినేని అఖిల్ నటించిన మూడు చిత్రాలూ నిరాశనే మిగిల్చాయి. 'అఖిల్, హలో, మిస్టర్ మజ్ను' చిత్రాలతో నటుడిగా అన్ని విభాగాల్లో తనను తానూ నిరూపించుకున్న అఖిల్ కమర్షియల్‌గా మాత్రం ఇప్పటివరకు ఒక్క విజయం కూడా అందుకోలేదు. ఆ సక్సెస్ అందించే బాధ్యతను ప్రముఖ దర్శకుడు క్రిష్‌కి నాగార్జున అప్పచెప్పారని సమాచారం. క్రిష్ ప్రస్తుతం 'మహానాయకుడు'కి మెరుగులు దిద్దే పనిలో ఉన్నారు. ఈ చిత్రం అనంతరం క్రిష్ దర్శకత్వం వహించే చిత్రం అఖిల్ దే కావచ్చని.. ఈ చిత్రాన్ని నాగార్జున, క్రిష్ సంయుక్తంగా నిర్మిస్తారని తెలుస్తోంది!!

పెద్దలకు మాత్రమే



ఆధిత్ హీరోగా నిక్కి తంబోలి హీరోయిన్‌గా బ్లూ గోస్ట్ పిక్చర్స్ పతాకంపై సంతోష్ పి.జయకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం చీకటి గదిలో చితకొట్టుడు. ఈ చిత్రం ట్రైలర్ రిలీజ్ హైదరాబాద్ ప్రసాద్ లాబ్స్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో హీరో ఆధిత్, హీరోయిన్ నిక్కి తంబోలి, తాగుబోతు రమేష్, మిర్చి హేమంత్, దర్శకుడు సంతోష్ పి.జయకుమార్, సంగీత దర్శకుడు బాలమురలి బాలు పాల్గొన్నారు. లాస్ట్ ఇయర్ తమిళంలో రిలీజ్ అయి సూపర్ హిట్ అయిన ఐఎంకె చిత్రాన్ని తెలుగులో రీమేక్ చేశారు. పోసాని, రఘుబాబు, సత్యం రాజేష్, తాగుబోతు రమేష్, మిర్చి హేమంత్ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం ఫిబ్రవరి మూడో వారంలో విడుదలకు సిద్ధం అవుతోంది.

హీరో ఆధిత్ మాట్లాడుతూ... స్క్రిప్ట్ విని చాలా ఎక్సయిట్ అయ్యాను. షూటింగ్ చేసేటప్పుడు ఎంజాయ్ చేస్తూ చేశాం. ఇలాంటి సినిమాల్ని అందరూ హ్యాండిల్ చేయలేరు. సంతోష్ బ్యాలెన్స్‌డ్‌గా తెరకెక్కించాడు.. అన్నారు.

హీరోయిన్ నిక్కి తంబోలి మాట్లాడుతూ... ఈ చిత్రంలో ఫస్ట్ టైం గ్లామరస్ రోల్ ప్లే చేసాను. చాలా డిఫరెంట్ ఎక్స్‌పీరియెన్స్ కలిగించింది. అడల్ట్ హార్రర్ కామెడీ ఫిల్మ్‌ని డైరెక్టర్ సంతోష్ ఛాలెంజింగ్‌గా తీసుకొని చేశారు.. అన్నారు.

దర్శకుడు సంతోష్ పి. జయకుమార్ మాట్లాడుతూ... ఇది నా మూడవ చిత్రం. తమిళంలో లాస్ట్ ఇయర్ ఐఎంకెగా ఈ చిత్రం విడుదలై కాంట్రవర్సీ అయి పెద్ద హిట్ అయ్యింది. హిందీలో ఇలాంటి చిత్రాలు చాలా వచ్చాయి. అడల్ట్ హార్రర్ కామెడీ చిత్రం ఇది. అబ్బాయి, అమ్మాయి, యూత్ మాత్రమే ఈ సినిమా చూడాలి. డబుల్ మీనింగ్ డైలాగ్స్‌తో కడుపుబ్బా నవ్వుకునేలా ఈ చిత్రం ఉంటుంది అన్నారు. 18 సంవత్సరాల పైబడినవారు ఈ సినిమా చూడాలి. ఫ్యామిలీ ఆడియెన్స్ ఈ సినిమాకి రావద్దు.. అన్నారు!!

కోర్టుకి వెళ్లయినా విడుదల చేస్తాం



బెనర్జీ, వెంకట్, ముమైతఖాన్, సంజీవ్‌కుమార్, సుమన్ రంగనాథన్ కీలక పాత్రదారులుగా కె.టి.నాయక్ దర్శకత్వం వహించిన 'దండుపాళ్యం 4' చిత్రం అదే టైటిల్‌తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. వెంకట్ నిర్మాత. చిత్రీకరణ పూర్తి చేసుకుని ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాల్లో ఉందీ ఈ సినిమా. మార్చిలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిర్మాత వెంకట్ మాట్లాడుతూ.. సినిమా షూటింగ్, నిర్మాణానంతర కార్యక్రమాలన్నీ పూర్తి చేసి ఇటీవల సెన్సార్ అప్లై చేశాను. కంటెంట్ పరంగా సినిమాలో ఏదన్నా సమస్య ఉంటే ఆ సన్నివేశాన్ని, డైలాగ్‌ని తొలగించడం జరుగుతుంది. నా సినిమా చూసిన సెన్సార్ బోర్డ్ ఆఫీసర్ సినిమాలో కొన్ని సీన్లు తొలగించాలి.. లేదంటే రిజక్ట్ చేస్తానని చెప్పారు. సినిమాలో సమస్య ఏంటో చెప్పకుండా సినిమాను రిజెక్ట్ చేస్తాననడం మొదటిసారి చూశా. ఆ తర్వాత నేనీ సినిమా సెన్సార్ చెయ్యను. రివైజ్ కమిటీకి వెళ్లండన్నాడు. ప్రస్తుతం నేను అదే పని మీద ఉన్నా. రివైజ్ కమిటీనే కాదు.. ట్రిబ్యునల్ అదీ కాకపోతే.. కోర్టు ఎక్కడానికి కూడా సిద్ధంగా ఉన్నా. ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చిలో సినిమా విడుదల చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.రావు, ముత్యాల రాందాసు, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు!!

నాగశౌర్య నయా చిత్రం







దర్శకుడిగా భారీ చిత్రాలను తెరకెక్కిస్తోన్న బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ తన నిర్మాణ సంస్థ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లో తన దర్శకత్వ శాఖలో పనిచేస్తున్న యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ.. ఇతర ప్రముఖ నిర్మాణ సంస్థలతో కలిసి సినిమాలను రూపొందిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై సుకుమార్, నార్త్ స్టార్ ఎంటర్‌టైన్మెంట్ శరత్ మరార్ కలయికలో ఓ చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో నాగశౌర్య హీరోగా నటిస్తున్నారు. సుకుమార్ దర్శకత్వ శాఖలో పనిచేస్తున్న కాశీ విశాల్ ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన వివరాలను త్వరలోనే ప్రకటిస్తారు!!

లవర్స్ డే గిఫ్ట్



వింక్ గర్ల్ ప్రియా ప్రకాశ్ వారియర్, రోషన్ నటించిన 'లవర్స్ డే' ప్రేమికుల దినోత్సవం ఫిబ్రవరి14న రిలీజ్‌కు సిద్ధమైంది. తెలుగు, మలయాళంతోపాటు కన్నడ, తమిళ భాషల్లో ఈ చిత్రం ఏక కాలంలో విడుదల కానున్నది. క్రేజీ డైరెక్టర్ ఒమర్ లులు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని తెలుగులో నిర్మాతలు ఎ.గురురాజ్, సి.హెచ్.వినోద్‌రెడ్డి సుఖీభవ సినిమాస్ బ్యానర్‌పై అందిస్తున్నారు.

నిర్మాతలు గురురాజ్, వినోద్ రెడ్డి మాట్లాడుతూ.. "జనవరి 23వ తేదీన స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా హైదరాబాద్‌లో జరిగిన ఆడియో ఫంక్షన్ సూపర్ హిట్ అయ్యింది. మా ఆహ్వానాన్ని మన్నించి ఆడియో ఫంక్షన్‌కు వచ్చిన అల్లు అర్జున్‌కు ధన్యవాదాలు తెలువుకొంటున్నాం. ఆయన రాకతో మా సినిమాకు మరింత క్రేజ్ ఏర్పడింది. చిన్న చిత్రానికి బన్నీ అందించిన సహకారాన్ని మాటల్లో చెప్పలేం. ఆడియో రిలీజ్ తర్వాత ప్రియా ప్రకాశ్ వారియర్ కు టాలీవుడ్డలో క్రేజ్ మరింత పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో సినిమాను తెలుగు ప్రేక్షకులకి దగ్గరగా చేసేందుకు, ప్రేక్షకులకు సంపూర్ణమైన వినోదాన్ని అందించేందుకు ప్రీ ప్రొడక్షన్ పనులను క్వాలిటీతో రూపొందించాం. ఇందులో ఓ పాట థియేటర్లలో ప్రేక్షకులకు సర్ప్రైజ్‌గా ఉంటుంది. ప్రియా వారియర్ క్రేజ్, పాటలకు విపరీతమైన స్పందన రావడంతో పెరిగిన అంచనాలకు తగినట్టుగా అన్ని ఏరియాల్లో బ్రహ్మాండమైన బిజినెస్ రెస్పాన్స్ వచ్చింది!!

యమా ఉత్కంఠగా సాగే యం-6



విశ్వనాథ్ తన్నీరు

విశ్వనాథ్ ఫిలిం ఫ్యాక్టరీ, శ్రీ లక్ష్మి వెంకటాద్రి క్రియేషన్స్ బ్యానర్స్‌పై విశ్వనాథ్ తన్నీరు నిర్మించిన సస్పెన్స్ థ్రిల్లర్ 'యమ్6'. ఈ చిత్రం ఫిబ్రవరి 8న విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత విశ్వనాథ్ తన్నీరు మాట్లాడుతూ.. నటుడ్ని అవ్వాలనే కోరికతో ఇండస్ట్రీకి వచ్చాను. మొదట్లో కొన్ని టీవీ సీరియల్స్‌లో నటించటంతో పాటు, కొన్ని సీరియల్స్ నిర్మించాను. అలాగే కొన్ని చిత్రాలకు దర్శకత్వ శాఖలో పని చేశాను. ప్రస్తుతం నిర్మాతగా నూతన నటీనటులు ధ్రువ, అశ్విని నూతన దర్శకుడిని సినీ రంగానికి పరిచయం చేస్తూ 'యమ్ 6' సినిమా నిర్మించాను. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 8న విడుదల చేస్తున్నాం. ఇదొక హారర్, కామెడీ, థ్రిల్లర్. ఈ చిత్రానికి కథే హీరో. ఇలాంటి సినిమాకి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ చాలా ఇంపార్టెంట్. దానికి తగ్గట్టుగానే ఈ సినిమాకి ఆర్ఆర్ బాగా కుదిరింది. 'యమ్6' అనే డిఫరెంట్ టైటిల్ ఎందుకు పెట్టామో ఈ సినిమా చూస్తే తెలుస్తుంది. మా సినిమాను ప్రేక్షక దేవుళ్ళు విజయంతో ఆదరిస్తారనే ఆశిస్తున్నాను. నా స్వీయ దర్శకత్వంలో ఓ సినిమా ప్లాన్ చేస్తున్నాం. ఆ వివరాలను త్వరలో తెలియజేస్తాం అన్నారు!!



అమెరికా నుంచి భారీగా రైఫిళ్ల కొనుగోలు

న్యూఢిల్లీ : భారత ఆయుధ సంపత్తిని ఆధునీకీకరించడంలో భాగంగా అమెరికా నుంచి భారీ స్థాయిలో అత్యాధునిక తుపాకుల కొనుగోలుకు రక్షణ శాఖ ఆమోదం తెలిపింది. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రతిపాదనకు శుక్రవారం మోక్షం లభించింది. సిగ్ సౌర్ రకానికి చెందిన 73 వేల తుపాకుల కొనుగోలుకు రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆమోదం తెలిపినట్లు అధికారులు వెల్లడించారు. వీటిని అమెరికాతో పాటు పలు ఐరోపా దేశాలు ఇప్పటికే వినియోగిస్తున్నట్లు వారు తెలిపారు. వీలైనంత త్వరగా కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు. వీటిని చైనా సరిహద్దు వెంట ఉన్న భారత సైనికులకు అందించనున్నారు. మరొక వారంలో కొనుగోలు ఒప్పందం పూర్తయ్యే అవకాశం ఉంది. ఒప్పందం జరిగిన తేదీ నుంచి ఒక సంవత్సర కాలంలో రైఫిల్స్‌ను అందించాల్సి ఉంటుంది అని ఒప్పందంలో పాల్గొన్న ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. భారత బలగాలు ప్రస్తుతం వినియోగిస్తున్న ఇన్సాస్ రైఫిల్స్ స్థానంలో వీటిని ఉపయోగించనున్నారు. పాక్, చైనా సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఇప్పటికే 2017 నుంచి ఏడు లక్షల రైఫిల్స్, 44వేల లైట్ మెషీన్ గన్స్, 44600 కార్బైన్స్‌ను భారత్ కొనుగోలు చేసింది. దేశీయంగా తయారు చేసిన రైఫిల్స్ ప్రయోగాత్మక పరీక్షల్లో విఫలం కావడంతో కొనుగోలుకే మొగ్గు చూపాల్సి వచ్చిందని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి.

నవాజ్ షరీఫ్‌కు అస్వస్థత

షరీఫ్‌లో గుండె సంబంధిత సమస్యలు అధికం

● జైలు నుంచి ఆసుపత్రికి తరలించాలని ఆదేశాలు ● ఆరుగురు వైద్యుల బృందం నివేదికతో నిర్ణయం ● ప్రభుత్వ ఆదేశాలపై అభ్యంతరాలు లేవన్న మంత్రి



లాహోర్ : అవినీతి కేసులో ఏడేళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్న పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఈ నేపథ్యంలో చికిత్స నిమిత్తం ఆయనను ఆసుపత్రికి తరలించాలని పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్ ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. నవాజ్ షరీఫ్‌లో గుండె సంబంధిత సమస్యలు అధికమవుతున్నాయని గుర్తించిన వైద్యులు ఆయనను లాహోర్‌లోని ఆసుపత్రికి తరలించాలని జైలు అధికారులకు సూచించారు. అదే సమయంలో షరీఫ్‌కు తగిన భద్రత కల్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ విషయమై పంజాబ్ సమాచార శాఖ మంత్రి ఫయజుల్ హసన్ చౌహాన్ మాట్లాడుతూ, ఆరుగురు వైద్యులతో కూడిన బృందం ఇచ్చిన నివేదిక ఆధారంగా నవాజ్ షరీఫ్‌ను ఆసుపత్రికి తరలించాలన్న నిర్ణయం తీసుకున్నామని తెలియజేశారు. షరీఫ్‌ను ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు పూర్తయినట్లు ఆయన చెప్పారు. అనారోగ్యంతో బాధ పడుతున్న షరీఫ్‌కు జైలులోనే అత్యుత్తమ వైద్య సదుపాయాలు కల్పించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కాగా, షరీఫ్ వ్యక్తిగత వైద్యుడు అద్నాన్ ఖాన్ స్పందిస్తూ, షరీఫ్ ఆరోగ్యం మొదటి నుంచి బాగాలేదన్న విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లినా సరిగా స్పందించలేదని ఆరోపించారు.

బాత్ రూమ్‌లో జారి పడిన మాజీ ప్రధాని దేవెగౌడ



బెంగళూరు : మాజీ ప్రధాని, జనతా దళ్ (సెక్యులర్) అధ్యక్షుడు హెచ్‌డీ దేవెగౌడ (85) శనివారం బెంగుళూరు పద్మ నాభనగర్‌లోని తన నివాసంలోని బాత్ రూమ్‌లో కాలు జారి పడ్డారు. ఆయన కుమారుడు డాక్టర్ రమేష్ ఆసుపత్రిలో చేర్చారు. జారిపడడంతో దేవెగౌడ కుడి కాలికి గాయమైందని, అతికష్టం మీద ఆయన నడుస్తున్నారని ఆయన వ్యక్తిగత సహాయకుడు తెలిపారు. అయితే, దేవెగౌడ కాలికి అయిన గాయం చిన్నదేనని, కుడి కాలు బెణికిందని, ఫ్రాక్చర్ వంటిదేమీ కాలేదని వైద్యులు తెలిపారు.

ఆస్ట్రేలియాను ముంచెత్తుతున్న వరదలు



కాన్‌బెర్రా : ఆస్ట్రేలియాలోని టౌన్స్‌విల్లే నగరాన్ని వరదలు ముంచెత్తుతున్నాయి. ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో టౌన్స్ విల్లే జల దిగ్బంధమైంది. లోతట్టు ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకు న్నాయి. స్థానికులు దిక్కు తోచని పరిస్థితిలో పడవల సాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలివెళుతున్నారు. ప్రభుత్వ సిబ్బంది సహాయక చర్యలు ప్రారంభించారు. మరి రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

రాహుల్ గాంధీ గారూ ! ఎందుకంత సీరియస్‌గా ఉన్నారు



డెహ్రాడూన్ : భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అమిత్ షా శనివారం కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అయోధ్యలో రామాలయం నిర్మాణంపై కాంగ్రెస్ వైఖరిని స్పష్టం చేయాలని అమిత్ షా డిమాండ్ చేశారు. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో త్రిశక్తి సమ్మేళన్‌లో అమిత్ షా పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. అయోధ్య రామ జన్మభూమిలోని వివాదరహిత భూమి సుమారు 42 ఎకరాలు ఉందని, దీనిని అసలు యజమానులైన రామ జన్మభూమి న్యాస్, తదితరులకు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలనుకుంటోందని, దీనిపై కాంగ్రెస్ గందరగోళం సృష్టిస్తోందని అమిత్ షా మండిపడ్డారు. ఈ సమావేశంతో ఆయన ఉత్తరాఖండ్‌లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించినట్లే.

రామాలయాన్ని నిర్మించాలా? వద్దా? ఏదో ఒకటి చెప్పండి అని కాంగ్రెస్‌ను, రాహుల్ గాంధీని అమిత్ షా కోరారు. కాగా, లోక్‌సభలో శుక్రవారం 2019-20 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను పీయూష్ గోయల్ ప్రవేశపెట్టిన సందర్భంలో రాహుల్ గాంధీ ముఖ కవళికలపై కూడా అమిత్ షా చెణుకులు విసిరారు. తరచూ గర్జించే ప్రతిపక్ష నాయకులు శుక్రవారం పీయూష్ గోయల్ బడ్జెట్‌ను సమర్పిస్తున్నప్పుడు చాలా సీరియస్‌గా కనిపించారు అని అమిత్‌షా ఎద్దేవా చేశారు. 'మీరు (రాహుల్) ఎందుకు అంత సీరియస్‌గా ఉన్నారో నాకు అర్థం కావడం లేదు. మీరు ఎందుకు చిరునవ్వు నవ్వలేకపోయారు? రైతుల కోసం చేసిన ప్రకటనలను ఎందుకు ప్రశంసించలేదు?' అని ఆయన నిలదీశారు.

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరాఖండ్‌లోని అన్ని లోక్‌సభ స్థానాలూ బీజేపీ ఖాతాలో పడేలా చేయాలని బీజేపీ కార్యకర్తలను అమిత్ షా కోరారు. బడ్జెట్ ప్రసంగం సమయంలో లోక్‌సభలో రాహుల్ గాంధీ ముఖ కవళికల ఫోటో సామాజిక మాధ్యమాల్లో చాలా మంది విపరీతంగా చూశారు.

రూపాయి వచ్చేదిలా.. పోయేదిలా..





పౌరసత్వ బిల్లుకు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ఇవ్వం

● ఈ బిల్లును కేంద్రం ఉపసంహరించుకోవాల్సిందే ● ఎన్ఆర్సీ బిల్లు పేరుతో ఈశాన్యం భగ్గుమంటోంది ● వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఒక్క సీటు కూడా రాదు : మమతా బెనర్జీ

కోలకతా : పౌరసత్వ బిల్లుకు తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వాలని పశ్చిమ బెంగాల్‌లో శనివారం పర్యటించిన ప్రధాని నరేంద్ర మోడీ విజ్ఞప్తి చేశారు. ఈ వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. పౌరసత్వ బిల్లుకు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ఇచ్చే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాల్సిందేనని ఆమె డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్‌లో హిందూ, ముస్లింల మధ్య అల్లర్లు సృష్టించేందుకు భారతీయ జనతా పార్టీ చేస్తున్న యత్నాలను ముందుకు సాగనీయబోమని ఆమె చెప్పారు. ఎన్ఆర్సీ బిల్లు పేరుతో ఈశాన్యం భగ్గుమంటోందని, అసోంలో బెంగాలీ భాష మాట్లాడే వ్యక్తులను తరిమివేయడానికి బీజేపీ యత్నిస్తోందని మమత దుయ్యబట్టారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి ఒక్క సీటు కూడా రాదని ఆమె జోస్యం చెబుతూ, ఆ పార్టీకి బెంగాల్‌లో పోటీ చేసే నేతలు లేరని విమర్శించారు. మోడీ హయాంకు త్వరలోనే చరమగీతం పాడబోతున్నామని మమతా బెనర్జీ చెప్పారు.

పన్నుల ఊరట

పన్ను ఆదాయం.. (రూ. కోట్లలో)

	2017-18 వాస్తవ	2018-19 బ.అం	2018-19 స.అం	2019-20
కార్పొరేట్ పన్ను	5,71,201	6,21,000	6,71,000	7,60,000
ఆదాయపన్ను	4,30,772	5,29,000	5,29,000	6,20,000
సంపద పన్ను	63.43	---	---	---
కస్టమ్స్ సుంకం	1,29,029	1,12,500	1,30,038	1,45,388
కేంద్ర ఎక్సైజ్ సుంకం	2,58,833	2,59,600	2,59,612	2,59,600
సేవా పన్ను	81,228	---	9,283	---
జీఎస్టీ	4,42,561	7,43,900	6,43,900	7,61,200
ఇతరత్రా	4,720	5,241	5,342	5943
మొత్తం	19,18407	22,71,241	22,48,175	25,52,131
[illegible]	-3515	-2,500	-2,315	-2480
రాష్ట్రాల వాటా	-6,73,005	-7,68,412	-7,36,879	-8,44,605
రాష్ట్రాల వాటా(సవరణ)		-19,679	-24,574	
నికర పన్ను ఆదాయం	12,42,488	14,80,650	14,84,407	17,05,046

దక్షిణ మధ్య రైల్వేకు నిరాశే

సూర్య బ్యూరో : కేంద్రం ప్రకటించిన రైల్వే బడ్జెట్ దక్షిణ మధ్య రైల్వేకు నిరాశే మిగిల్చింది. ప్రస్తుతం కొనసాగుతోన్న (ఆన్‌గోయింగ్) ప్రాజెక్టులకు మాత్రమే నిధులు కేటాయించారు. అవి కూడా ఆశించినంత స్థాయిలో లేకున్నా... గత ఏడాదితో పోలిస్తే... కొంత మెరుగ్గా ఉన్నాయి. కొత్త ప్రాజెక్టుల ఊసే లేకుండా పోయింది. మొత్తం మీద దక్షిణ మధ్య రైల్వేకు తాజా బడ్జెట్‌లో రూ.5,924 కోట్లు కేటాయించారు. కిందటి సంవత్సరం చేసిన కేటాయింపులు రూ.5,572 కోట్లు కంటే.. ఈ ఏడాది రూ.352 కోట్లు అదనంగా దక్కాయి. వివరాలు..

ప్రాజెక్టు	కేటాయించిన నిధులు (రూ. కోట్లలో)
అక్కన్నపేట-మెదక్ లైను	: 10
ఓబులవారిపల్లి-కృష్ణపట్నం కొత్త లైను	: 30
ముద్‌ఖేడ్-పర్బాని ప్రాజెక్టు	: 34.5
గుంటూరు-తెనాలి లైను విద్యుద్దీకరణ	: 5
ఎంఎంటీఎస్ రెండో దశ	: 10
మనోహరాబాద్-కొత్తపల్లి కొత్త లైను	: 200
మునీరాబాద్-మహబూబ్‌నగర్ లైను	: 275
భద్రాచలం-సత్తుపల్లి కొత్త లైను	: 405
కాజీపేట-బల్లార్షా థర్డ్ లైను ప్రాజెక్టు	: 265
నడికుడి-కాళహస్తి కొత్త లైను	: 700
కడప-బెంగళూరు కొత్త లైను	: 210
గుంతకల్-కల్లూరు డబుల్ లైను	: 15
గుంటూరు-గుంతకల్ డబ్లింగ్ లైను	: 280
విజయవాడ-భీమవరం-నిడదవోలు డబ్లింగ్	: 175
కొత్తపల్లి-నర్సాపూర్ కొత్త లైను	: 200
సికింద్రాబాద్-మహబూబ్‌నగర్ డబ్లింగ్	: 200
గుత్తి-ధర్మవరం డబ్లింగ్ ప్రాజెక్టు	: 126
కాజీపేట-విజయవాడ మూడోలైన్ ప్రాజెక్టు	: 110
విజయవాడ-గూడూరు మూడో లైను	: 350
ఘట్‌కేసర్-యాదాద్రి ఎంఎంటీఎస్	: 20
బైపాస్ లైన్ల నిర్మాణం	: 143
చర్లపల్లి శాటిలైట్ టెర్మినల్ అభివృద్ధికి	: 5
కాజీపేట పీరియాడికల్ ఓవరాలింగ్ వర్క్‌షాపు	: 10
కర్నూలులో మిడ్‌లైఫ్ రిహాబిలిటేషన్ ఫ్యాక్టరీ	: 80
తిరుపతి స్టేషన్‌లో సెకండ్ ఎంట్రీ అభివృద్ధికి	: 12.45
రైల్వే ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ సంస్థ ఏర్పాటుకు	: 1.5
తిరుచూరు రైల్వే స్టేషన్ అభివృద్ధికి	: 6
ట్రాక్‌ల పునరుద్ధరణకు	: 657
రైళ్లలో భద్రతకు	: 72.5
ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్ పనులు	: 23.4
టీఆర్‌జీ అండ్ హెచ్ఆర్‌డీ పనులకు	: 16.4
డబ్లింగ్ పనులకు	: 1,905
కొత్త లైన్ల నిర్మాణానికి	: 834
ట్రాఫిక్ సౌకర్యాల మెరుగుదలకు	: 138
మౌలిక వసతుల అభివృద్ధికి	: 229

సీబీఐ కొత్త డైరెక్టర్‌గా రిషి కుమార్ శుక్లా



న్యూఢిల్లీ : సుప్రీం కోర్టు ఆదేశాల నేపథ్యంలో ఎట్టకేలకు కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) కొత్త డైరెక్టర్‌ను ప్రభుత్వం శనివారం నియమించింది. సీబీఐ కొత్త డైరెక్టర్‌గా ఐపీఎస్ అధికారి రిషి కుమార్ శుక్లాను నియమించారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృాఎత్వంలోని సెలక్షన్ కమిటీ ఈ మేరకు శుక్లాను ఎంపిక చేసింది. ఈ నియామకాన్ని కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదించింది.కాంగ్రెస్ నాయకుడు మల్లికార్జున ఖర్గే అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఆయన నియామకానికి ఆమోదం తెలియజేసింది. ఈ పదవిలో శుక్లా రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్నారు. కాగా, గతంలో మధ్య ప్రదేశ్ డీజీపీగా శుక్లా పని చేశారు. 1983 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ ఆఫీసర్ శుక్లాపై పెద్దగా వివాదాలు ఏమీ లేవు. ఈ నేపథ్యంలోనే సీబీఐ పగ్గాలను ఆయనకు అప్పగించేందుకు సెలెక్షన్ కమిటీ మొగ్గు చూపినట్లు సమాచారం. కాగా, ఈ పోస్ట్‌కు 1984 బ్యాచ్‌కు చెందిన జావేద్ అహ్మద్, రజనీ కాంత్ మిశ్రా, ఎస్ఎస్ దేశ్వాల్ పేర్లు కూడా వినిపించాయి. శుక్లా రెండు సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగుతారు. వివాదాలతో కాస్త మసకబారిన సీబీఐకు పూర్వ వైభవాన్ని తీసుకురావడం ప్రస్తుతం ఆయన ముందు ఉన్న అతిపెద్ద సవాలు. దేశ అత్యున్నత దర్యాప్తు సంస్థ (సీబీఐ)ని తాత్కాలిక డైరెక్టర్‌తో నడిపించడంపై శుక్రవారం సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే పూర్తి స్థాయి డైరెక్టర్‌ను నియమించాలని కోర్టు ఆదేశించింది. సీబీఐ మాజీ డైరెక్టర్ ఆలోక్ వర్మను కేంద్రం వేరే విభాగానికి బదలీ చేయడంతో జనవరి 10 నుంచి ఆ పోస్ట్ ఖాళీగానే ఉంటున్నది. ఆలోక్ వర్మ, జాయింట్ డైరెక్టర్ రాకేశ్ అస్థానా మధ్య వివాదం జరగడంతో కేంద్రం కలగజేసుకొని వారిద్దరిని సెలవుపై పంపించింది. అనంతరం సుప్రీం జోక్యంతో ఏర్పడిన సెలక్షన్ కమిటీ ఆలోక్ వర్మను అగ్నిమాపక విభాగానికి డీజీగా బదలీ చేసింది. ఆ బాధ్యతలు స్వీకరించడం ఇష్టం లేని ఆలోక్ తన సర్వీసెస్‌కు రాజీనామా చేసిన విషయం విదితమే.

సిమి ఉగ్రవాదులతో లౌకికవాదానికి ప్రమాదం

అందుకే నిషేధం

● ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియాపై మరి ఐదేళ్లపాటు ఆంక్షలు
● కేంద్ర హోమ్ శాఖ నోటిఫికేషన్ జారీ
● 2014లో తొలిసారి నిషేధం : కేంద్ర హోమ్ శాఖ



న్యూఢిల్లీ : ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా (సిమి) ఉగ్రవాదులు భారత లౌకికవాదానికి ప్రమాదకర శత్రువులని, అందుకే వారిపై మరి ఐదు సంవత్సరాల పాటు నిషేధం విధిస్తున్నట్లు కేంద్ర హోమ్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. దేశ భద్రతకు ముప్పు వాటిల్లేలా ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు హోమ్ శాఖ ప్రకటించింది. సిమీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై చర్యలు తీసుకోకుంటే పరారీలో ఉన్న తమ సభ్యులను ఆ సంస్థ తిరిగి తీసుకు వస్తుందని, వారు జాతి వ్యతిరేక భావజాలాన్ని ప్రచారం చేసి లౌకివాదాన్ని దెబ్బ తీస్తారని ఆ శాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది. మత విద్వేషాలను ప్రేరేపిస్తూ సిమి గతంలో పలు ఉగ్ర దాడులకు పాల్పడింది. 2014లో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం, 2017 ప్రాంతంలో గయలో పేలుళ్లకు సిమి పాల్పడింది. సిమి కార్యకర్తలు తెలంగాణ రాష్ట్రంలోనూ పలు చోట్ల దాడులకు పాల్పడ్డారు. దీనితో 2014 ఫిబ్రవరి 1న అప్పటి యూపీయే ప్రభుత్వం ఈ సంస్థపై నిషేధం విధించింది. ఆ నిషేధాన్ని ఇప్పుడు మళ్లీ పొడిగించారు.

పీయుష్ మధ్యంతర బడ్జెట్ ఇలా..

పెన్షన్లు	రూ 1,74,300 కోట్లు
రక్షణరంగం	రూ3,05,296 కోట్లు
సబ్సిడీలు	రూ 2,96,684 కోట్లు
వ్యవసాయం	రూ. 1,49,981 కోట్లు
వాణిజ్యం-పరిశ్రమలు	రూ. 27,660 కోట్లు
ఈశాన్యరాష్ట్రాలకు	రూ. 3,000 కోట్లు
విద్య	రూ 93,848 కోట్లు
ఇంధన రంగం	రూ. 44,101 కోట్లు
విదేశీ వ్యవహారాలు	రూ. 16,062 కోట్లు
ఆర్థికశాఖకు	రూ 19,812 కోట్లు
ఆరోగ్యరంగం	రూ 63,538 కోట్లు
హోంమంత్రిత్వశాఖకు	రూ 1,03,927 కోట్లు
వడ్డీలు	రూ 6,65,061 కోట్లు
ఐటీ-టెలికాం	రూ. 21,549 కోట్లు
ప్రణాళిక-గణాంకాలు	రూ 5,594 కోట్లు
గ్రామీణాభివృద్ధి	రూ1,38,962 కోట్లు
సాంకేతిక శాఖకు	రూ 26,237 కోట్లు
సాంఘికసంక్షేమశాఖకు	రూ. 49,337 కోట్లు
పన్నుల నిర్వహణ	రూ. 1,17,285 కోట్లు
రాష్ట్రాల కేటాయింపులకు	రూ. 1,66,883 కోట్లు
రవాణా వ్యవస్థకు	రూ 1,56,187 కోట్లు
కేంద్ర పాలిత ప్రాంతాలకు	రూ. 15,042 కోట్లు
పట్టణాభివృద్ధికి	రూ. 48,032 కోట్లు
ఇతర రంగాలకు	రూ. 75,822 కోట్లు

ప్రయాణికుడి బ్యాగులో చిరుతపిల్ల

● నెల వయసున్న చిరుతపిల్ల చూసి అధికారులు షాక్ ● అనుమానాస్పదంగా యువకుడు ● నిఘా పెట్టిన ఏఐయూ అధికారులు ● గ్రీన్ చానల్ దాటగానే అడ్డుకున్నారు



చెన్నై : శనివారం ఉదయం చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయంలో ఒక ప్రయాణికుడు అనుమానాస్పదంగా తిరగడం గమనించిన ఏఐయూ అధికారులు అతని కదలికలపై గట్టి నిఘా పెట్టారు. ఆ ప్రయాణికుడు చెకిన్ సామాగ్రి తీసుకోగానే అక్కడి నుంచి వేగంగా పరుగెత్తి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులకు అనుమానం ఎక్కువైంది. వెంటనే వెళ్లి అతని సామగ్రిని స్కానింగ్ మెషీన్‌లో పెట్టగా దానిలో నుంచి అధికారులకు కొన్ని శబ్దాలు వినిపించాయి. దీనితో అతనిని గ్రీన్ చానల్ దాటగానే అడ్డుకుని విచారణ నిమిత్తం ఏఐయూ గదిలోకి తీసుకువెళ్లి పరిశీలించిన అధికారులు షాక్ అయ్యారు. ప్రయాణికుడి బ్యాగులో ఒక నెల వయసు ఉన్న చిరుత పిల్ల కనిపించింది. వెంటనే ఆ యువకుడి బోర్డింగ్ పాస్, పాస్‌పోర్ట్‌ను జప్తు చేసిన అధికారులు చిరుత పిల్లను అరిగ్నర్ అన్నా జంతు ప్రదర్శశాలకు అప్పజెప్పారు. చట్టవిరుద్ధంగా బ్యాగులో చిరుత పిల్లను తీసుకొచ్చిన యువకుడిని పోలీసులు తమిళనాడు అటవీ శాఖాధికారులకు అప్పజెప్పారు.

చిరుతను సూట్‌కేసులో కుక్కిన వారిది ఎంత కఠిన హృదయమో : ఒక నెల వయసున్న చిరుత పిల్లను సూట్‌కేసులో తీసుకువెళుతూ చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏఐయూ అధికారులకు ఓ యువకుడు చిక్కిన ఘటనపై సింగర్ చిన్మయి సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. సూట్‌కేసులో చిరుతపిల్లను కుక్కి తీసుకువెళ్లాలని మనుషులకు ఎలా అనిపిస్తుందో ఏమోనని మండిపడ్డారు. 'ఈ చిన్నారిని సూట్‌కేసులో కుక్కి రవాణా చేస్తున్న వారిది ఎంతటి కఠిన హృదయమో తెలియడం లేదు. ఈ పాపను కాపాడిన ఇంటలిజెన్స్ అధికారులకు హ్యాట్సాఫ్' అని చిన్మయి ట్వీట్ చేశారు.

ఆ బెంగ మాకు లేదు : ఎంఎస్‌కే ప్రసాద్



న్యూఢిల్లీ : నాణ్యమైన క్రికెటర్ల కోసం బెంగపడాల్సిన అవసరం భారత క్రికెట్ జట్టుకు లేదని సెలక్షన్ కమిటీ చీఫ్ ఎంఎస్‌కే ప్రసాద్ స్పష్టం చేశాడు. ఇప్పుడు భారత క్రికెట్ జట్టు నైపుణ్యమున్న క్రికెటర్లతో కళకళలాడుతోందంటూ సంతోషం వ్యక్తం చేశాడు. గత రెండేళ్లుగా టీమిండియాలోకి వచ్చే యువ క్రికెటర్ల సంఖ్య పెరిగిందన్న ఎంఎస్‌కే.. ఈ సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం దేశవాళీ క్రికెట్ అత్యుత్తమంగా ఉండటమేనని వెల్లడించాడు. దేశవాళీ క్రికెట్ మ్యాచ్‌లు చూడటమంటే నాకు చాలా ఇష్టం. సాధ్యమైనంత వరకూ ఎక్కువ దేశవాళీ మ్యాచ్‌లు చూడటానికి ప్రాధాన్యతనిస్తా. భారత్ క్రికెట్ భవిష్యత్ అంతా అక్కడే ఉంది. ప్రతి ఏడాది దేశవాళీ క్రికెట్ నుంచి ప్రతిభ ఉన్న ఆటగాళ్లు జాతీయ జట్టులోకి వస్తున్నారు. అందుకే దేశవాళీ మ్యాచ్‌లకు అధిక ప్రాముఖ్యతనిస్తాను అని ఎంఎస్‌కే పేర్కొన్నాడు. ప్రస్తుతం భారత క్రికెట్ జట్టులో స్థానం కోసం పోటీ పెరగడం చాలా ఆనందంగా ఉందని, రిజర్వ్ బెంచ్ బలం చూస్తుంటే, మరో దశాబ్దం పాటు భారత జట్టుకి ఆటగాళ్ల విషయంలో ఎటువంటి బెంగ ఉండదన్నాడు. నాణ్యమైన ఆటగాళ్లను ఎదిగి పట్టుకోవడంలో భారత-ఎ జట్టు కోచ్ రాహుల్ ద్రవిడ్ కృషి ఎంతో ఉందన్నాడు.

కివీస్ పరువు పోరు



- భారత్‌తో ఆఖరు వన్డేకు సిద్ధం
- ఇప్పటికే 3-1 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమిండియా
- భారత్ ఆధిక్యాన్ని తగ్గించేందుకు న్యూజిలాండ్ ఆరాటం
- జట్టులో చేరిన భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ
- చివరి వన్డేకు కివీస్ ఆల్‌రౌండర్ మార్టిన్ గప్టిల్ దూరం?
- భారత కాలమాన ప్రకారం ఈ ఉదయం గం.7.30 నిమిషాలకు మ్యాచ్ ప్రారంభం

వెల్లింగ్టన్ : ఐదు వన్డేలు, 3 టీ20 మ్యాచ్‌లు ఆడేందుకు న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లిన భారత క్రికెట్ జట్టు తన పర్యటనలో భాగంగా... నేడు ఆఖరిదైన ఐదో వన్డే మ్యాచ్ ఆడనుంది. ఇప్పటికే 3 మ్యాచ్‌ల్లో విజయం సాధించి 3-1 తేడాతో ఆధిక్యంలో ఉన్న భారత్‌కు నేడు జరుగబోయే ఐదో మ్యాచ్ జయాపజయాలు పెద్దగా ప్రభావం చూపే అవకాశంలేదు. ఇప్పటికే 3 మ్యాచ్‌లు నెగ్గి ఒక్క మ్యాచ్‌లో పరాజయం పాలైన భారత్ నేటి మ్యాచ్‌లో గెలిచినా... ఓడినా... సిరీస్‌ను మాత్రం కైవసం చేసుకోబోతోంది. కాని ఆతిథ్య న్యూజిలాండ్ మాత్రం తన ఆధిక్యాన్ని 2-3కు పెంచుకునేందుకు ఉవ్విళ్లూరుతోంది. ఆఖరిదైన ఐదో వన్డేలో ఎలాగైనా విజయం సాధించి స్వదేశంలో పరువు నిలుపుకునేందుకు గట్టి పట్టుదలతో సిద్ధమైంది. అయితే కీలక మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైన న్యూజిలాండ్‌కు ఈ మ్యాచ్‌కి ముందే ఓ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆజట్టు స్టార్ ఆటగాడు మార్టిన్ గప్టిల్ దూరమయ్యే అవకాశాలు కనబడుతున్నాయి. వెన్నుముక గాయంతో బాధపడుతున్న గప్టిల్ ఐదో వన్డే నుంచి వైదొలగడం దాదావు ఖాయమైందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. అతని స్థానంలో కొలిన్ మున్రో తిరిగి తుది జట్టులో ఆడే అవకాశం ఉంది. భారత్‌తో సిరీస్‌లో గప్టిల్ ఇప్పటివరకూ ఏమాత్రం ప్రభావం చూపలేకపోయాడు. గత నాలుగు వన్డేల్లో అతను చేసిన పరుగులు 47. భారత్‌తో నాలుగో వన్డేలో గప్టిల్ సిక్సర్, రెండు ఫోర్లతో దూకుడు మీద కనిపించనప్పటికీ 14 పరుగులే చేశాడు. ఒకవేళ గప్టిల్ ఐదో వన్డేకు దూరమైన పక్షంలో మరో ఓపెనింగ్ జోడిని కివీస్ పరీక్షించడానికి సమాయత్తం కావాలి. ఇప్పటికే నికోలస్‌ను ఓపెనర్‌గా పంపి కివీస్ ప్రయోగం చేసిన సంగతి తెలిసిందే. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌ను ఇప్పటికే భారత్ కైవసం చేసుకుంది. వరుస మూడు వన్డేల్లో విజయం సాధించిన టీమిండియా.. నాల్గో వన్డేలో ఘోర ఓటమి పాలైంది.



ఇక చివరి వన్డేలో విజయం సాధించాలనే పట్టుదలతో భారత్ జట్టు ఉంది. ఈ సిరీస్‌ను 4-1తో భారత్ గెలిస్తే కొత్త రికార్డును సృష్టించనుంది. న్యూజిలాండ్‌లో నాలుగు వన్డేలను గెలిచిన చరిత్ర భారత్‌కు లేదు. దాంతో తుది వన్డేలో గెలిస్తే భారత్ జట్టు కొత్త అధ్యాయాన్ని లిఖిస్తుంది. అదే సమయంలో కివీస్ కూడా ఆఖరి వన్డేను ఎట్టిపరిస్థితుల్లోనూ వదులుకోకూడదనే యోచనలో ఉంది. ఈ తరుణంలో ఇరు జట్ల మధ్య ఆసక్తికర పోరు ఖాయంగా కనిపిస్తోంది.



ఆఖరు మ్యాచ్‌కి ధోని ఫిట్

ఇదిలా ఉంటే భుజం గాయం కారణంగా న్యూజిలాండ్‌తో గత రెండు వన్డేలకు దూరమైన టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని... ఆఖరి వన్డేకు అందుబాటులోకి వచ్చాడు. అతను గాయం నుంచి తేరుకుని మ్యాచ్‌లో పాల్గొనటానికి సిద్ధంగా ఉన్నట్లు అసిస్టెంట్ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ తెలిపాడు. తొలి మూడు వన్డేల్లో గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమిండియా... నాల్గో వన్డేలో ఘోర పరాజయాన్ని చవిచూసింది. దాంతో ఐదో వన్డేలో గెలిచి టీ20 సిరీస్‌కు మరింత ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని టీమిండియా భావిస్తోంది. మరొకవైపు కివీస్ కూడా టీమిండియా ఆధిక్యాన్ని తగ్గించాలనే యోచనలో నేటి మ్యాచ్‌లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. మ్యాచ్ నేడు (ఆదివారం) వెల్లింగ్టన్ వేదికగా... భారత కాలమాన ప్రకారం ఉదయం గం. 7.30 నిమిషాలకు ప్రారంభం కానుంది.

పురుషులు, మహిళల జట్లలో పోలికలివే

కివీస్‌తో వన్డే సిరీస్‌లో రెండు జట్ల మధ్య ఇవి గమనించారా?



హామిల్టన్ : టీమిండియా-న్యూజిలాండ్‌ల మధ్య ఐదు వన్డేల సిరీస్ జరుగుతోంది. ఇప్పటికే మహిళల జట్టు కూడా కివీస్‌తో మూడు వన్డేల సిరీస్ సమరం పూర్తి చేసుకుంది. ఒక రోజు తేడాతో రెండు జట్లూ సిరీస్ మ్యాచ్‌లు ఆడాయి. న్యూజిలాండ్ గడ్డపై రెండు జట్లు సిరీస్ సొంతం చేసుకున్నాయి. జట్టు పరంగా, రికార్డుల పరంగా ఇరు జట్లలో పొంతన లేనప్పటికీ న్యూజిలాండ్‌లో జరిగిన వన్డే సిరీస్‌లో మాత్రం కొన్ని పోలికలున్నాయి. అవేంటంటే..

తొలి వన్డేలో ఓపెనర్ల హవా..

ఇటు కోహ్లీ సేనను, అటు మిథాలీ సేనను తొలి వన్డేలో ఓపెనర్లే గట్టెక్కించారు. పురుషుల జట్టులో ఓపెనర్ ధావన్ 75 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు అమ్మాయిల జట్టులోనూ ఓపెనర్ స్మృతి మంధాన శతకం చేసి జట్టును విజయ తీరాలకు చేర్చింది. ఇరు జట్లూ తొలి వన్డే నేపియర్‌లోనే ఆడాయి. రెండూ విజయం సాధించాయి.

అబ్బాయిలు-అమ్మాయిలు సిరీస్ పట్టేశారు..

మౌంట్ మాంగనుయ్ వేదికగా జరిగిన మూడో వన్డేలో టీమిండియా ఘన విజయం సాధించి సిరీస్ పట్టేసింది. 3-0ఆధిక్యంలో కోహ్లీసేన నిలిచింది. మరో వైపు మిథాలీ సేన కూడా మౌంట్ మాంగనుయ్ స్టేడియంలో జరిగిన రెండో వన్డేలో ఘన విజయం సాధించింది. దీంతో ఆతిథ్య జట్టుపై సిరీస్ గెలిచింది. పురుషుల జట్టు సిరీస్ గెలవడంలో ఓపెనర్ రోహిత్ (62), సారథి విరాట్ కోహ్లీ (60) కీలక పాత్ర పోషించారు. అమ్మాయిల జట్టులోనూ దాదాపుగా ఇదే పునరావృతమైంది. ఓపెనర్ స్మృతి మంధాన (90), సారథి మిథాలీ (63నాటౌట్) రెండో వన్డేలో విజృంభించి ఆడారు. దీంతో 2-0తేడాతో సిరీస్ గెలుచుకున్నారు.

సిరీస్ తర్వాత మ్యాచ్ ఓటమి..

సిరీస్ గెలిచి ఊపు మీదున్న పురుషుల జట్టు నాలుగో వన్డేలో బోల్తా కొట్టింది. హామిల్టన్ వేదికగా జరిగిన నాలుగో వన్డేలో టీమిండియా పురుషుల జట్టు ఘోర వైఫల్యాన్ని చవిచూసింది. వన్డేల్లో ద్విశతకాలు చేసిన ఆటగాడు రోహిత్ కెప్టెన్‌గా ఉన్నప్పటికీ 92 పరుగులు మాత్రమే చేసి ఆలౌటైంది. పర్యాటక జట్టును ఆతిథ్య జట్టు కంగారు పెట్టించడంతో క్లీన్ స్వీప్ చేసే అవకాశాన్ని రోహిత్ సేన కోల్పోయింది. మరోవైపు మిథాలీ సేనలోనే ఇదే సీన్ రిపీట్ అయింది. సిరీస్ గెలిచిన జోరులో మిథాలీ సేనను ఆతిథ్య జట్టును బౌలర్లు ముప్పుతిప్పలు పెట్టించారు. తొలి వన్డేలో 105, రెండో వన్డేలో 90 పరుగులు చేసిన స్మృతి మంధాన మూడో వన్డేలో కేవలం ఒక్క పరుగు మాత్రమే చేసి పెవిలియన్ చేరింది. దీంతో అమ్మాయిల జట్టు సైతం కివీస్‌ను క్లీన్ స్వీప్ చేయలేకపోయింది.

ఆ ఇద్దరూ 200వన్డేలు..

కివీస్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో నాలుగు, ఐదు వన్డేలకు సారథి విరాట్ కోహ్లీ దూరమవ్వడంతో ఆ బాధ్యతలను రోహిత్ శర్మకిచ్చారు. హామిల్టన్ వేదికగా జరిగిన నాలుగో వన్డేకు రోహిత్ సారథ్యం వహించాడు. ఈ మ్యాచ్‌తో రోహిత్ తన వన్డే కెరీర్‌లో 200వ వన్డే ఆడాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓటమిని చవి చూసింది. మరోవైపు అమ్మాయిల జట్టు సారథి మిథాలీ సైతం తన కెరీర్‌లో 200వన్డేలు పూర్తి చేసుకుంది. ఈ ఘనత సాధించిన తొలి మహిళా క్రికెటర్‌గా రికార్డు సృష్టించింది. అయితే ఈ మ్యాచ్‌లో అమ్మాయిల జట్టు కూడా పరాజయం పాలైంది.



ఒక్క మ్యాచ్ ఓటమికే ఇన్ని విమర్శలా?

టీమిండియా బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగార్



ముంబయి : న్యూజిలాండ్‌తో జరిగిన నాలుగో వన్డేలో టీమిండియా పరాజయం పాలవడంతో జట్టుపై వస్తున్న విమర్శలపై బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగార్ స్పందించారు. క్రీడా స్ఫూర్తి లేని వారే ఇలా మాట్లాడతారన్నారు. నాలుగు, ఐదు వన్డేలకు విరాట్ కోహ్లీకి విశ్రాంతినివ్వడంతో రోహిత్ శర్మ సారథ్య బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. అయితే కోహ్లీ, ధోనీ లేకపోవడం వల్లే మ్యాచ్ ఓడిపోయారని కొందరు విమర్శిస్తుం డటంతో సంజయ్ ఘాటుగా సమాధానమిచ్చారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. హామిల్టన్ వన్డే టీమిండియాకు ఎంతో మేలు చేసింది. ఇక్కడ ఈ పరిస్థితి తలెత్తింది కాబట్టి టీమిండియాకు దీని నుంచి పాఠం నేర్చుకునే అవకాశం ఉంది. ఇదే పరిస్థితి ప్రపంచ కప్‌లో ఎదురైతే టీమిండియా ఆశలు గల్లంతయ్యేవి. ప్రపంచకప్‌లో తొమ్మిది మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. ఇందులో కొందరు గాయం వల్ల దూరం కావచ్చు. మరికొందరు టోర్నీలోనే లేకుండా పోవచ్చు. ఈ ప్రభావం అంతా జట్టుపై పడుతుంది. ఇవన్నీ టీమిండియాకు పాఠాలే. ఒక్క వైఫల్యాన్ని ఆధారంగా తీసుకుని విమర్శించడం సరికాదు. గాయం కారణంగా హామిల్టన్ వన్డేలో ఇద్దరు ఆటగాళ్లను కోల్పోవాల్సి వచ్చింది. ప్రస్తుతం టీమిండియాలో ఉన్నవాళ్లందరూ నాణ్యమైన ఆటగాళ్లే. మిడిలార్డర్ విఫలమైందని నిందించే ముందు ఒక్కసారి గతం మ్యాచ్‌లను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. మిడిలార్డర్‌లో ఉన్న ఆటగాళ్లే ఎన్నోసార్లు ఆటను ముగించిన సందర్భాలున్నాయి. అన్ని ఫార్మాట్‌లలోనూ ఆడే ఆటగాళ్లకి అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో ఆడటం పెద్ద కష్టమేం కాదు. మిగిలిన వారిని కూడా ఆస్థాయిలో ఆడేలా మేం శిక్షణ ఇస్తూనే ఉన్నాం. టీమిండియా విఫలమైందని విమర్శించే వారి మాటలు కొత్తగా జట్టులోకి వచ్చిన వారిని బాధపెడతాయి. క్రీడా స్ఫూర్తి లేని వాళ్లే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటారు అని సంజయ్ మండిపడ్డారు. టీమిండియా-న్యూజిలాండ్‌ల మధ్య చివరి వన్డే ఆదివారం వెల్లింగ్టన్‌లో జరగనుంది. గత మ్యాచ్ పరాభవాన్ని ఈ మ్యాచ్‌లో పోగొట్టుకోవాలని టీమిండియా భావిస్తోంది. మరోవైపు చివరి వన్డేలోనూ మునుపటి జోరు చూపాలని కివీస్ ఎదురుచూస్తోంది.

రింగ్‌లో కంటే ర్యాంప్‌పైనే భయంగా ఉంది

ప్రముఖ రెజ్లర్ గీతా ఫొగాట్



ముంబై : ప్రముఖ రెజ్లర్ కామన్వెల్త్ బంగారు పతక విజేత గీతా ఫొగాట్ రింగ్ వదిలి కాసేపు ర్యాంప్‌పై కనిపించారు. ల్యాక్మే ఫ్యాషన్ షోలో పాల్గొన్న ఆమె మహిళలకు పలు సూచనలు చేశారు. మహిళలు ఆరోగ్యంగా, దృఢంగా ఉండడమే నిజమైన అందమంటూ వ్యాఖ్యానించారు. మహిళలు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ర్యాంప్‌పై నడవడం ఇదే మొదటిసారి. రింగ్‌లోకి వెళ్లడం కంటే ర్యాంప్‌పై నడవడానికే భయంగా ఉంది. ఇది నాకు ఒక గొప్ప అనుభవం. ఈ రంగంలో ఉన్న అనేక మంది గొప్ప వ్యక్తులను కలవడం సంతోషంగా ఉంది అని గీతా ఫొగాట్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆత్మస్థైర్యం లేకపోతే బయటికి అందంగా కనిపించడం కష్టమంటూ మహిళలను ఉత్తేజపరిచే ప్రయత్నం చేశారు. బ్యూటిఫుల్లీస్ట్రాంగ్ అనే హ్యాష్‌ట్యాగ్‌తో పలు ప్రముఖ సంస్థలు నిర్వహిస్తున్న ఈ షోలో వివిధ రంగాలకు చెందిన 11మంది ప్రముఖులను ఆహ్వానించారు. వీరిలో నటీమణులు తిలోత్తమ షోమ్, సయానీ గుప్తా, నాటక రంగంలో పేరుగాంచిన ఐషా సయ్యద్‌తో పాటు సెలబ్రెటీ చెఫ్ సారా టాడ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా తన దుస్తులను డిజైన్ చేసిన ప్రముఖ డిజైనర్ రీనా గురించి మాట్లాడుతూ..హరియాణాకు చెందిన రీనా ఫ్యాషన్ రంగంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తనను చూస్తే చాలా గర్వంగా ఉంది. మా తండ్రి (రెజ్లర్ మహవీర్ సింగ్ ఫొగాట్) మమ్మల్ని ఈ స్థాయికి తీసుకురావడానికి ఎంత కష్టపడ్డారో.. రీనా కూడా ఈ రంగంలో రాణించడానికి అంతే కష్టపడ్డారు అంటూ గీత ఆమెపై ప్రశంసలు కురిపించారు. గీతా ఫొగాట్ తండ్రి ప్రముఖ రెజ్లర్ మహవీర్ సింగ్ ఫొగాట్ జీవితం ఆధారంగా దంగల్ తెరకెక్కిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో మహవీర్ సింగ్ పాత్రలో ప్రముఖ బాలీవుడ్ నటుడు ఆమీర్ ఖాన్ కనిపించారు. అలాగే గీతా ఫొగాట్ తన సోదరి బబితా ఫొగాట్ పాత్రల్లో నటించిన ఫాతిమా సనా షేక్, సన్యా మల్హోత్రాలకు ఈ చిత్రం తరవాత ఎంతో గుర్తింపు లభించింది.

స్మృతి మంధాన నం.1

ఐసీసీ వన్డే ర్యాంకులు విడుదల



ముంబయి : ఐసీసీ విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో మహిళల జట్టు ఓపెనర్ స్మృతి మంధాన నం.1 స్థానంలో నిలిచిం ది. కివీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో స్మృతి ఆతిథ్య జట్టుపై విజృంభించింది. దీంతో మూడు స్థానాలు ఎగబాకి మొదటి స్థానా న్ని చేరుకుంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా మొదటి వన్డేలో 105, రెండో వన్డేలో 90 పరుగులు చేసి అమ్మాయిల జట్టు సిరీస్ కైవసం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించింది. మరో బ్యాట్స్‌వుమెన్ జెమీమా రోడ్రిగ్జ్ తొలి వన్డే 81 పరుగులు చేసి ఆకట్టుకుంది. దీంతో తాజా ర్యాంకిం గ్స్‌లో 64 స్థానం నుంచి 61 స్థానానికి ఎగబాకింది. గతేడాది మార్చిలో అరంగ్రేటం చేసిన జెమీమా ఇప్పటికి కేవలం ఏడు వన్డేలు మాత్రమే ఆడింది. బౌలింగ్ విభాగంలో స్పిన్నర్లు పూనమ్ యాదవ్, దీప్తి శర్మ ఐదు స్థానాలు మెరుగు పరుచుకుని ఎనిమిది, తొమ్మిది స్థానాల్లో నిలిచారు. కివీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో పూనమ్ ఆరు వికెట్లు తీయగా, దీప్తి నాలుగు వికెట్లు పడగొట్టింది. ఏక్తా బిస్త్ 13 స్థానాన్ని కైవసం చేసుకుంది. రెండో వన్డేలో మూడు వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన ఝులన్ గోస్వామి ఈ జాబితాలో నాలుగో స్థానంలో నిలిచింది. టాప్-5 మంది బౌలర్లలో నిలిచిన ఏకైక టీమిండియా బౌలర్ ఝులన్ ఒక్కటే కావడం విశేషం.

మైదానంలో కుప్పకూలిన క్రికెటర్

కాన్‌బెర్రా : శ్రీలంక బ్యాట్స్‌మన్ దిముత్ కరుణరత్నేకు బంతి బలంగా తగలడంతో ఫీల్డ్‌లోనే కుప్పకూలిపోయాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టులో భాగంగా శ్రీలంక తొలి ఇన్నింగ్స్ చేసే క్రమంలో ఓపెనర్ కరుణరత్నే ఓ బౌన్సర్‌కు తీవ్రంగా గాయపడ్డాడు. ఆసీస్ పేసర్ ప్యాట్ కమిన్స్ వేసిన 31 ఓవర్‌లో నాల్గో బంతి వేగంగా కరుణరత్నేపైకి వచ్చింది. సుమారు 143 కి.మీ వేగంతో వచ్చిన బంతిని తప్పించుకునే ప్రయత్నంలో కరుణరత్నే విఫలమయ్యాడు. అది మెడ వెనుక భాగాన బలంగా తగలడంతో కరుణరత్నే విలవిల్లాడుతూ గ్రౌండ్‌లోనే చతికిలబడిపోయాడు. మెడికల్ స్టాఫ్ హుటాహుటీనా గ్రౌండ్‌లోకి వచ్చి కరుణరత్నేకు ప్రాథమిక చికిత్స చేశారు. అనంతరం అతన్ని స్ట్రెచర్‌పైనే మైదానం నుంచి ఆస్పత్రికి తరలించారు. పస్తుతం కాన్‌బెర్రా ఆస్పత్రిలో కరుణరత్నేకు చికిత్స అందిస్తున్నారు. అతని ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు తెలుస్తోంది. శ్రీలంక స్కోరు 82 పరుగుల వద్ద ఉండగా ఈ ఘటన చోటు చేసుకుంది. అందులో కరుణరత్నే 46 పరుగులు చేశాడు. అంతకుముందు ఆస్ట్రేలియా తన తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్ల నష్టానికి 534 పరుగులు చేసి డిక్లేర్ చేసింది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044